మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :191 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 13-10-2026 పేజీలు 15 వేల 5/-

మరో స్వాతంత్ర్య పోరాటం

సర్‌తో ఓటు చోరీకి మోదీ, షా, జ్ఞానేశ్ కుట్ర

దీనిపై రాష్ట్రపతి, సీజేఐ స్పందించాలి

రాజ్యాంగబద్ధ వ్యవస్థలు

ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి

ఢిల్లీలో మంత్రులు, ప్రజాప్రతినిధులతో రేవంత్

బీజేపీ గెలుపు రహస్యం ఎన్నికల్లో

అవకతవకలే: పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



న్యూఢిల్లీ, అక్టోబరు 12 మీడియా టుడే

దేశానికి స్వాతంత్ర్యం కోసం ఒకప్పుడు 'సైమన్ గో బ్యాక్' ఉద్యమం జరిగిందని, ఇప్పుడు ప్రజల ఓటు హక్కును కాపాడుకునేందుకు 'జ్ఞానేశ్ గో బ్యాక్', 'ఎస్ఐఆర్ గో బ్యాక్' నినాదాలతో ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ పోరాటం మరో స్వాతంత్ర్య ఉద్యమమని పేర్కొన్నారు. దేశ జనాభా పెరిగితే ఓటర్ల సంఖ్య పెరగాలని, కానీ.. ఓట్లు తొలగించడమేంటని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం (ఈసీ) ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను ముందుపెట్టి, ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఓటు చోరీ వ్యవహారంపై రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ బచావో.. దేశ్ బచావో ఆందోళనలో భాగంగా సోమవారం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గతంలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని, అయితే 1950లో నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటుహక్కు లేనివారికి ఓటుహక్కు కల్పించారని తెలిపారు. తర్వాత ఇందిరాగాంధీ, వాజపేయి ప్రభుత్వాల కాలంలోనూ ఎస్ఐఆర్ జరిగిందని, కానీ.. ఆనాడు తాతలు, ముత్తాతలకు ఓటు ఉంటేనే అనే అర్థం పర్థం లేని కారణాలేమీ చూపలేదని పేర్కొన్నారు. తమ అధికారానికి అడ్డుగా ఉన్న రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు మోదీ ప్రభుత్వం గతంలో ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ, నార్కోటిక్స్ విభాగం వంటి సంస్థలను ఉపయోగించుకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు వాటితో ప్రత్యర్థులను ఎదుర్కోవడం కష్టమవుతోందనే ఉద్దేశంతో ఎస్ఐఆర్‌ను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థ అని, దానిని రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఎన్నికల సంఘం విశ్వసనీయత దెబ్బతింటే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. గతంలో ఎన్నికల సంఘం ఒక్క కమిషనర్ నేతృత్వంలో పనిచేసేదని, అయితే ఈ సంస్థలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు నాటి ప్రధాని పీవీ నర్సింహారావు ముగ్గురు కమిషనర్ల విధానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. గతంలో ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధాన ప్రతిపక్ష నేత భాగస్వామ్యంతో నియామక ప్రక్రియ సాగేదని, అయితే మోదీ ప్రభుత్వం 2023లో ఈ విధానాన్ని మార్చిందని తెలిపారు. సీజేఐ స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేర్చారని, నిర్ణయాలను తమకు అనుకూలంగా తీసుకునేందుకే ఈ మార్పులు చేశారని మండిపడ్డారు. జ్ఞానేశ్‌కుమార్‌ను సీఈసీగా నియమించే సమయంలోనే రాహుల్‌గాంధీ తీవ్ర అభ్యంతరం తెలిపారని గుర్తు చేశారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజల ఓటు హక్కును తొలగించేందుకు కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశ యువత ఓట్లను తొలగించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్నారు. సోషల్ మీడియాలో బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారిని లక్ష్యంగా చేసుకుని వారి ఓటుహక్కును తొలగించే యోచనలో ఉందన్నారు. ఈ ప్రమాదాన్ని తొలుత గుర్తించి దేశ ప్రజల దృష్టికి తీసుకొచ్చింది రాహుల్ గాంధీయేనని వెల్లడించారు. ప్రతిపక్షాలే కాకుండా అధికార పక్షంలో ఉన్నవారు కూడా ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారని, బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి వంటివారు దీనిపై గొంతెత్తడమే ఇందుకు నిదర్శనమని అన్నారు.

ఆరు రాష్ట్రాలకు గవర్నర్లను నియమించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: మీడియా టుడే



దేశంలోని ఆరు రాష్ట్రాలకు గవర్నర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. సిక్కిం కొత్త గవర్నర్‌గా దుష్యంత్ గౌతమ్, కేరళ గవర్నర్‌గా ఓం ప్రకాశ్ మాథూర్, తమిళనాడు గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, కర్ణాటక గవర్నర్‌గా డాక్టర్ సుధాయాదవ్, ఒడిశా గవర్నర్‌గా బ్రిజ్ మోహన్ రామ్, ఉత్తరాఖండ్ గవర్నర్‌గా డాక్టర్ ధల్ సింగ్ బిసేన్‌లను నియమించారు. ఈ మేరకు సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త గవర్నర్ల నియామకాలు వారు తమ పదవి బాధ్యతలు స్వీకరించే తేదీ నుంచి అమల్లోకి వస్తాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో రాష్ట్రపతి కార్యాలయం స్పష్టం చేసింది. అయితే కొత్త గవర్నర్ల నియామకాల్లో.. నాలుగు రాష్ట్రాలకు కొత్త వారిని నియమించారు. మరో రెండు రాష్ట్రాలకు మాత్రం గవర్నర్లను బదిలీ చేశారు. ఇక రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ గతంలో గోవా అసెంబ్లీ స్పీకర్, హిమాచల్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల గవర్నర్‌గా కూడా పని చేశారు.

పూంచ్‌లో భారీ పేలుడు..

నలుగురు ఉగ్రవాదులు మృతి!



న్యూఢిల్లీ, అక్టోబర్ 12: మీడియా టుడే

జమ్ముకశ్మీర్‌లోని పూంచ్ జిల్లా క్రిష్ణా ఘాటీ సెక్టార్‌లో జరిగిన భారీ పేలుడులో లష్కర్-ఇ-తైబా (ఎల్ఈటీ) ఉగ్రవాద సంస్థకు చెందిన టాప్ కమాండర్‌తో సహా నలుగురు చొరబాటుదారులు దుర్మరణం చెందారు. నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి నాంగీ టెక్రి ప్రాంతం గుండా భారత్‌లోకి చొరబడేందుకు ఈ ఉగ్రమూక యత్నించింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన పటిష్ఠమైన యాంటీ-ఇన్‌ఫిల్ట్రేషన్ గ్రిడ్‌లో భాగంగా అమర్చిన ల్యాండ్‌మైన్ ఒక్కసారిగా పేలింది. ఈ ఘటనలో నలుగురు ఉగ్రవాదులు అక్కడికక్కడే మృతి చెందారు. పేలుడు ఘటనలో మృతి చెందిన వారిలో లష్కర్-ఏ-తైబా టాప్ కమాండర్ మొహమ్మద్ ఫైజాన్‌తో పాటు వకాస్, ఇష్తియాక్, ఆసిమ్‌లుగా గుర్తించారు. సోమవారం ఉదయం క్రిష్ణా ఘాటీ సెక్టార్‌లోని సత్వాల్-నాకి ప్రాంతంలో ఈ పేలుడు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన సైన్యం సరిహద్దు వెంబడి భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది. కాగా, మెంధార్ సెక్టార్‌లోనూ మరికొన్ని ల్యాండ్‌మైన్లను గుర్తించిన బలగాలు వాటిని నిర్వీర్యం చేశాయి. సరిహద్దులో ఉగ్రవాదుల చొరబాటుయత్నాలు నిరంతరం కొనసాగుతున్నప్పటికీ, మన బలగాల పటిష్ఠ నిఘా కారణంగా వారి కుట్రలు భగ్నమవుతున్నాయి.

మహిళలు, బహుజనుల కోసం పనిచేస్తా: కవిత




హైదరాబాద్, అక్టోబరు 12: మీడియా టుడే

ఎన్నికలు, ఇతర సందర్భాల్లో ఇతర రాజకీయ పార్టీల తీరు ఎలా ఉన్నా.. తమ పార్టీలో మాత్రం రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం సీట్లను కేటాయిస్తామని తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమవారం, పార్టీ కార్యాలయంలో మహిళా నాయకులతో కలిసి 'తెలంగాణ అస్తిత్వ పతాక బతుకమ్మ' వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బతుకమ్మ పాటలు పాడుతూ అందరితో కలిసి వేడుకలో పాల్గొన్నారు. రాజకీయ రంగంలో మహిళా నాయకత్వాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని, మహిళలు, బహుజనుల కోసం పాటు పడుతున్న తనను ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

సుప్రీంకోర్టుకు ప్రతిపక్షాల మార్చ్ 'మూర్ఖత్వం'!

భారత్‌లో ఆందోళనల వెనుక విదేశీ శక్తులు, ఫండింగ్: హరీశ్ సాల్వే

న్యూఢిల్లీ, అక్టోబరు 12: మీడియా టుడే



ప్రతిపక్ష పార్టీలు సుప్రీంకోర్టుకు చేపట్టిన ఆందోళన మార్చ్‌ను 'అత్యంత మూర్ఖత్వం'గా సీనియర్ న్యాయవాది, భారత మాజీ సొలిసిటర్ జనరల్ హరీశ్ సాల్వే అభివర్ణించారు. సర్వోన్నత న్యాయస్థానాన్ని ఒక రాజకీయ సాధనంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఓ వార్తతో సంస్థతో ఆయన మాట్లాడుతూ.. సీజేఐని కలిసేందుకు ప్రతిపక్షాలు చేసిన ప్రయత్నాలను తీవ్రంగా విమర్శించారు. అలాగే న్యాయవ్యవస్థను ఆశ్రయించడం, జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలను కూడా ప్రశ్నించారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనల్లో భాగంగా ప్రతిపక్షాలు సుప్రీంకోర్టుకు మార్చ్ చేపట్టే ముందు హరీశ్ సాల్వే ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో భారత్‌లో కొన్ని ఆందోళనల వెనుక విదేశీ శక్తులు, నిధుల పాత్ర ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఆందోళనలు నిర్వహించేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. వ్యవస్థను అస్థిరపరచడానికి, భారతదేశం పురోగతి సాధించకుండా అడ్డుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా అమెరికా వంటి కొన్ని దేశాలు భారత్ పట్ల అసంతృప్తిగా ఉన్నాయని ఆరోపించిన మాజీ ఎస్‌జీ.. మన పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు బాహ్య (విదేశీ శక్తుల) జోక్యం సరళిని సూచిస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

అప్రూవర్‌గా మారు!

జ్ఞానేశ్.. తప్పును ఒప్పుకొని పదవికి రాజీనామా చెయ్..

మీరు ఇక సీఈసీగా ఉండలేరు

మీరు చేసిన తప్పుల వెనుకమాస్టర్‌మైండ్ వేరే ఉన్నారని తెలుసు

మా ఉద్యమం శివతాండవం..నెలలు, ఏళ్లయినా కొనసాగిస్తాం

ప్రస్తుత పోరాటాలన్నింటి లక్ష్యం దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే

మోదీ సర్కారులోని 200 మంది అధికారులు మాతో టచ్‌లో ఉన్నారు

మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నుంచి సుప్రీంకోర్టు దాకా విపక్షాల ర్యాలీ

ఈసీ నిర్ణయాలను సమీక్షించండి

సర్‌ను తాత్కాలికంగా నిలిపివేయండి

ఓటర్ల జాబితాలో అవకతవకలపై బాధ్యుల మీద చర్యలు తీసుకోండి

సుప్రీంకోర్టులో 'ఇండి' నేతల పిటిషన్

నేడు విచారణ జరిగే అవకాశం



న్యూఢిల్లీ, అక్టోబరు12: మీడియా టుడే

తన పదవికి వెంటనే రాజీనామా చేసి, అప్రూవర్‌గా మారిపోవాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించారు. జ్ఞానేశ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేసేవరకు తమ ఉద్యమం కొనసాగిస్తామని.. అది నెలలైనా, ఏళ్లయినా వెనక్కు తగ్గేదే లేదని స్పష్టంచేశారు. తప్పు చేశానన్న భావనతో సీఈసీకి రాత్రిపూట నిద్రకూడా పట్టడం లేదని అన్నారు. జ్ఞానేశ్‌కుమార్ తనకు సందేశాలు పంపుతున్నారని చెప్పారు. సోమవారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'జ్ఞానేశ్‌కుమార్ నుంచి నాకు సందేశాలు వస్తున్నాయి. ఆయనకు నేను స్పష్టంగా చెప్తున్నా.. మీరు వెంటనే సీఈసీ పదవికి రాజీనామా చేసి, అప్రూవర్‌గా మారిపోండి. మీరు ఇక ఎంతమాత్రమూ ఆ పదవిలో కొనసాగలేరు. మీరు తప్పులు చేశారు.. కానీ, వాటి వెనుక మాస్టర్ మైండ్ మీరు కాదని మాకు తెలుసు. రాజీనామా చేస్తే మిమ్మల్ని క్షమిస్తాం. మీపై ఉన్న ఒత్తిడిని అర్థం చేసుకుంటాం. మాకు మీ గురించి సమాచారం ఉంది. మీ గతం మాకు తెలుసు. మీ అవినీతి గురించి మాకు తెలుసు. మేము వేచి చూస్తున్నాం' అని రాహుల్‌గాంధీ అన్నారు. దాదాపు 200 మంది ప్రభుత్వోద్యోగులు, ఈడీ, సీబీఐ, విదేశాంగ శాఖల ఆధికారులు తమకు సమాచారం ఇస్తున్నారని చెప్పారు.దేశాన్ని కాపాడేందుకు ఎన్నిరోజులైనా ఉద్యమం కొనసాగిస్తామని రాహుల్‌గాంధీ అన్నారు. 'మా పోరాటం శివతాండవం...శివుడి పెళ్లి బారాత్.. ఈ బారాత్‌లోకి ఎవరైనా వచ్చి చేరొచ్చు.. దేశప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.. మీరు ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొనే పరిస్థితి లేకుంటే.. మీరు ఉన్నచోటి నుంచే మాకు మద్దతు తెలపండి. ఈ ఉద్యమం రాహుల్‌గాంధీ కోసమో.. మోదీ కోసమో కాదు.. దేశాన్ని కాపాడటానికి... రాజ్యాంగాన్ని కాపాడటానికి.. ఈ పని ఒకటి రెండు రోజుల్లో అయ్యేది కాదు. నెలలు, సంవత్సరాలైనా పట్టొచ్చు..ఇందులో విజయం సాధించేవరకు పోరాడుతూనే ఉంటాం' అని స్పష్టంచేశారు. 'మోదీకే కాదు.. ఈ దేశం ఎవరికీ భయపడదు. ఇప్పుడు ఎవరు, ఏ రూపంలో పోరాటం చేస్తున్నా.. వాటన్నింటి లక్ష్యం ఒక్కటే.. ఈ దేశాన్ని కాపాడటమే. రాజ్యాంగ ఔన్నత్యాన్ని తిరిగి నిలబెట్టే వరకు.. సీఈసీ దిగిపోయేవరకు.. ఎన్నికల వ్యవస్థను సంస్కరించేవరకు ఈ దేశ యువత పోరాటాన్ని ఆపరు' అని రాహుల్ అన్నారు.

సీజేఐ రాజీనామా చేయాలి: కేరళ పీసీసీ

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ కేరళ విభాగం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలపై ఇటీవల సీజేఐ స్పందిస్తూ.. శాంతిభద్రతల అంశం తన పరిధిలోనిది కాదని అన్నారు. ఈ ప్రకటనపై కాంగ్రెస్ మండిపడింది. 'ప్రియమైన సూర్యకాంత్.. శాంతిభద్రతల అంశం మీ పరిధిలోనిది కాకపోతే వెంటనే రాజీనామా చేయండి. శాంతిభద్రతలు కాపాడే మరో వ్యక్తితో ఆ పోస్టును భర్తీ చేస్తాం' అని పేర్కొంది. ఈ ప్రకటనపై బీజేపీ మండిపడింది. 'సీజేఐని కాంగ్రెస్ బెదిరిస్తోంది. రాజ్యాంగంకంటే గాంధీ వాద్రా పరివార్ ఉన్నతమైనదని భావిస్తోంది' అని బీజేపీ నేత ప్రదీప్ భండారీ ఆరోపించారు. విమర్శలు తీవ్రం కావటంతో తన పోస్టును కేరళ పీసీసీ తొలగించింది.

సీఈసీ, ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు సోమవారం కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నుంచి సుప్రీంకోర్టు వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ప్రియాంకగాంధీతో పాటు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్, టీఎంసీ(మమత) అధినేత్రి మమతా బెనర్జీ, సీపీఐ నేత డీ రాజా, సీపీఎం నేత ఎంఏ బేబీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఎన్సీపీ(ఎస్‌పీ) నేత సుప్రియా సూలే, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, సీపీఐఎంఎల్ నేత దీపాంకర్ భట్టాచార్య, ఐఏయూఎంఎల్ నేత ఈటీమహమ్మద్ బషీర్, తెలంగాణ, కేరళ, కర్ణాటక సీఎంలు రేవంత్‌రెడ్డి, సతీశన్, డీకేశివకుమార్ తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నేహా బోరా వంటి అనేక మంది యువ నిరసనకారులు, యోగేంద్ర యాదవ్ వంటి సామాజిక కార్యకర్తలు కూడా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ర్యాలీని భగవాన్‌దాస్ రోడ్‌లో పోలీసులు అడ్డుకున్నారు. అయినా ఆగకుండా నిరసనకారులు ముందుకు వెళ్లారు. సుప్రీంకోర్టు వరకు వెళ్లినప్రతిపక్ష నేతలు.. ఎన్నికల సంఘంపై సుప్రీంకోర్టులో పిటిషన్ సమర్పించారు.

దొరికిపోతాననే భయంతో చంపేశాడు

బొల్లారంలో చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు..

24 గంటల్లో నిందితుడి అరెస్టు.. రిమాండు

ఏడుస్తూ, చేతులతో కొడుతుండడంతో

అతడు పాపను హత్య చేశాడు

వెల్లడించిన మల్కాజిగిరి సీపీ సుమతి

పనివాళ్ల వివరాలు పోలీసులతో ధ్రువీకరించుకోవాలని సూచన

హైదరాబాద్ అక్టోబరు 12 మీడియా టుడే



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐదేళ్ల చిన్నారి హత్య కేసు నిందితుణ్ని 24 గంటల్లో అరెస్టు చేసి కోర్టుల హాజరుపరిచామని మల్కాజిగిరి సీపీ సుమతి తెలిపారు. హైదరాబాద్‌లోని బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో.. కౌకూర్‌లోని విల్లా ఆర్కిడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న రిసెర్చ్ సైంటిస్ట్ మిల్టర్ ఫెర్నాండజ్ మోసెస్ (44) కుమార్తె ఆరెలియా (5) అలియాస్ మోనును నిందితుడు చీకటిగా ఉన్న సెల్లార్‌లోకి తీసుకెళ్లాడని, పాప భయంతో ఏడుస్తూ, చేతులతో నిందితుడి ముఖంపై కొట్టడం ప్రారంభించడంతో ఆమెను సముదాయించలేక, దొరికిపోతాననే భయంతో చంపేశాడని వివరించారు. సెల్లార్‌లో దొరికిన తాళ్లతో పాప కాళ్లు, చేతులు కట్టేసి, గొంతుకు ఉరిబిగించి హత్య చేశాడని.. తర్వాత అక్కడే పడి ఉన్న ఒక రాయిని పాప వీపునకు కట్టి పాడుబడ్డ నీళ్ల సంపులో పడేసి ఏమీ ఎరుగనట్లు వెళ్లిపోయాడని చెప్పారు. పాప తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అనంతరం.. ఎస్‌వోటీ, క్రైమ్స్, ఎస్‌బీ, టెక్నికల్, లా అండ్ ఆర్డర్ పోలీసులు కలిసి 10 బృందాలుగా ఏర్పడి సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టారని సీపీ తెలిపారు. కిడ్నాపర్ ఫోన్ నంబర్ ఆధారంగా వివరాలు సేకరించి దర్యాప్తు వేగవంతం చేశామని తెలిపారు. వందలాది, సీసీ పుటేజీలు, పరిశీలించిన పోలీసులు బాలిక గేటెడ్ కమ్యూనిటీ నుంచి బయటకు రాలేదని గుర్తించామని.. వెంటనే గేటెడ్ కమ్యూనిటీలోని అణువణువు గాలించగా.. క్లబ్‌హౌస్ సెల్లార్‌లోని నీటిగుంతలో బాలిక మృతదేహం కనిపించిందని చెప్పారు. వెంటనే టెక్నికల్, ఫోరెన్సిక్ బృందాలు అక్కడికి చేరుకొని ఆధారాలు సేకరించాయని.. పోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని విషయాలు తెలుస్తాయని సీపీ తెలిపారు.బీహార్ నలంద జిల్లాకు చెందిన విక్రమ్ కుమార్ కౌకూర్‌లోని విల్లా ఆర్కిడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 6 వరకూ (రెండు వారాలపాటు) సెక్యూరిటీ గార్డుగా పనిచేశాడు. ఆ గేటెడ్ కమ్యూనిటీలో చురుగ్గా తిరిగే చిన్నారి ఆరేలియాపై అతడి కన్ను పడింది. పాపను కిడ్నాప్ చేసి, వారి తల్లిదండ్రుల నుంచి డబ్బు వసూలు చేయాలని విక్రమ్ పథకం వేశాడు. పథకంలో భాగంగా ఈనెల 10న గేటెడ్ కమ్యూనిటీలో దసరా సందర్భంగా జరుగుతున్న పనులు చేసేందుకు వచ్చానంటూ గేటు వద్ద సెక్యూరిటీకి చెప్పి సాయంత్రం 6.40 గంటల ప్రాంతంలో లోపలికి వచ్చాడు. అక్కడ అతడికి ఆరేలియా కనిపించింది. ఆమెను మాటలతో మభ్యపెట్టి సెల్లార్‌లోకి తీసుకెళ్లాడు. ఆమెతో మంచిగా మాట్లాడి ఆమె తండ్రి, తాత ఫోన్ నంబర్ తెలుసుకున్నాడు. గతంలో అతడు సెక్యూరిటీ గార్డుగా పనిచేసి ఉండడంతో పాప అతణ్ని నమ్మి, అమాయకంగా వారి నంబర్లు ఇచ్చింది. అయితే, సెల్లార్‌లో చీకటిగా ఉండటం, అక్కడ ఇంకెవరూ లేకపోవడంతో భయపడి ఏడవడం మొదలుపెట్టింది. అడ్డుకున్న విక్రమ్ ముఖంపై కొడుతూ ఏడుస్తుండడంతో అతడు ఆమెను నిర్దాక్షిణ్యంగా చంపేశాడు.

70 కోట్ల విలువైన ఒక సైబర్ మోసాల ముఠా

/నెట్‌వర్క్‌కు రామంతాపూర్ కు చెందిన వ్యక్తుల ప్రమేయం

70 మ్యూల్ (మధ్యవర్తిత్వ) ఖాతాల ద్వారా 70 కోట్ల సైబర్ మోసాల నెట్‌వర్క్‌కు

హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు సహకరించారు-హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు



గుమ్మ రమేష్
A1: Gumma Ramesh



ముదలే అనిల్
A2: Mudale Anil

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 12:
ఇద్దరు వ్యక్తులు సైబర్ నేరగాళ్లకు డజన్ల కొద్దీ బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులను యాక్సెస్ చేయడానికి సహాయపడ్డారని, తద్వారా భారతదేశవ్యాప్తంగా సుమారు 450 కేసులకు సంబంధించిన మోసాల నెట్‌వర్క్‌ను ప్రారంభించారని, దీని ద్వారా సుమారు రూ.60-70 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.రామంతపూర్‌కు చెందిన 39 ఏళ్ల గుమ్మ రమేష్, 19 ఏళ్ల ముదలే అనిల్‌లను పోలీసులు అక్టోబర్ 8న అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు విద్యార్థులు, డెలివరీ భాగస్వాములు, ఇతరుల నుంచి కమీషన్లకు బదులుగా సుమారు 60-70 బ్యాంకు ఖాతాలను సేకరించి, ఆ ఖాతాల వివరాలను సైబర్ నేరగాళ్లకు సరఫరా చేశారని దర్యాప్తు అధికారులు తెలిపారు.

బ్యాంకు ఖాతాదారులను రిక్రూట్ చేయడానికి ఉపయోగించిన కమీషన్లు

పోలీసుల ప్రకారం, రమేష్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన కుటుంబంతో కర్ణాటకలోని బీదర్ జిల్లా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. ఆ తర్వాత అతను కారు అద్దెకు తీసుకుని రాపిడో, ఉబర్‌లలో డ్రైవర్‌గా పనిచేశాడు. ఈ కాలంలో, అతను సైబర్ మోసగాళ్లతో పరిచయం ఏర్పరచుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి.రమేష్, పరారీలో ఉన్న మరో నిందితుడితో కలిసి రామాంతపూర్ మరియు దాని పరిసర ప్రాంతాల్లోని ప్రజలను సంప్రదించి, కమీషన్ల కోసం వారి బ్యాంకు ఖాతాలు మరియు సిమ్ కార్డులను అప్పగించమని ఒప్పించాడని పోలీసులు తెలిపారు. ఈ బృందం పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలు మరియు సిమ్ కార్డులను సేకరించి, సైబర్ నేరాలలో ఉపయోగించడం కోసం వాటిని హర్యానాలోని తమ పరిచయస్తులకు కొరియర్ ద్వారా పంపినట్లు ఆరోపణలు ఉన్నాయి.అనిల్ కమీషన్ కోసం వేర్వేరు బ్యాంకుల్లో మూడు పొదుపు ఖాతాలను తెరిచి, వాటికి సంబంధించిన వివరాలను (ఎతీవఎవత్ఱుశ్రీం) రమేష్‌కు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఖాతాలు మరియు సిమ్ కార్డులను సైబర్ నేరాలకు ఉపయోగిస్తారని నిందితులకు తెలుసని పోలీసులు తెలిపారు.

పాత కరెన్సీ నోటు ఆశ చూపి బాధితుడి నుంచి 7.93 లక్షల వసూలు

ఒక పాత రూపాయి నోటుకు బదులుగా 45 లక్షలు ఇస్తామని ఆశ చూపిన ఘటనపై సెప్టెంబర్ 25న అందిన ఫిర్యాదు ఆధారంగా ఈ దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బాధితుడు 7,93,351 నష్టపోయారని పోలీసులు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పోలీసులు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్లు 66జ, 66ణ మరియు భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు 318(4), 319(2), 336(3), 340(2) కింద కేసు నమోదు చేశారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఝూబ్రా) ఆర్.జి. శివ మారుతి పర్యవేక్షణలో రామంతపూర్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ఎం. సురేందర్ మరియు ఆయన బృందం ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు.ఈ ముఠాకు దేశవ్యాప్తంగా సుమారు 450 కేసులతో సంబంధం ఉందని, వీరి లావాదేవీల విలువ 60--70 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పీఎం ధన్-ధాన్య కృషి యోజన జాతీయ కార్యక్రమంలో

నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు సన్మానం

బాపట్ల కృష్ణమోహన్,
మీడియా టుడే, అక్టోబర్ 12:
'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన' ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా జరిగిన జాతీయ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మరియు నారాయణపేట జిల్లాలకు సన్మానం.భారత ప్రభుత్వ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ, తెలంగాణలోని నాగర్‌కర్నూల్ మరియు నారాయణపేట జిల్లాలను ఈ రోజు సన్మానించింది. 'ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన' **PMDDKY** అమలులో ఏడాది పూర్తయిన సందర్భంగా న్యూఢిల్లీలోని ఛీూూజ కాంప్లెక్స్‌లో



నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ శ్రీ హేమంత కేశవ్ పాటిల్ (ఝూూ) మరియు నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి చెక్క ప్రియాంక (ఝూూ) తమ జిల్లాల తరపున ఈ అవార్డులను స్వీకరించారు.(1): మెరుగైన పాలన మరియు సేవలందించడంలో (Service Delivery) అద్భుతమైన పనితీరు కనబరిచినందుకు నాగర్‌కర్నూల్ జిల్లా గుర్తింపు పొందింది.(2): స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలను సులభంగా పొందేలా చేయడంలో విశేష కృషి చేసినందుకు నారాయణపేట జిల్లా గుర్తింపు పొందింది.PMDDKY పథకం 11 అక్టోబర్ 2025న ప్రారంభించబడింది. తక్కువ వ్యవసాయ ఉత్పాదకత, తక్కువ పంట సాంద్రత మరియు తక్కువ వ్యవసాయ రుణ పంపిణీ ఉన్న దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ఈ పథకం పరిధిలోకి తీసుకువచ్చారు. ఈ పథకం 11 శాఖలకు చెందిన 36 కేంద్ర ప్రభుత్వ పథకాలను, అలాగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మరియు ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని ఒకచోట చేర్చుతుంది. తెలంగాణలో ఈ పథకం నారాయణపేట, జోగులాంబ గద్వాల, జనగాం మరియు నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అమలు చేయబడుతోంది.

'నో' అంటే.. బ్యాంకు ఖాతా ఖాళీ!

- ఓటీపీలు అడగరు.. లింకులు నొక్కక్కర్లేదు!-వాట్సాప్ సందేశంతోనే క్షణాల్లో సామ్ము స్వాహా!

- ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్‌తో కేటుగాళ్ల సరికొత్త పన్నాగం! -వి. సజ్జనార్ IPS



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 12:
వాట్సాప్‌లో వచ్చిన ఒకే ఒక్క సందేశానికి కేవలం 'ఛీ' అని రిప్లై ఇచ్చినందుకే ఒకరి బ్యాంక్ ఖాతా క్షణాల్లో నిలువునా ఖాళీ అయిపోయింది! బాధితుడు ఎవరికీ ఎలాంటి ఓటీపీ చెప్పలేదు.. ఏ అనుమానాస్పద లింక్‌పైనా క్లిక్ చేయలేదు.. కేవలం 'ఛీ' అనే రెండక్షరాల సమాధానమే జీవితకాల ఇటీవల ఒక చార్టర్డ్ అకౌంటెంట్‌ను సైతం నిలువునా ముంచేసిన ఈ సరికొత్త సైబర్ నేరం నా దృష్టికి వచ్చింది. సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ కేటుగాళ్లు పన్నిన అత్యంత ప్రమాదకరమైన ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్ ఇది!ఈ మోసం ఎలా జరుగుతోందంటే.. మొదట గుర్తుతెలియని నంబర్ నుంచి మీ వాట్సాప్‌కు 'మీ ఖాతా నుంచి ఇంత మొత్తం డెబిట్ అయ్యింది' అంటూ నకిలీ సందేశం వస్తుంది. ఆ వెంటనే మిమ్మల్ని తీవ్ర భయాందోళనకు గురిచేస్తూ.. 'ఈ లావాదేవీ మీరు చేయకపోతే వెంటనే ఛీ అని రిప్లై ఇవ్వండి' అంటూ రెండో మెసేజ్ పంపుతారు. ఖాతాలో డబ్బులు పోయాయన్న కంగారుతో మీరు 'ఛీ' అని టైప్ చేసి పంపిన మరుక్షణమే.. ఆ సందేశంలో కనిపించకుండా దాగి ఉన్న మాల్‌వేర్ స్క్రిప్ట్స్ ఆటోమేటిక్‌గా యాక్టివేట్ అవుతాయి. క్షణాల్లో మీ మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణను హ్యాకర్లు చేజిక్కించుకుని, బ్యాంక్ ఖాతాల్లోని సొమ్మంతటినీ ఊడ్చేస్తారు.అందుకే ప్రజలందరికీ విజ్ఞప్తి ఏంటంటే... గుర్తుతెలియని నంబర్ల నుంచి బ్యాంక్ లావాదేవీల పేరుతో వచ్చే మెసేజ్‌లకు ఛీూ' గానీ, 'ఛీ' గానీ ఎట్టిపరిస్థితుల్లోనూ రిప్లై ఇవ్వకండి!.కంగారుపడి ఎలాంటి సమాధానమూ పంపకుండా వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేసి చాట్‌ను డిలీట్ చేయండి. మీ ఖాతాలో డబ్బు కట్ అయిందో లేదో తెలుసుకోవడానికి మీ అధికారిక బ్యాంక్ యాప్‌లోకి వెళ్లి నేరుగా చెక్ చేసుకోండి తప్ప, వాట్సాప్ సందేశాలను అస్సలు నమ్మకండి.ఏ అధికారిక బ్యాంకూ వాట్సాప్‌లో ఇలా సమాధానాలు కోరదు. ఒకవేళ ఎవరైనా ఈ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా గోల్డెన్ అవర్‌లో వెంటనే '1930' సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి లేదా cybercrime.gov.in లో ఫిర్యాదు చేయండి.కంగారులో ఇచ్చే ఒక్క నో అనే సందేశం మీ సర్వస్వాన్నీ తుడిచిపెట్టేస్తుంది.. తస్మాత్ జాగ్రత్త!!

ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత.. బయట కొనుక్కోవాల్సిందేనా?

పేరుకే ప్రభుత్వ వైద్యం.. రోగులకు తప్పని మందుల కొనుగోలు భారం!

చిన్నారి చికిత్సకు వెళ్లినా బయట మందులే దిక్కు.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?



మీడియా టుడే, ఏటూరునాగారం:
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు రాసి ఇస్తున్నప్పటికీ, వాటిని ఆసుపత్రిలో పొందలేక బయట మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సి వస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఉచితంగా మందులు లభిస్తాయని ఆశించే రోగులకు నిరాశే ఎదురవుతోందని వాపోతున్నారు.చిన్నారికి వైద్యం అందినా.. మందుల కోసం తప్పని తిప్పలు!ఏటూరునాగారం మండలానికి చెందిన రోహిత్ అనే 12 ఏళ్ల బాలిక ఐదో తరగతి చదువుతోంది. హాస్టల్ నుంచి ఇంటికి వచ్చిన సమయంలో బాలిక శరీరంపై చిన్నచిన్న కురుపులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యుడు బాలికను పరీక్షించి అవసరమైన మందులు రాసిచ్చారు. అనంతరం ఆ మందుల కోసం ఆసుపత్రిలోని మందుల పంపిణీ కౌంటర్‌ను సంప్రదించగా, కొన్ని మందులు అందుబాటులో లేవని, బయట మెడికల్ షాపులో కొనుగోలు చేసుకోవాలని సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.దీంతో ఉచిత వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పటికీ, మందుల కోసం సొంతంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి ఆరోగ్య సమస్యలకు సైతం బయట మందులు కొనుగోలు చేయాల్సి వస్తే పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని పేర్కొంటున్నారు.మందుల చీటీ చేతిలో.. బయట మెడికల్ షాపే దిక్కు!ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలతోపాటు రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం ఎంతో ముఖ్యం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని పేద కుటుంబాలు వైద్య ఖర్చులను భరించలేక ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఆధారపడుతుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో వైద్యులు మందులు రాసిచ్చిన తర్వాత అవి ఆసుపత్రిలో లభించకపోతే రోగులు ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సి వస్తోంది.ప్రభుత్వ ఆసుపత్రిలో ఏయే మందులు అందుబాటులో ఉన్నాయి? ఏ మందుల నిల్వలు తగ్గిపోయాయి? అవసరమైన మందుల సరఫరా సక్రమంగా జరుగుతోందా? అనే అంశాలపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ ఏదీ?ఏటూరునాగారం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో మందుల లభ్యతపై సంబంధిత వైద్యాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఆసుపత్రిలో మందుల నిల్వలను పరిశీలించి, కొరత ఉన్న మందులను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రోగులకు అవసరమైన మందులు ఆసుపత్రిలో ఎందుకు లభించడం లేదనే విషయంపై విచారణ జరిపి, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.పేదలకు భారం కాకూడదు.. ఉచిత వైద్యం అందించాలి!ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు, అందుబాటులో ఉండాల్సిన ఉచిత మందులను కూడా సక్రమంగా పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గిరిజన ప్రాంతాల ప్రజలు మందుల కోసం ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా మందుల కోసం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోంది? మందుల కొరతకు కారణాలేమిటి? ఈ సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి రోగులకు న్యాయం చేస్తారా? అనేది వేచి చూడాల్సి ఉంది.

గ్రామ ఆటో యూనియన్ స్థలంపై వివాదం

ప్రభుత్వ స్థలంపై సెలూన్ దుకాణదారుడు, ఆటో యూనియన్ సభ్యుల మధ్య వాగ్వాదం

ఈ విషయంలో దుకాణదారుడికి మద్దతుగా జోక్యం చేసుకున్న గ్రామ సర్పంచ్ భర్త ఇలవెల్లి విజయ్ కుమార్



పాలకుర్తి:- అక్టోబర్ 12, మీడియా టుడే:-
మండలంలోని వావిలాల గ్రామ చెరువు కట్ట సర్వే నెంబర్ 368 లో ఆటో యూనియన్ స్థలానికి సంబంధించి సెలూన్ షాప్ దుకాణదారుడికి, ఆటో యూనియన్ సభ్యులకు మధ్య వివాదం నెలకొంది. ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న స్థలంపై ఇరు వర్గాలు తమకు హక్కు ఉందంటూ వాదించుకోవడంతో ఈ విషయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.ఆటో యూనియన్ అధ్యక్షులు రావుల వెంకన్న, ఉపాధ్యక్షులు మాదరబోయిన శ్రీను, కోశాధికారి కోతి కుమార్ లవివరాల ప్రకారం గత 10 సంవత్సరాలుగా ఈ స్థలాన్ని ఆటో యూనియన్ అవసరాల కోసం, ప్రయాణీకుల సౌకర్యార్థం కూర్చోవడం కోసం చలువ పందిళ్ళ,సిమెంట్ బెంచీలు వేయించి, చలివేంద్రాలు ఏర్పాటు చేసి వినియోగించు కుంటున్నామని. జెండా గద్దెలను సైతం నిర్మించి స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటు న్నామని, ఇన్నేళ్లుగా యూనియన్ కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్న స్థలంపై ఇప్పుడు వివాదం తలెత్తడంతో సభ్యులు తమ వాదనను వినిపిస్తున్నారు.మరోవైపు, సదరు స్థలంపై సెలూన్ దుకాణదారుడికి, ఆటో యూనియన్ సభ్యులకు మధ్య ఎవరి హక్కులు ఏమిటనే అంశంపై వాగ్వాదం జరుగుతుంది. ఈ క్రమంలో ఇరు వర్గాలు ఆ స్థలం తమదేనంటూ వాదించుకుం టున్నారు. ఈవిషయంలో గ్రామ సర్పంచ్ భర్త ఇలవెల్లి విజయ్ కుమార్ దుకాణదారుడికి మద్దతుగా జోక్యం చేసుకుని వివాదాన్ని మరింత జటిలం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు, నేను సర్పంచ్ భర్త ని నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆటో యూనియన్ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ విషయం పై గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఎంపీడీవో, తహశీల్దార్, కలెక్టర్ లకు ఆటో యూనియన్ సభ్యులు లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. ఇరు వర్గాల మధ్య నెలకొన్న వివాదానికి అధికారులు, గ్రామపంచాయతీ పెద్దలు చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) అక్టోబర్ 12, 2026
ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సమీక్షించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు.ప్రజావాణిలో భాగంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

పనులకు ప్రజలు సహకరించాలి: కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి



కోదాడ, అక్టోబర్ 12 (మీడియా టుడే):
కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని భవాని నగర్ 19వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి మాట్లాడుతూ, డ్రైనేజీ పనులు చేపట్టే సమయంలో రోడ్లను డ్రిల్లింగ్ చేయాల్సి ఉంటుందని, దీంతో ప్రజలకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉందని తెలిపారు. వార్డులో అభివృద్ధి పనులు సజావుగా కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పనులు జరుగుతున్న సమయంలో ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా, తాత్కాలిక ఇబ్బందులను ఓపికతో భరించి పనులు త్వరగా పూర్తయ్యేలా సహకరించాలని వార్డు ప్రజలను పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు విజయవంతంగా పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి కోరారు.

ఈవీఎం గోదాంలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ



నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) అక్టోబర్ 12, 2026
నిర్మల్ కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేసి, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక వ్యవస్థల సన్నద్ధతను సమీక్షించారు.ఈవీఎం గోదాం వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు సిబ్బంది సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా చూడాలని సూచించారు.ఈ తనిఖీలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డీపీఆర్వో ఇ. విష్ణువర్ధన్, తహసీల్దార్ రాజు, అధికారులు స్వాతి, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏల్ నినో ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్

వెల్వర్తి గ్రామ రైతు వేదికలో నిర్వహించి టెలికాన్ఫరెన్స్ లో ఎంపీడీవో : జి జలంధర్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 12



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్నినో ప్రభావం వల్ల వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, రబీ సీజన్‌పై వాటి ప్రభావం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాల్సిన పంటల సాగు విధానం, పంటల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తగిన పంటలను ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. అలాగే సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పథకాలు, సూచనలు అమలవుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. వెల్వర్తి గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్, ఉప సర్పంచ్ బూదిద నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు దయాకర్, సాయి, కిరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరిబాబు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తరామదాసుసర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలోగర్భిణీస్త్రీలకుపౌష్టికాహారశీపంపిణి



నేలకొండపల్లి సెప్టెంబర్ 12 మీడియా టుడే ప్రతినిధి
నేలకొండపల్లి మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో సోమవారం నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య. సెక్రటరీ గేల్లా వెంకటరమణ గుప్తా. కోశాధికారి దండ రవీంద్రబాబు. నాచేపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్.భూక్య మౌనిక.డాక్టర్ మాధవి ఉపాధ్యక్షుడు.తెల్ల గొర్ల లింగస్వామి. కోడూరు వెంకటాచారి.భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు.గేల్లా.జగన్మోహన్‌రావు. ఎల్లంపల్లి శ్రీనివాసరావు. పొన్నగాని శ్రీనివాస్. ఏటుకూరు వెంకట రామారావు.(ఈసీ) సభ్యులు.చావ గణపతి రావు. షేక్ ఖాసిం సాహెబ్.మందడపు వెంకటేశ్వర్లు. చిట్ల భాస్కర్ రెడ్డి. దేవరశెట్టి లక్ష్మణరావు. కొత్త వేణు. రేలా నరసింహారెడ్డి. ఎర్ర సైదయ్య.గ్రామ పెద్దలు నేరెళ్ల నరసింహారావు. బండి వెంకటి. మందడి నాగేశ్వరరావు. గార్లపాటి తదితరులుపాల్గొన్నారు.

కొరట్లగూడెంగ్రామంలో ఇందిరమ్మఇంటిగృహప్రవేశం

నేలకొండపల్లిమండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కొడాలి గోవిందరావు



నేలకొండపల్లి మండల పరిధిలోనికొరట్లగూడెం గ్రామంలో సోమవారం మహమ్మద్ సమీనాయాసిన్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమానికినేలకొండపల్లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేద ప్రజలసొంతింటికలనెరవేర్చారన్నారు.ఎన్నోఏళ్ళగాఎదురుచూస్తున్న తమ సొంత ఇంటి కల నెరవేరడం తో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కృతజ్ఞతలుతెలిపారు.ఇప్పటికే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు.శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తూనే మరోవైపు పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారాఅనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని ఆయన కొనియాడారు.ఈకార్యక్రమంలో అజయ్.తండాగ్రామపంచాయతీ సర్పంచ్ తేజ వత్ శివాజీ,కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, మార్తికోటి,పొట్టపింజరరవి, అనాసాగరంగ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్.మదార్ సాబ్ ,బాజాశ్రీనివాసరావు గ్రామస్తులుతదితరులుపాల్గొన్నారు.

రాజా బంగ్లాలో ఘనంగా దేవీ నవరాత్రి పూజలు

రాజారాందేవరావును శాలువాతో

సత్కరించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



రాజా గారి బంగ్లాలో దేవీ నవరాత్రి పూజలు

రాజా రాందేవరావును శాలువాతో సత్కరించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

వనపర్తి జిల్లా మీడియా టుడే
ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 12:

దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వనపర్తిలోని రాజా గారి బంగ్లా ఆస్థాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజా రాందేవరావుతో పాటు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయం ప్రకారం రాజా రాందేవరావును శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి అభివృద్ధికి రాజా వారి కుటుంబం విశేష సేవలుఅందించిందని కొనియాడారు. బస్టాండ్, బస్ డిపో, పాత బస్టాండ్, ఉన్నత పాఠశాలల ఏర్పాటుకు స్థలాలు కేటాయించడంతో పాటు, పాలిటెక్నిక్ భవన నిర్మాణానికి 18 ఎకరాల స్థలం, పార్కుల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను అందించి ప్రజోపయోగ కార్యక్రమాలకు సహకరించారని తెలిపారు.రాజా వారి కుటుంబం అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం రాజారాందేవరావును సత్కరించడం ఆనవాయితీగా కొనసాగుతోందని డాక్టర్ సతీష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్త గొల్ల శంకర్, బీజేపీ నాయకుడు రవి, లోక్‌సత్తా నాయకుడు రాజ్‌కుమార్, గిరిజన సంఘ నాయకుడు తిరుపతి నాయక్‌తో పాటు రామస్వామి, శివకుమార్, సురేష్, సాయికుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల కోరిక మేరకు నూతన బతుకమ్మ కుంట ఏర్పాటు

చప్టా సర్పంచ్ మేత్రి సునీతమ్మ చొరవపై గ్రామస్తుల ప్రశంసలు



నారాయణఖేడ్: మహిళల ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ కోసం నూతన కుంటను ఏర్పాటు చేసిన చప్టా గ్రామ సర్పంచ్ మేత్రి సునీతమ్మపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. గ్రామ మహిళల కోరిక మేరకు ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో సోమవారం నూతన బతుకమ్మ కుంటను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా, సౌకర్యవంతంగా జరుపుకునేందుకు సర్పంచ్ తీసుకున్న చొరవ పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి కృషి చేయడంతోపాటు ప్రజల అవసరాలను గుర్తించి స్పచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పారిశెట్టి బసవరాజ్, మాజీ సర్పంచ్ గంగయ్య స్వామి, వార్డు సభ్యులు పండరెడ్డి, దత్తు శిరీష, రవి కిరణ్, ప్రతాప్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మీ ఆలయంలో వైభవంగా శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారి వజ్ర కిరీట ధారణ మహోత్సవం

మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
అక్టోబర్ 12 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రామకృష్ణాపురం డివిజన్‌లో ఉన్న అష్టలక్ష్మీ దేవాలయంలో శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారి వజ్ర కిరీట ధారణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శరగోపమని రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో అమ్మవారికి వజ్ర కిరీట సమర్పణ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ మహోత్సవానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగమల్లు శ్రవణ్ కుమార్, మేడం సుధాకర్ గుప్త, ఫౌండర్ చంద్రశేఖర్ గుప్తా, డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, జంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జైస్వాల్ గార్డెన్‌లో వైభవంగా శ్రీ మైసమ్మ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 12

అంబర్‌పేట, గోల్నాక, జైస్వాల్ గార్డెన్స్ లోని శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం అమ్మవారు శ్రీ వైష్ణవి దేవి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చనలు, విశేషంగా జరిగాయి. వేడుకల్లో కాలనీవాసులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలోఆలయకమిటీఅధ్యక్షులు చెరుకు యాదవరెడ్డిప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఇంద్రసేన్ యాదవ్, చైర్మన్ ఎన్. రమేష్ గౌడ్,ఉపాధ్యక్షులు కె. దిలీప్ గౌడ్,కోశాధికారి పి. వెంకటేష్ గౌడ్,చీఫ్ సలహాదారులు జి. ప్రసన్నాంజనేయులు, జి. సురేందర్, ఎ. రామగౌడ్, బి. మధుసూదన్ చారి, పి. శ్రీహరి చారి. కమిటీ సభ్యులు పి. రామస్వామి, కె. ఈశ్వరయ్య, కె. అశోక్ కుమార్, టి. కృష్ణవేణి. కాలనీవాసులు లక్ష్మయ్య గౌడ్, ఎ. సత్యనారాయణ, పర్వతాలు, విజయ్ బాబు, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, కె. శ్రీధర్, నరేష్, రాంచందర్ రావు, శిశుపాల్ రెడ్డి, సంతోష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

హక్కు లేని ఆంధ్రాకు నీళ్లు దోచిపెట్టేందుకే

పాలమూరు రంగారెడ్డి పడావ్ పెట్టీ రైతాంగాన్ని ఆగం చేస్తున్నారు

100టి.ఏం.సిల కృష్ణా జలాలు పోతిరెడ్డి పాడు,ముచ్చర్ల,మల్యాల,వెలిగొండ ద్వారా తరలిపోయాయి.

రేవంత్ రెడ్డితో జిల్లాకు ఒరిగింది ఏమి లేదు. - నార్లపూర్ పంపు ప్రారంభించడానికి అధికారులు సిద్ధం....నాయకుల నిర్లక్ష్యధోరణి.

నార్లపూర్ పంపు ఆన్ చేయకపోతే కార్యాచరణకు సిద్ధం. - సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



మాజీ వనపర్తి జిల్లా మీడియా
ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 12


మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన నార్లపూర్ రిజర్వాయర్ ను మాజీ ఎమ్మెల్యే బీరం.హర్షవర్ధన్ రెడ్డి కలసి సందర్శించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నార్లపూర్ రిజర్వాయర్,పంపు హౌస్ సిద్ధంగా ఉన్నా నాయకుల నిర్లక్ష్యధోరణితో నీళ్లు ఇవ్వకపోవడం వల్ల వానకాలం పంటలు ఎండిపోయి రైతులకు వేలాది కోట్ల పంట నష్టం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తమకు 24గంటల కరెంట్ ఇస్తే పంపులు ప్రారంభిస్తామని నివేదికలు ఇచ్చిన జిల్లా మంత్రులు పెడచెవిన పెట్టి రైతులను ఆగం చేస్తున్నారని ధ్వజం ఎత్తారు. కృష్ణా రావు బీర్ల కంపెనీకి నీళ్లు ఇవ్వాలని అంటారు కానీ రైతుల గురించి పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ఒకటి రెండు రోజులలో నార్లపూర్ పంపు ఆన్ చేయకపోతే కార్యాచరణకు పూనుకొని రైతులకు అండగా నిలుస్తామని ప్రభుత్వాన్ని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడిన ముఖ్యాంశాలు. కె.సి.ఆర్ గారి హయాములో నార్లపూర్ రిజర్వాయర్ పంపు హౌస్ సిద్ధం చేసి 145మెగావాట్ల సామర్థ్యం కలిగిన 5మోటార్లు సిద్ధం చేసి వెటరన్ చేశారు. సెప్టెంబర్ 16,2023రోజు గౌరవ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఒక పంపు ఆన్ చేసి రిజర్వాయర్ నుండి నీళ్లు విడుదల చేసారు.రిజర్వాయర్ సామర్థ్యం 6.5టి. యం. సి లు,ప్రస్తుత నీటి లభ్యత 3.5టి. ఎం.సి లు.రెండవ పంపింగ్ స్టేషన్ ఎదుల రిజర్వాయర్ తో పాటు వట్టేం,కర్వేణాలలో కెనాల్ సిస్టమ్, పంపింగ్ స్టేషన్,సర్జుపుల్,టన్నెల్స్, సిద్ధంగా ఉన్నాయి. నార్లపూర్ ఒక్క పంపు ఆన్ చేస్తే 800నుండి 1000క్యూసెక్కుల వాడుకోవచ్చు.నార్లపూర్ నుండి కె.ఎల్. ఐ కి అనుసంధానం చేస్తూ ఓ.టి(తూము)పెట్టడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుతం ప్రభుత్వం వచ్చి మూడేండ్లు అవుతున్నా నార్లపూర్ ఇదిగో,అదిగో స్టార్ట్ చేస్తున్నామని చెప్పి పడావ్ పెట్టినారు.శ్రీశైలం ప్రాజెక్టుకు జూరాల ద్వారా224టి.ఏం. సిలు, నల్లమల ద్వారా వచ్చే నీళ్లతో పాటు మొత్తం 244టి.ఏం.సి నీళ్లు వచ్చి చేరాయి.ఇందులో 50టి. ఎం. సిలు విద్యుత్తు ఉత్పత్తికి సరిపోతాయిమిగతా 180టి. ఎం. సిల నీళ్లు వాడుకోకుండా ఆంధ్రాకు ధారాదత్తం చేశారు.100టి.ఏం. సిల నీళ్లు పోతిరెడ్డి పాడు,ముచ్చుమరి, మల్యాల ,వెలిగొండ ద్వారా ఆంధ్రకు తరలిపోయాయి.కె.ఎల్. ఐ లో ఏనాడు 5పంపులు నడపలేదు.ఇందులో ఒక్క పంపు మంచినీటికి నడిచినా,మిగతా రెండు పంపులు ఎందుకు నడుపలేరో చెప్పాలి. నీళ్లు ఉండి రైతులకు అందించని అసమర్థ ప్రభుత్వం.శ్రీశైలంలో ప్రాజెక్టులో మన పంపులు 802అట్టడుగున ఉన్నాయి చివరి నీటి బొట్టు వరకు వాడుకోవచ్చు.నార్లపూర్ ఒక్క పంపు నడిపితే జిల్లాలో వానకాలం 10వేల కోట్ల పంటలు కాపాడవచ్చు.రేవంత్ రెడ్డితో జిల్లాకు ఒరిగింది ఏమి లేదు. రేవంత్ రెడ్డి జిల్లా వాసిగా జిల్లాకు ఒక్కటంటే ఒక్క పని చేయలేదని,మంత్రులకు బీర్ల కంపెనీకి నీళ్లు ఇచ్చే దాన్ని తప్పా రైతులు పట్టించుకొని సోయి లేదని నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అధికారులు సిద్ధంగా ఉన్నామని నీళ్లు విడుదల చేయండి అని మంత్రులకు విన్నవిస్తున్నా వాళ్లకు తీరిక లేదు ఇప్పటికైనా కె. ఎల్. ఐ 3పంపులు 24గంటలు నిర్విరామంగా నడపాలని,నార్లపూర్ ఒక పంపు నడిపి రైతులను ఆదుకోవాలని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

ఏఐ సాఫ్ట్‌వేర్ లోపం తో ప్రభుత్వ పథకాలకు దూరమైన

బిఆర్ఎస్ నాయకుడి కుటుంబం సైదాపూర్ ఎంపీడీవోకు ఫిర్యాదు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవి అక్టోబర్ 12

సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కేపల్లి గ్రామంలో మునిపాల శ్రీనివాస్ ప్రభుత్వపు డాటా బేస్ లోని సాంకేతిక లోపాల కారణంగా అర్హులైన లబ్ధిదారులు పథకాలకు దూరం అవుతున్న సంఘటన వెన్కేపల్లి గ్రామంలో వెలుగు చూసింది. గ్రామానికి చెందిన స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మునిపాల శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం,ఫోర్ విల్లర్ ఉన్నట్టు ప్రభుత్వం ఏఐ మరియు 360 డిగ్రీల సాఫ్ట్‌వేర్ తప్పుగా నిర్ధారించింది. దీనితో వారి కుటుంబం పలు సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోయింది. వాస్తవానికి తమ కుటుంబంలో ఎవరికీ ప్రభుత్వ ఉద్యోగం గాని ఫోర్ వీలర్ వాహనం గాని లేవని బాధ్యతగా నాయకుడు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సాఫ్ట్‌వేర్ తప్పుడు సమాచారం ఆధారంగా క్షేత్రస్థాయిలో అధికారులకు భౌతిక తనిఖీలు చేపట్టకుండా తమను అనాహారతలుగా ప్రకటించినరని ఆయన మండిపడ్డారు. ఈ సాంకేతిక తప్పి దాన్ని సరిచేసి ఒకవేళ సాఫ్ట్ వేర్ చూపించినట్టు



ఉద్యోగం ఉంటే ఆ ప్రభుత్వం ఉద్యోగాన్ని అయినా ఇప్పించాలని తెలియని పక్షంలో తప్పును సరిచేసి ప్రభుత్వం పథకాలు అందేలా న్యాయం చేయాలని కోరుతూ సోమవారం సైదాపూర్ ఎంపీడీవో భూక్య యాదగిరి ప్రజావాణి కార్యక్రమంలో మునిపాల శ్రీనివాస్ లిఖితపూర్వకంగా దరఖాస్తు సమర్పించారు.

నిరంతర అభ్యసం అవశ్యం: నిపుణులు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 12 :
కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో నిరంతర అభ్యాసం అవశ్యమని, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించాలని, శ్రామిక శక్తి పరివర్తన కోసం భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే విధానాన్ని అవలంబించాలని పరిశ్రమ నిపుణులు సూచించారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) 'మానవ వనరుల (హెచ్ఆర్) విభాగం భవిష్యత్తు-దిశా నిర్దేశం: కార్మిక చట్టాలు, మారుతున్న చట్టపరమైన పరిస్థితులు' అనే అంశంపై సోమవారం ప్యానెల్ చర్చను నిర్వహించింది. పరిణామం చెందుతున్న కార్మిక చట్టాలు, చట్టపరమైన అనుపాలన, అనిశ్చితి అంచనా, అభివృద్ధి చెందుతున్న మానవ వనరుల పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి దీనిని లక్ష్యించారు. ఈ చర్చలో ప్రముఖ ప్యానెలిస్టులు- గెయిన్ సైట్ ఇండియా సీనియర్ డైరెక్టర్-కంట్రీ హెడ్ (హెచ్ఆర్) ఇ.హరిత, కార్య ఐటీ సొల్యూషన్స్ డైరెక్టర్ (హెచ్ఆర్) లెర్నింగ్-గ్రోత్ డాక్టర్ శైలజ, ఇన్ ఫోర్ మాజీ సీనియర్ డైరెక్టర్, హెచ్ఆర్ విభాగాధిపతి బి.అనిల్ కుమార్ పాల్గొన్నారు. కొత్త కార్మిక చట్టాల ప్రభావాలు, హెచ్ఆర్ యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రపై విలువైన పరిశ్రమ అంతర్దృష్టులను వారు పంచుకున్నారు. విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించాలని, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎన్. రేఖ చర్చను ప్రారంభించగా, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ కున్మాన్ మిశ్రా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ప్యానలిస్టులు ఎంబీఏ, బీబీఏ విద్యార్థులతో కూడా సంభాషించి, వారి సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, కొత్తగా వస్తున్న హెచ్ఆర్ సవాళ్లపై ఆచరణాత్మక దృక్పథాలను అందించారు. ఈ చర్చ పరిశ్రమ అనుభవాన్ని అందించడంతో పాటు, మారుతున్న పని ప్రపంచంలో బాధ్యతాయుతమైన నాయకత్వం, వ్యూహాత్మక ఆలోచన, అవగాహనతో కూడిన హెచ్ఆర్ పద్ధతుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది.

గీతంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

ఉత్సాహంగా పాల్గొని, తమ సృజనాత్మకతను చాటిన విద్యార్థులు -ప్రోత్సహించిన అధ్యాపకులు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 12 :
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో సోమవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని అందరికీ అవగాహన కల్పించేలా నిర్వహించారు. గీతం స్టూడెంట్ లైఫ్ సహకారంతో, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) లోని అనువర్తిత మనస్తత్వశాస్త్రం (బిఎస్సీ ఆనర్స్ సైకాలజీ) విభాగం దీనిని ఏర్పాటు చేసింది. 'అవగాహనతో ఉండండి, దయతో ఉండండి, మీలాగే ఉండండి' అనే ఇతివృత్తంతో ఈ మాన సిక ఆరోగ్య కార్యక్రమం 2.0కి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమం 'మెరుగైన మనస్సులు, ఆరోగ్యకరమైన జీవితాలు, మరింత దయగల రేపటి రోజు' అనే దార్శనికతను స్వీకరించి, విద్యార్థులను మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడానికి, వారి ఆలోచనలు, భావోద్వేగాలను వ్యక్తపరచడానికి, సహాయక వ్యవస్థ లతో అనుసంధానం కావడానికి, శ్రేయస్సు వనరులను అన్వేషించడానికి, సానుభూతి, పరస్పర మద్దతు సంస్కృతిని పెంపొందించడానికి ప్రోత్సహించింది. డాక్టర్ ఎం. రెజా, డైరెక్టర్, స్కూల్ ఆఫ్ సైన్స్, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ఇన్ ఛార్జ్ డాక్టర్ శామ్యూల్ థరుల సమక్షంలో, హ్యూమానిటీస్ డీన్ డాక్టర్ రథిన్ రాయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అత్యంత చొరవతో, సృజనాత్మకంగా, ఎంతో నైపుణ్యంతో దీనిని నిర్వహించినందుకు సైకాలజీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్ళను సందర్శించారు. విద్యార్థులతో సంభాషిస్తూ, కార్యక్రమాలు, వాటి ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకుంటూ, మరింత మెరుగుపరచడానికి విలువైన సూచనలు చేశారు. దీని తరువాత, లలిత, ప్రదర్శన కళల విభాగం అధ్యాపక బృందం, వివిధ విద్యార్థి క్లబ్ లు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్య అవగాహన, భావోద్వేగ వ్యక్తీకరణ, ఆత్మపరిశీలన, సామాజిక సంబంధాలను ప్రోత్సహించడానికి రూపొందించిన అనేక రకాల ఆసక్తికరమైన, ముఖాముఖి, సృజనాత్మక కార్యకలాపాలు ఉన్నాయి. వీటిలో మానసిక ఆరోగ్య పజిల్ పీస్ యాక్టివిటీ, మానసిక ఆరోగ్య క్యాసినో, అన్ లాక్ యువర్ మైండ్ మినీ ఎస్కేప్ రూమ్, దాచిన నోట్లతో ఆర్ట్ థెరపీ, క్రాఫ్ట్, ఫోటోబూత్, స్కెచ్ స్టాల్, ఒకటి తీసుకోండి, మరొకటి వదిలేయండి, నిబద్ధత గోడ (కమిట్ మెంట్ వాల్), ధృవీకరణ వాక్యాలు (అఫర్మేషన్ సెంటెన్సెస్), ఒకే ఒక్క కోరిక (విన్ విష్ విల్లో), నా భవిష్యత్తు కోసం ఉత్తరం (లెటర్స్ టు మై ఫ్యూచర్ సెల్ఫ్), మానసిక ఆరోగ్య చెక్-ఇన్ బోర్డు, రంగు విశ్లేషణ, బ్యాడ్జ్ తయారీ, మానసిక అంచనా, మానసిక ఆరోగ్య గళ్ల నుడికట్టు, కోపాన్ని అధిగమించే బెలూన్ పాప్, లాఫింగ్ ఛాలెంజ్ వంటివి ఉన్నాయి. సమిష్టిగా, ఈ కార్యకలాపాలు విద్యార్థులకు వారి భావోద్వేగాలను అన్వేషించడానికి, సమస్యలను ఎదుర్కొనే వ్యూహాలను అభివృద్ధి చేసుకోవడానికి, పరస్పర సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి, సానుకూల మానసిక ఆరోగ్య పద్ధతులను అలవర్చుకోవడానికి తోడ్పడ్డాయి. ఈ కార్యక్రమాన్ని సైకాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రేమ నైటీ జార్జ్, తన సహచర అధ్యాపకుల సహకారంతో సమన్వయం చేశారు. ఈ చొరవ ద్వారా, మానసిక ఆరోగ్యానికి విలువనిచ్చే, సంభాషణలను ప్రోత్సహించే, ప్రతి వ్యక్తి అన్వేషించడానికి, స్వస్థత పొందడానికి, ఇతరులతో మమేకవ ఎవ్వడానికి, అభివృద్ధి చెందడానికి సాధికారత కల్పించే సహాయక, సమ్మిళిత ప్రాంగణ వాతావరణాన్ని పెంపొం దించాలనే తన నిబద్ధతను గీతం హైదరాబాదు పునరుద్ఘాటించింది.

ప్రజావాణికి 89 ఫిర్యాదులు



నిజామాబాదు అక్టోబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు రాజా గౌడ్, వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సంఘీభావం

రాహుల్ గాంధీ నాయకత్వంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న

డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
అక్టోబర్ 12 న్యూస్

కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సంఘీభావం తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాస్వామ్య సూత్రాలు, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజల గొంతుకను నొక్కే ప్రయత్నాలను ఐక్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటంలో భాగస్వాములవుతూ, ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్, ఆప్, కాక్రోజ్‌లు దేశద్రోహుల పార్టీలు

S.I.= పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

దేశ ప్రతిష్టత దెబ్బతీసేందుకు ప్రతిపక్షాల కుట్ర - రాపాక ప్రవీణ్. కేంద్ర ఫిలిం బోర్డు సభ్యులు.

మానకొండూర్ మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 12.

మానకొండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు,లక్ష్మీపూర్ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ.... దేశ ప్రతిష్టతను దెబ్బతీసేందుకు కాంగ్రెస్, ఆప్, కాక్రోజ్ పార్టీలు పనిచేస్తున్నాయని అన్నారు. నరేంద్ర మోడీ గారికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక రాహుల్ గాంధీ ఓటు చోరి అనే అబద్ధము అంశాన్ని తీసుకొచ్చారని అన్నారు. దేశంలో 95 కోట్ల మంది ఓటర్లు ఉంటే ఇప్పటికే 82 కోట్ల మంది ఓటర్లుగా 88 శాతం మంది నమోదు అయ్యారని అన్నారు. ఇంకా నమోదు చేసుకునే అవకాశం కూడా ఉందని తెలియజేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో ఈ దేశంలో 8 సార్లు నిర్వహించారు అని అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే 07 సార్లు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించారు అని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ను ప్రతిపక్ష నాయకులు సచిన్ పైలెట్, శశితరుర్ వంటి నేతలు ఎస్ఐ ఆర్ వల్లనే బోగస్ ఓట్లు తొలగి పోయాయని కొనియాడారని గుర్తు చేశారు. స్థానిక కాంగ్రెస్ నేతలు ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగేటప్పుడు పోలింగ్ బూత్ లలో దరఖాస్తు ఫారం లో నింపుతూ ప్రతి వారంలో సమావేశానికి హాజరైనారని ఏ గ్రామంలో ఎన్ని ఓట్లు తీసివేశారో చెప్పాలని డిమాండ్ చేశారు . ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రను ప్రజలందరూ గమనిస్తున్నారని దేశంలో మరోసారి నరేంద్ర మోడీ గారి బిజెపి ప్రభుత్వమే వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి, జిల్లాల రాజమౌళి, ఓవిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపూరం లక్ష్మణ చారి, మండల ప్రధాన కార్యదర్శులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్, పోచంపల్లి సర్పంచ్ అంబటి స్వామి, దెవంపల్లి ఉప సర్పంచ్ దాడి కార్తీక్,మాజీ మండల ప్రధాన కార్యదర్శిలు వంగళ ఆంజనేయులు, కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పోచంపల్లి శ్రీనివాస్, మర్రి



ఆంజనేయులు, సీనియర్ నాయకులు గాడిచెర్ల భూమయ్య, మార్కొండ రమేష్ పటేల్ ,మాచర్ల కోటేశ్వర్, మండల కార్యదర్శులు నందగిరి బలరాం, ఆరేపల్లి సుసంద్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి, బీజేవైఎం జిల్లా నాయకులు తాడూరి కిరణ్ రెడ్డి, మడ్డీ రాకేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, కాల్వ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి దేవాలయాల సింహ ద్వారానికి శంకుస్థాపన



కోదాడ, అక్టోబర్ 12 (మీడియా టుడే)-:

కూచిపూడి గ్రామంలోని అంతరగంగా వాగు పక్కన శెట్టి వారి వంశస్థుల స్థలంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న దేవాలయాల ప్రాంగణంలో సింహద్వారానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కందికొండ సాయిబాబు మాట్లాడుతూ లక్షల విలువైన భూమిని దేవాలయాల నిర్మాణానికి విరాళముగా ఇచ్చి ఆలయ నిర్మాణానికి పునాదులు వేసిన శెట్టి వారి వంశస్థులకు ధన్యవాదములు తెలియజేస్తూ గ్రామ పెద్దలు,ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున దేవాలయాల నిర్మాణం జరుగుతుందని వారి అందరి సహకారంతో శెట్టి వారి దైవభూమి నందు భక్తాంజనేయ స్వామి, సీతా రామాంజనేయ స్వామి ఆలయం, శబరిగిరి అయ్యప్ప మందిరం, లక్ష్మీ నరసింహ స్వామి, షిర్డీ సాయి మందిరాలు ప్రతిష్టకు ముస్తాభవుతున్నాయని ఈ మహత్తర కార్యక్రమంలో భక్తులు విరివిగా విరాళాలు అందించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, శెట్టి వెంకట నారాయణ,మందలపు శేషయ్య,శెట్టి నర్సింహా రావు,శెట్టి రమేష్,శెట్టి శ్రీను, గోపి, పసుపులేటి ముత్తయ్య, శిరంశెట్టి చంద్రయ్య, వట్టెం తిరుపతయ్య,మలిశెట్టి మాధవరావు, మలిశెట్టి సాయిబాబు, నాగళ్ల నాగేశ్వరావు,మెట్టు పుల్లయ్య, మెట్టు లక్ష్మి, ముత్యాల పద్మ, గంగిశెట్టి గోపాలరావు, శెట్టి వీరయ్య,మార్నేల వెంకన్న,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జూరాల ఆయకట్టుకు పంటలు చేతికొచ్చేదాకా సకాలంలో సాగునీరును అందించాలి

నడిగడ్డ భూములకు శాశ్వతంగా సాగునీరు అందించాలి

జోగులాంబ గద్వాల జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశం

గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 12)

జోగులాంబ గద్వాల జిల్లా లోని టీజేఎస్ ఆఫీసులో తెలంగాణ రైతాంగ సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాజా, సత్య రెడ్డి లు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో జూరాల ఆయకట్టులో లక్ష రెండువేల పంటలను సాగు చేశారు (ఎల్ నినో) తో కరువు ఏర్పడి తాగునీరు కొరత ఏర్పడుతుందని గత నెల 20వ తేదీ నుండి జూరాల ప్రాజెక్టు సాగునీరును నిలుపువేస్తున్నట్టు ప్రకటించారు.2016,2017 సంవత్సరంలో సాగునీరు నిలిపి వేయడంతో పంటలు ఎండిపోయాయి దీనితో రైతుల తీవ్రంగా నష్టపోయారు అని అన్నారు. అదేవిధంగా 2026 ఈ ఖరీఫ్లో అకస్మాత్తుగా నీరును నిలిపి వేశారు ఆయకట్టు రైతులు తీవ్రంగా నిరసనలు తెలపడంతో నీరును విడుదల చేస్తున్నట్లు చెప్పారు.ప్రతి సంవత్సరం ఇదే రకంగా సాగునీరు కొరకు రైతులు ఆందోళన చెందకుండా ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా సాగునీటిని శాశ్వత పరిష్కారంగా ఉద్యమాలు చేయడానికి రైతులు సమాయత్తం కావలసిన అవసరం ఉన్నదనీ గుర్తు చేశారు 2014 జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కానీ తెలంగాణ రాష్ట్రం వస్తే సాగునీటిని ఉమ్మడి పాలమూరు జిల్లాకు, నడిగడ్డ ప్రాంత భూములకు ఇస్తామని చెప్పి తెలంగాణ ఏర్పడి 13 సంవత్సరాలు అవుతున్నప్పటికీ సాగునీటి సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. గత టిఆర్ఎస్ పార్టీ మా పార్టీ అధికారంలోకి వస్తే ఆర్డిఎస్ అక్రమ నీటిని అరికడతానని చెప్పి అక్కడే కుర్చీ వేసుకుని కూర్చుని అక్రమ నీటిని అరికడతానని అని చెప్పిన బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని మర్చిపోయారు.ఉమ్మడి పాలమూరు జిల్లా మొత్తం ఎడారి ప్రాంతంగా కొనసాగుతున్నది.వలసలతో సతమవుతున్న జిల్లాకు తెలంగాణ తెచ్చుకుంటే సాగునీరు అందిస్తామని చెప్పి ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఉమ్మడి పాలమూరు జిల్లాకు కానీ నడిగడ్డ ప్రాంత భూములకు సాగునీరు ఇవ్వడం లేదనారు నెట్టెంపాడు నుండి సాగునీరును గట్టు ఎత్తిపోతలకు అందించే విధంగా



ఏర్పాటు చేయాలి. పెండింగ్ ప్రాజెక్టులైన గుడ్డం దొడ్డి, రాలంపాడు, తాటికుంట, ముచ్చంపల్లి, సంఘాల, నాగర్ దొడ్డి రిజర్వాయర్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ గౌడ్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు జమ్మిచేడు కార్తీక్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఆశన్న, భీమ్ ఆర్మీ నాయకులు వర్షిత్, సామాజిక కార్యకర్త సాహిదుల్లా, అరాబ్రహీం, తెలంగాణ రైతాంగ సమితి నాయకులు శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 13):

నాగర్కర్నూల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి, ప్రత్యేక ప్యాకేజీ 100 కోట్ల కేటాయించాలని,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, వార్ల వెంకటయ్య కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఎలీనో ప్రభావం వలన వర్షాలు రాక రైతులకు కష్టాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, మన జిల్లాలో ఏదైనా ప్రభావం పూర్తిగా శాసిస్తున్నదని అన్నారు, 18 శాతం పంటల మేరకు సాగు చేశారు, ఆ పంటలో కూడా విద్యుత్తు సక్రమంగా అందించక కొద్దిపాటి పంటలు కూడా ఎండిపోయాయి, ఈ పరిస్థితుల్లో రైతుల జిల్లా వ్యాప్తంగా వేసిన పంటలు చేతికి రాక, పంటలకు కరువు సహాయక చర్యల్లో భాగంగా పంటల నష్టపరిహారం వారికి 30 ల రూపాయలు, మరియు పత్తి మిర్చి పంటకు, 50000 చొప్పున ఎకరాకు చెల్లించాలని డిమాండ్ చేశారు, కూరగాయలకు ఎకరానికి 20000 చొప్పున నష్టపరిహారం చెల్లించి, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం విజ్ఞప్తి చేశారు, 1,నాగర్కర్నూల్ జిల్లాను కర్నూలు జిల్లాగా తక్షణమే ప్రకటించాలని ,2 ఈ కరువు పరిస్థితులలో పశువులకు పశు గ్రాసం ఏర్పాటు చేయాలని ,3, ప్రజా పంపిణీ యువత ద్వారా 14 నిత్యవసర వస్తువులను సరిపడా చేయాలని , 5, రైతుల యొక్క పంటల రుణాలను తక్షణమే మాకు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యపాకల శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కే, శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి, సాయిల్ నాయుడు నాయకులు మారేడు శివశంకర్, ఏఐకేఎస్ జిల్లా నాయకులు గడ్డం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఆర్టీఐ కమిటీ సభ్యులు

జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు కార్యక్రమం.. లక్కేపూర్‌లో పర్యావరణ పరిరక్షణకు పిలుపు

మంథని, అక్టోబర్ 12 (మీడియా టుడే):

సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాచార హక్కు చట్ట సాధన కమిటీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పాండ్రాల రాజు నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను చాటే కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ చట్టంపై అవగాహన పెంచుకుని ప్రభుత్వ పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా సంరక్షించినప్పుడే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, సమాచార హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి సామాజిక కార్యక్రమాలను భవిష్యత్తులోనూకొనసాగిస్తామనివెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాండ్రాల రాజు, జిల్లా ఇన్‌చార్జ్ తోగరి సురేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొమురోజు సురేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేగోలపు సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కాశిపేట శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు యాసం శ్రావణ్, జిల్లా కార్యదర్శి బూడిద అనిల్, ఆర్ల సనిల్



పాల్గొన్నారు. అలాగే మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామడుగు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాయి చరణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బూడిద రాజు, రామగుండం డివిజన్ ఉపాధ్యక్షుడు రామచందర్, మంథని డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎల్పుల సామ్రాట్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 12

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ మాలతి తో కలిసి అదనపు కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 88 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రాపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో సీఎంసీ కమీషనర్ సృజన పర్యటన

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 12 :



రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీలో ఉన్న కాకతీయ నగర్ కాలనీ లో హెచ్ఎండిఏ నుంచి సుమారు రూ.3.5 కోట్లతో అభివృద్ధి చేసిన కాకతీయ నగర్ థీమ్ పార్క్ ను సీఎంసీ కి హ్యాండోవర్ చేసిన సందర్భంగా సోమవారం పార్క్ ను సందర్శించి, అలాగే కమీషనర్ గతంలో వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కాలనీ మహిళల కోరిక మేరకు మంజూరు చేసిన కాకతీయ నగర్ కాలనీ మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. అలాగే రామచంద్రపురం డివిజన్లో గతంలో జోనల్ కమీషనర్ పర్యటించిన్నప్పుడు కొన్ని కాలనీ లో పలు సమస్యల గురించి తెలపారు. ఆ సమస్యలు పరిష్కారం కొరకు నిధులు మంజూరు చేయాలి అని కోరగా, కమీషనర్ సృజన సానుకూలంగా స్పందించి తాజా మాజీ కార్పొరేటర్ పదవి లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యడం చూసి తప్పకుండా నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో సీఎంసీ కమీషనర్ సృజన పర్యటన

పటాన్ చెరు ప్రతినిధి,
మీడియా టుడే, అక్టోబర్ 12 :



రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీలో ఉన్న కాకతీయ నగర్ కాలనీ లో హెచ్ఎండిఏ నుంచి సుమారు రూ.3.5 కోట్లతో అభివృద్ధి చేసిన కాకతీయ నగర్ థీమ్ పార్క్ ను సీఎంసీ కి హ్యాండోవర్ చేసిన సందర్భంగా సోమవారం పార్క్ ను సందర్శించి, అలాగే కమీషనర్ గతంలో వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కాలనీ మహిళల కోరిక మేరకు మంజూరు చేసిన కాకతీయ నగర్ కాలనీ మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు. అలాగే రామచంద్రపురం డివిజన్లో గతంలో జోనల్ కమీషనర్ పర్యటించిన్నప్పుడు కొన్ని కాలనీ లో పలు సమస్యల గురించి తెలపారు. ఆ సమస్యలు పరిష్కారం కొరకు నిధులు మంజూరు చేయాలి అని కోరగా, కమీషనర్ సృజన సానుకూలంగా స్పందించి తాజా మాజీ కార్పొరేటర్ పదవి లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యడం చూసి తప్పకుండా నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

మహిళలపై వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: సమతా మధు గౌడ్.

గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు
(అక్టోబర్ 12)




భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మహిళా మోర్చా సమత మధు గౌడ్ ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం మణిపూర్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్ మహిళా విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణల నేపథ్యంలో వైస్సార్ చౌక్ లో నిరసన,కార్యక్రమం నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం మణిపూర్ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజమ్ మహిళా విద్యార్థినులను లైంగికంగా వేధించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం కఠిన శిక్ష విధించాలని, ఎంపీ పదవిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో మహిళా కానిస్టేబుల్‌తో రాహుల్ గాంధీ దురుసుగా ప్రవర్తించారంటూ వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, ఈ ఘటనపై కూడా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మనీపూర్ ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్కేటి, శ్యామ్, రాష్ట్రమహిళా అధికార ప్రతినిధి అక్కల రమాదేవి, జిల్లా యువమోర్చ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, మహిళా మోర్చా నాయకురాలు కుంటల మాధవి, భారతి, మంజులరాణి,రమాదేవి, మన్ని బాత్ కన్వీనర్ నరసింహయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు..

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ ఎల్ఐజీ 22--23 ప్రాంతంలో డ్రైనేజీ సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన

కూకట్‌పల్లి, అక్టోబర్ 12
(మీడియా టుడే ప్రతినిధి):



కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎల్ఐజీ 22--23 ప్రాంతంలో డ్రైనేజీ పొంగిపొర్లుతూ స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి, సంబంధిత వాటర్‌వర్క్స్ అధికారులతో మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ సమస్య పరిష్కారంలో జాప్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. సాంకేతిక ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు.అనంతరం ఆ ప్రాంతంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, పనుల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమగ్ర విచారణ జరపి అర్హులను గ్రామ సభ ద్వారా ఎంపిక చెయ్యాలి

మీడియా టుడే న్యూస్
సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్
అక్టోబర్ 12



సైదాపూర్ మండల కేంద్రంలోని సైదాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికలో అవక తవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్న అవకత వకలపై సమగ్ర విచారణ జరిపించాలని 2వ వార్డు సభ్యులు పొడిశెట్టి అరుణ్ కుమార్, 8వ వార్డు సభ్యులు వంగ తిరుమలేశ్, 9వ వార్డు సభ్యులు పొడిశెట్టి అజయ్ ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యదర్శి కి వినతి పత్రం ఇచ్చారు. అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా గతంలో ఎంపికైన లబ్ధిదారుల అర్హతలను పునఃపరిశీలించాలని, వా1 కేటగిరీకి అర్హులైన వారిని వా3లో చేర్చినట్లు ఉన్న ఆరోపణలను పరిశీలించి కేటగిరీల్లో జరిగిన పొరపాట్లను సరిచేయాలని కోరారు. గతంలో పనిచేసిన ఇందిరమ్మ కమిటీలపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి, అవసరమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అధికారుల పర్యవేక్షణలో బహిరంగ గ్రామసభ నిర్వహించి, పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.

ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో మాదిగ మహిళలను అవమాన పరచిన వ్యక్తులపై

ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు12/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం టీ రేపాక గ్రామంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో మాదిగ మహిళలను అవమాన పరచిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం క్రిందం కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఎమ్మార్పియస్ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. జరిగిన సంఘటనను తెలుసుకున్న ఎమ్మార్పియస్ నాయకులు టీ రేపాక గ్రామంలోని మాదిగ పల్లెను సందర్శించి జరిగిన విషయాన్నీ భాధిత మహిళల ద్వారా తెలుసుకోవడం జరిగింది.మాదిగల ఆత్మగౌరవ చైతన్య సమావేశం ఏర్పాటు చేసి మాదిగల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ నాయకులు మాట్లాడుతూ శనివారం తెలంగాణ వ్యాప్తంగా సంప్రదాయంగా నిర్వహించుకునే ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మాదిగ మహిళలు బతుకమ్మలు చేసి బతుకమ్మ ఆడుతున్న సందర్భంగా మాదిగ మహిళలను అవమానం గురిచేసిన వ్యక్తుల పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామని అన్నారు. డెబ్భై ఐదేండ్ల స్వాతంత్ర్య భారతంలో ఆధునిక యుగంలో ఉన్న ఇలాంటి కుల వివక్షత చూపెడుతున్న ఘటనలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని, మాదిగల ఆత్మగౌరవ పోరాటాలకు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో దండోర – ఎమ్మార్పియస్ ముందువరుసలో నిలిచి బాధితులకు అండగా ఉండి పోరాటలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,ఎమ్మార్పియస్ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ, మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఉస్మానియా యూనివర్సిటీ మాదిగ విద్యార్థి సమాఖ్య నాయకులు ఏనుతుల బన్నీ మాదిగ,ఎమ్మార్పియస్ మండల నాయకులు గురుకు యాదగిరి మాదిగ,ఎంఎస్పీ మండల అధ్యక్షులు జిట్టా యాదగిరి మాదిగ, సీనియర్ నాయకులు యాతల రఘు మాదిగ, గ్రామ ఎమ్మార్పియస్ నాయకులు, మాజీ సర్పంచులు ఏనుతుల రాములు మాదిగ, ఏనుతుల రాములు మాదిగ, నగేష్ ,అయిలయ్య,ఎస్ యాకుబ్, వెంకటేష్ పరుశురాం, సాగర్,మహేష్ యాకుబ్, శ్రీకాంత్,మధు, మహేందర్, మహేష్,ప్రశాంత్,నవీన్,యాకుబ్, సురేష్, రఘు,యాకుబ్,ఏ ప్రభాస్, ఆపిల్,విష్ణు,దుర్గ ప్రసాద్, యశ్వంత్, వంశీ,ఏ మల్లేష్,ఏ మాధవి, సిరిపురం మంజుల, ఏ మౌనిక, సిరిపురం లక్ష్మి, సిరిపురం ఉపేంద్ర, ఏనుత్తుల జ్యోతి, మేడ అఖిల,మేడ అబ్బమ్మ,ఏనుతుల సప్ప,ఎనుతుల పుల్లమ్మ, ఏనుత్తుల చంద్రమ్మ, సిరపురం ఎలేంద్ర, ఏనుత్తుల పద్మ, ఎనుతుల ప్రమీల, ఏనుత్తుల రాములమ్మ, ఏనుత్తుల మైసమ్మ, ఏనుతుల అరుణ, కవిత,మేడ బిక్షం, మేడ జ్యోతి, ఏనుత్తుల భాస్కరు, ఏనుత్తుల వీరయ్య, ఏనుత్తుల మల్లయ్య,ఎనుతుల యాదగిరి, ఏ నవీన్, ఏ యాకుబ్,ఏ రఘు,ఏ మల్లేష్, ఏ ప్రభాస్,ఏ బన్ని,ఏ సురేష్,ఏ విష్ణు ,తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు12/

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల రైతువేదికలో సోమవారం నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున, యాసంగి 2026--27 సీజన్‌లో నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.భూగర్భ జలాల లభ్యతను పరిగణనలోకి తీసుకుని రైతులు పంటలను ఎంచుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఎల్‌నినో ప్రభావంతో సంభవించే వాతావరణ మార్పులపై వివరించి, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలకు అనువైన విత్తన కాలాలు, పంట రకాలపై సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శైలేందర్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సుపరిండెంట్ లోకేశ్వర్ రెడ్డి, సర్పంచ్ తండ మంజుల నర్సింహాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ కోడిత్యాల పద్మా నరేందర్ గుప్తా, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. అశోక్ కుమార్, రాజశేఖర్, వేణు, సౌమ్య, క్రాంతి, ఉప సర్పంచ్ సారయ్య, వార్డు



సభ్యులు, రైతులు మల్లారెడ్డి, రామలక్ష్మయ్య, దయాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాపయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం ప్రాజెక్టు భూనిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్

ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే - న్యాయం జరగకపోతే ప్రాజెక్టు పనులను అడ్డుకుంటాం: సీపీఎం హెచ్చరిక



ఆలేరు ఆర్సీ, అక్టోబరు12/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం ప్రాజెక్టు (నృసింహసాగర్ రిజర్వాయర్) నిర్మాణంలో భూములు కోల్పోయిన పేద రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్వో)ని కలిసి నిర్వాసిత రైతులతో పాటు సీపీఎం బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో నిర్మిస్తున్న రిజర్వాయర్ కోసం సర్వే నెంబర్ 229 లో గల 110 ఎకరాల 24 గుంటల ప్రభుత్వ భూమిని సేకరించారని తెలిపారు. తరతరాలుగా ఈ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న 97 మంది పేద రైతులు ప్రాజెక్టు కారణంగా ప్రస్తుతం ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అప్పటి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, సదరు భూమిని సాగు చేసుకుంటున్న 97 మంది రైతులకు నష్టపరిహారానికి పూర్తి అర్హత ఉన్నట్లు గుర్తించారని ఆయన గుర్తు చేశారు. అధికారులు నివేదికలు తయారు చేసి ఏళ్లు గడుస్తున్నా, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ఇంతవరకు రైతులకు పైసా నష్టపరిహారం అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయగిరి రెవెన్యూ పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సర్వే నెం. 259 లోని ప్రభుత్వ భూమి నుండి ప్రాజెక్టు కాలువ తీసినప్పుడు, అక్కడ సాగు చేసుకుంటున్న వారికి ప్రభుత్వం ఏ విధంగానైతే నష్టపరిహారం చెల్లించిందో, అదే జీవో ప్రకారం బస్వాపురం బాధితులకు కూడా వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నిర్వాసిత రైతుల పట్ల జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్‌లు దాటవేత ధోరణి వీడాలని, బాధితులకు ఎందుకు స్పష్టమైన హామీ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అధికారులు కేవలం దరఖాస్తులు తీసుకోవడమే తప్ప సమస్యకు పరిష్కారం చూపడం లేదని విమర్శించారు. రైతుల సమస్య పరిష్కారానికి ఇంకెంత కాలం పడుతుందని జిల్లా యంత్రాంగాన్ని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి నష్టపరిహారం విడుదల చేయాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి బస్వాపురం ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామని, ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు మద్యపురం బాల్ నర్సింహ, సీపీఎం నాయకులు దయ్యాల మల్లేష్‌తో పాటు భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులు ఉడత విష్ణు, మచ్చ వెంకట్ నర్సయ్య, ఏనబోయిన విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ తరగతులు

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.-శిక్షణ తరగతులను ప్రారంభించిన జిల్లా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్., జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 12.

జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు చేయూత అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట కేంద్రాల్లో ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు.సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించిన అనంతరం ఉచిత కోచింగ్ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల సాధన కోసం పోటీపడుతున్న అభ్యర్థులకు జనరల్ స్టడీస్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, కరెంట్ అఫైర్స్ తదితర అంశాల్లో నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు సమయపాలన పాటించి, క్రమం తప్పకుండా శిక్షణకు హాజరువ్వాలని అన్నారు.అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యాన్ని సాధించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు చేయూతనందించి, పోలీసు ఉద్యోగాల సాధనలో సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు పట్టుదలతో శ్రమించి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ



ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీస్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్డీఓ రాజన్న, మున్సిపాల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో రూ.4.95 కోట్ల అభివృద్ధి పనులపై అధికారుల సమీక్ష!

క్షేత్రస్థాయిలో పరిశీలించిన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన - రోడ్లు, వరద నీటి కాలువలు, ఫుట్‌పాత్‌ల నిర్మాణ పనులపై ఆరా

అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన ఉన్నతాధికారులు - కాలనీల సమస్యలు, మౌలిక వసతుల అవసరాలపై ప్రజలతో చర్చ



అమీన్‌పూర్, అక్టోబర్ 12 (మీడియా టుడే):

అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధి కారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.4.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఏడు అభివృద్ధి పనులను సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి.సృజన సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎస్ఎల్‌పీ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, అమీన్‌పూర్ సర్కిల్-47 డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌తో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్లు, వరద నీటి కాలువలు, ఫుట్‌పాత్‌లు, సెంట్రల్ మీడియన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి వాటి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామచంద్రాపురం 268వ వార్డు పరిధిలోని కాకతీయనగర్‌లో రూ.27 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన మహిళా భవన్ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బీరంగూడ 270వ వార్డు పరిధిలోని బీహెచ్ఈఎల్ మెట్రో ప్రాంతంలో రూ.45 లక్షలతో చేపట్టిన వరద నీటి కాలువ నిర్మాణ పనులతో పాటు రూ.కోటి అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అమీన్‌పూర్ 271వ వార్డు పరిధిలోని నరేంద్ర కాలనీ నుంచి దుర్గా ప్రావిన్స్, సాయిరాం ఎన్‌క్లేవ్ వరకు రూ.97 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వరద నీటి కాలువ నిర్మాణ పనులను సమీక్షించారు. అదేవిధంగా సన్‌వే ఓపస్ నుంచి చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీ రోడ్డు వరకు రూ.99 లక్షలతో చేపట్టిన ఫుట్‌పాత్ నిర్మాణం, రూ.82 లక్షలతో చేపట్టిన సెంట్రల్ మీడియన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అమీన్‌పూర్‌లోని శ్రీవాణినగర్ కాలనీలో రూ.45 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సైతం పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులతో కమిషనర్ సృజన మాట్లాడారు. కాలనీల్లో రహదారుల పరిస్థితి, వర్షపు నీటి పారుదల, పాదచారుల సౌకర్యాలు, ఇతర మౌలిక వసతుల అవసరాలపై ఆరా తీశారు. విస్తరిస్తున్న కాలనీల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చేపట్టిన వరద నీటి కాలువలు, ప్రజల రాకపోకలకు అవసరమైన సీసీ రోడ్లు, ఫుట్‌పాత్‌ల నిర్మాణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు ప్రస్తావించిన సమస్యలు, ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అవసరాలపై చర్చించారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫోక్ సాంగ్ ప్రోమో విడుదల చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి)



తెలంగాణ ప్రైవేట్ ఫోక్ సాంగ్ ఆల్బమ్ “నా రంగరాజు బంగారు బావ” ప్రోమోను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విడుదల చేశారు. ఆల్బమ్ నిర్మాతలు శ్రీనివాస్ మహారాజ్, రేవంత్ మహారాజ్‌ల ఆహ్వానం మేరకు ఆయన ప్రోమోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ యువత తమలోని ప్రతిభను గుర్తించి సంగీతం, సినిమా, డిజిటల్ మీడియా రంగాల్లో రాణించాలని సూచించారు. కళాకారులను ప్రోత్సహించడం ద్వారా వారి ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ పాటను విగ్నేష్ ఫోక్ సాంగ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రేక్షకులు పాటను వీక్షించి, లైక్ చేసి, ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని కోరారు.అనంతరం ఆల్బమ్ నిర్మాతలు శ్రీనివాస్ మహారాజ్, రేవంత్ మహారాజ్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు నిర్వహించిన వెంకట్ నర్సింహారెడ్డి- అరుణ దంపతులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు12/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక మెయిన్ రోడ్డు ఆవరణలో దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద ఆదివారం దుర్గామాత విగ్రహ దాతధర్మ వెంకట్ నరసింహారెడ్డి – అరుణ దంపతులు మొదటి రోజు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సందీప్ రెడ్డి, దుర్గామాత కమిటీ అధ్యక్షులు బొంకూరి మల్లయ్య, సభ్యులు అబ్బ గోని సుధాకర్, మిట్టపల్లి పాండు, ఎర్ర బాలరాజు, పార్వతి లింగమూర్తి, నలవాల మహేష్, చాడ ప్రశాంత్ రెడ్డి, జూకంటి శ్రీనివాస్, మడిపల్లి రమేష్, నీల మునిరాజ్, కోలా క్రాంతి కుమార్, కొంగరి వెంకటేష్, శ్రీరాముల కరుణాకర్, కూరపాటి సంపత్, చిరబోయిన అరవింద్, మామిడాల సురేష్, మడిపల్లి సురేష్, పొన్నబోయిన రవి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కార్యాలయం సందర్శించిన అడిషనల్ కలెక్టర్(ఎల్ బీ)భాస్కర్ రావు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు12/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజు జిల్లా అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ)భాస్కర్ రావు మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 12



పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అది కేవలం కేవలం ప్రభుత్వం చేసే పని అని భావించరాదని అంబర్‌పేట సర్పంచ్ గంగాధర్ అన్నారు. దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల శోభాయాత్రలో డిస్కో పేపర్లు సల్లుతూ నృత్యాలు చేయడం మన సంస్కృతి కాదని శోభాయాత్రలో దేవతలపై పూలు చల్లడం మంగళహారతులు ఇవ్వడం మంగళ వాద్యాలతో ఎదుర్కోవడం సాంప్రదాయమని దానికి భిన్నంగా ప్లాస్టిక్ చిత్తు (డిస్కో పేపర్ కటింగ్స్) కాగితాలను డిజె సౌండ్ కు అనుగుణంగా నృత్యాలు చేస్తూ శోభాయాత్రలో వాటిని వినియోగించడం సరైనది కాదని అన్నారు. శోభాయాత్ర అనంతరం ఈ డిస్కో పేపర్లను తొలగించడం పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బందిగా మారుతుందని అంతేకాకుండా పర్యావరణానికి సైతం నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా అన్నదానం జరిగేటప్పుడు ప్లాస్టిక్ ప్లేట్లు వాడుతున్నారని అది మన ఆరోగ్యానికి హానికరమని తమ గ్రామంలో ప్లాస్టిక్ పై నిషేధం విధించినామని ప్రజలు అవగాహన చేసుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

గద్వాల జిల్లాలో చెన్నై షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 12)



గద్వాల జిల్లా కేంద్రంలో హిమాలయ హోటల్ సమీపంలో చెన్నై షాపింగ్ మాల్ ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు.చెన్నై షాపింగ్ మాల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించరు ఎమ్మెల్యేకి చెన్నై షాపింగ్ మాల్ మేనేజ్మెంట్ నిర్వాహకులు శాలువా కప్పి జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో సరికొత్త షాపింగ్ మాల్ను ఏర్పాటు చేయడం చెన్నై షాపింగ్ మాల్ 40వ బ్రాంచ్ గద్వాలలో ప్రారంభించడం సంతోషమని అని అన్నారు గద్వాల ప్రాంతంలోని ప్రజలు హైదరాబాదు కర్నూలు ప్రవేశాలకు వెళ్లే అవసరం లేకుండా గద్వాలలోనే చెన్నై షాపింగ్ మాల్ ఓపెన్ కావడంతో అన్ని రకాల వస్తువులు బట్టలు నాణ్యతమైన సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇలాంటి షాపింగ్ వాళ్లు గద్వాల నియోజకవర్గంలో భవిష్యత్తులో మరెన్నో రావాలి అని అన్నారు గద్వాల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ని నో ప్రభావం వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్.

హుజూర్ నగర్, అక్టోబర్ 12. మీడియా టుడే :



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వర్ష బావ పరిస్థితుల వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓ కి మెమోరాండం ఇవ్వటం జరిగింది. వర్ష బావ పరిస్థితుల వలన రైతాంగం పంటలు వేయకపోవడం, కొంతమంది రైతాంగం పంట వేసినప్పటికీ పంటలు ఎండిపోవడం, పంటలు పండిన దిగుబడి రాకపోవడం వలన రైతుల పెట్టిన పెట్టుబడి రాకపోవటం మొత్తం రైతాంగం నష్టాల పాలు అయినారని, తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చింతలపాలెం మండలంలోని శివగంగా లిఫ్ట్ ని రిపేర్ చేసి తక్షణమే నీటి విడుదల చేసి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరి పంటకు 30,000, మిర్చి పత్తి పంటలకు 50,000 నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు, సాగర్ ఆయకట్టు ప్రాంతంలో పొట్ట దశకు వచ్చిన పంటను సాగునీరు ఇచ్చి పంటలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర మల్లేశ్వరి, ఎ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఎలా రమేష్, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు జక్కుల రమేష్, మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి సుందరి పద్మ, ఎ ఐ టి యు సి గౌరవ అధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల రమణ, తదితరులు పాల్గొన్నారు.

,ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి: అదనపు కలెక్టర్లు



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 12.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు పాండు, సంగీత అధికారులను ఆదేశించారు.సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.డివిజన్ల వారీగా సంగారెడ్డి నుంచి 15, నారాయణఖేడ్ నుంచి 2, జహీరాబాద్ నుంచి 2 అర్జీలు అందగా, కలెక్టరేట్‌లో 50 అర్జీలు స్వీకరించారు. అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి అర్జీలు అందలేదు. ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలని అదనపు కలెక్టర్లు సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి, హౌసింగ్ పీడీ చలపతిరావు, అదనపు డీఆర్డీఓ బాలరాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అడ్వకేట్ ఆర్. గౌతమి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈ ఎస్.కె. పాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లేబర్ కార్డుదారులు ఉచిత ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ఫ్లెబోటమిస్ట్ అపర్ణ



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి

అక్టోబర్ 12(మీడియా టుడే న్యూస్)

లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, ఫ్లెబోటమిస్ట్ అపర్ణ సూచించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ ఉచిత ఆరోగ్య పరీక్షల్లో భాగంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.లేబర్ కార్డు ఉన్న కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.

న్యూ ఢిల్లీ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 12

ఓట్ల చోరీ విషయంలో ఉద్యమం చేయడానికి ఇప్పుడు దేశమంతా ఢిల్లీకి కదలివచ్చింది.ప్రధానంగా యువత మోడీ, ఎన్నికల కమిషన్ చేస్తున్న ఓట్ల అక్రమాలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.ఓట్ల చోరీతోనే దేశంలో గెలవాలని బీజేపీ చూస్తోంది. అందుకు ఎన్నికల కమిషన్ బీజేపీకి మద్దతు ఇస్తుంది.ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, ఏఐసీసీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.సుప్రీంకోర్టు మా వాదనలు వినాలి,ం.అ.తీ అక్రమాలు జరిగాయని అనేక ఆధారాలు ఉన్నాయి.కేంద్ర ఎన్నికల కమిషనర్ ను రాజీనామా చేయించాలి. లేదా కేంద్ర ప్రభుత్వం భర్తరఫ్ చేయాలి.అప్పటి వరకు మా పోరాటం కొనసాగుతుంది..

జ్ఞాన ప్రచారంలో ప్రబోధ సేవా సమితి

నర్సంపేట అక్టోబర్ 12(మీడియాటుడే న్యూస్)



ప్రబోధ సేవా సమితి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక జ్ఞాన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి బోధనలు, భగవద్గీతలోని జ్ఞాన సందేశాలను ప్రజలకు చేరువ చేసే ఉద్దేశంతో నర్సంపేట, వరంగల్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించినట్లు సమితి ప్రతినిధులు తెలిపారు.మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ప్రచార కార్యక్రమంలో నాలుగు గ్రామాల్లో జ్ఞాన ప్రచారం నిర్వహించారు. భగవద్గీతకు సంబంధించిన రెండు గ్రంథాలు, ఒక రత్నవాక్య గ్రంథం, ఒక జ్ఞాన వాక్య గ్రంథంతో పాటు మొత్తం 60 గ్రంథాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లారు. కార్యక్రమంలో తొమ్మిది మంది సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు.ఆధ్యాత్మిక జ్ఞానం, సద్భావన, మానవతా విలువలను ప్రజల్లో పెంపొందించేందుకు ఇటువంటి జ్ఞాన ప్రచార కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు ప్రబోధ సేవా సమితి వరంగల్ శాఖ ప్రతినిధులు పేర్కొన్నారు.

జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

467 సీసీటీవీ కెమెరాలతో పటిష్ట నిఘా.. ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 12 (మీడియా టుడే):

జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్టం చేసేందుకు చుంచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం ప్రారంభించారు.జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లు, కమ్యూనిటీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మొత్తం 467 సీసీటీవీ కెమెరాలను ఈ కేంద్రానికి అనుసంధానించారు. వీటి ద్వారా అనుమానాస్పద కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించడం, నేరాలను గుర్తించడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించడం సులభతరం కానుంది.ప్రజల భద్రత కోసం అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆడపడుచుల తమ బతుకు నిచ్చే అమ్మవారిని కొలిచే బతుకమ్మ పండుగ

తెలంగాణ ఆడపడుచుల గొప్ప పండుగ



యాదాద్రి భువనగిరి జిల్లా

మీడియా టుడే,అక్టోబర్ 12: రామన్నపేట,ప్రతినిధి

బతుకమ్మ అంటే బతుకు అమ్మ అని అర్థం తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఈ పండుగ ఆడపడుచుల తమ బ్రతుకుని ఇచ్చే అమ్మవారిని కొలిచే పండుగ దసరా 9 రోజుల ముందు నుండి జరుపుకుంటారు భాద్రపద అమావాస్య (పెద్దల అమావాస్య) నుండి దుర్గాష్టమి వరకు 9 రోజులు9 రోజుల పేర్లు ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నాన బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ,అలిగిన



బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్న ముద్దల బతుకమ్మ,9 సద్దుల బతుకమ్మ. (చివరి రోజు–అతి పెద్ద బతుకమ్మ పండుగ)తంగేడు, గునుగు,బంతి, చేమంతి,గుమ్మడి పూలతో కోన్ ఆకారంతో అందంగా బతుకమ్మను పేరుస్తారు. సాయంత్రం అందరూ ఆడవాళ్లు ఒకచోట చేరి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో... ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాము ఆయే చందమామ... రెండేసి పువ్వేసి చందమామ రెండు జాములాయే చందమామ.. ఒక్కేసి పువ్వేసి తో స్టార్ట్ అయ్యి... అందరి బతుకమ్మలు ఒక దగ్గర సమకూర్చి లక్షల పువ్వులతో లక్షణంగా ఆనందోత్సాహాలతో సంతోషంగా ఆనందంగా ఉత్సాహంగా పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆట ఆడుతూ ఆడపడుచుల ఐక్యత ప్రతీక తెలంగాణ అధికారిక పండుగ బతుకమ్మ పండుగ.సోమవారం రోజు ముద్దపప్పు బతకమ్మ 3వ రోజు బతుకమ్మ పండుగలో 3వ రోజున ముద్దపప్పు బతుకమ్మ అంటారు సోమవారం 3వ రోజు ప్రత్యేకత నైవేద్యం:– ఈరోజు అమ్మవారికి ముద్దపప్పు బియ్యం పాలు బెల్లం తో చేసిన నైవేద్యాన్ని పెడతారు ఇది చాలా బలమైన ఆరోగ్యకరమైన నైవేద్యం అర్థం ఏమిటి:– ముద్దపప్పు అంటే నువ్వులు,పెసలు,పప్పు, బియ్యంతో చేసిన ముద్ద ఇది మన పూర్వీకులు పండించిన పంటలకు కృతజ్ఞతగా పెట్టే నైవేద్యం పిల్లలకు బలాన్ని ఆరోగ్యాన్ని ఇవ్వాలని అమ్మవారిని కోరుకుంటారు.పూలు:– ఈరోజు బతుకమ్మను తంగేడు, గునుగు,బంతి, చేమంతి పూలతో పాటు ప్రత్యేకంగా గుమ్మడి పూలతో అలంకరిస్తారు.ఆట పాట:– ఆడవాళ్లు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ముద్దపప్పు బతుకమ్మ ఉయ్యాలో... మురిపాల బతుకమ్మ ఉయ్యాలో...అని పాటలు పాడుతూ ఆనందంగా ఆడుతారు. ఆచారం:– ఈరోజు బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేసిన తర్వాత ముద్దపప్పు ప్రసాదాన్ని అందరికీ పంచుతారు ఇది ఐక్యతకు ఆరోగ్యానికి ప్రతీక...ఈరోజు తల్లిదండ్రులు తమ పిల్లలా ఆరోగ్యంగా బలంగా ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో అందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో...చల్లంగా ఉండాలని కోరుకుంటూ మీ..కె.వి. సుధాకర్ రాజు జర్నలిస్ట్,మీడియా టుడే, రామన్నపేట,యాదాద్రి జిల్లా.

15వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

సూర్యాపేట, అక్టోబర్ 12. మీడియా టుడే :

పట్టణంలోని 15వ వార్డులో కౌన్సిలర్ శ్రీమతి పిల్లల భవాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో, మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ పోతు భాస్కర్, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డీసీసీ అధ్యక్షులు శ్రీ గుడిపాటి నర్సయ్య, మాజీ డీసీసీ అధ్యక్షులు శ్రీ చెవిటి వెంకన్న యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ గట్టు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ, ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా

పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి

మీడియా టుడే అక్టోబర్ 12:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి,పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 67 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణిని ఆశ్రయిస్తున్నందున, వారి అర్జీల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశామని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా, అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా వారంలోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అర్జీలపై తీసుకున్న చర్యలు, పరిష్కార పురోగతికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీకి అత్యంతప్రాధాన్య తనివ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి -- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 12:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట: అకాల వర్షాలు తగ్గిపోవడం, వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, రామన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక నిధులు కేటాయించాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహుదూర్‌కు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో వరి,పత్తి తదితర పంటలు సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్రంగా నష్టపోయారని అన్నారు.పంటల సాగు కోసం పెట్టుబడులు పెట్టి, ఆశించిన దిగుబడులు రాక రైతులు అప్పుల పాలై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, రామన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే తీసుకున్న పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని,ఎలాంటి కొర్రీలు పెట్టకుండా అర్హులైన రైతులందరికీ కొత్త పంట రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయిని ఆనంద్,గన్నేబోయిన



విజయభాస్కర్,మండల నాయకులు గొరిగే సోములు,ఎండీ రషీద్, వేముల సైదులు, మునికుంట్ల లెనిన్, గంటెపాక శివ కుమార్, మేడి ముకుంద,శానగొండ రాము,పుట్టల ఉదయ్ కుమార్,అవనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావ ఉపశమానికి ఆరుతడి పంటలు మేలు చేస్తాయి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



నిర్మల్ జిల్లా: (మీడియా టుడే)అక్టోబర్ 12, 2026

ఆరుతడి పంటల సాగుతో ఎల్ నినో ప్రభావానికి ఉపశమనం లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ఇతర ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణులతో కలిసి అన్ని రైతు వేదికల ద్వారా కలెక్టర్లు, అధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం దేశవ్యాప్తంగా తీవ్రంగా ఉందని, రైతులంతా తక్కువ నీటితో, స్వల్ప కాలంలో పండే పంటలను మాత్రమే సాగు చేయాలని అన్నారు. వర్ష భావ పరిస్థితుల వల్ల రైతులు సాగు చేసిన పంటలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని, దిగుబడులు పూర్తిగా తగ్గాయని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రైతులు నూనె గింజలు, పప్పు దినుసులు సాగు చేయాలని సూచించారు. నూనె గింజల్లో వేరుశనగ, పొద్దుతిరుగుడు, కుసుమలు, నువ్వుల పంటలతో పాటు, పప్పు దినుసుల్లో పెసర్లు, మినుములు, శనగలు, కందుల రకాలు సాగు చేయాలని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు కూడా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఇటువంటి పంటలను పండిస్తే భూసారం కూడా పెరుగుతుందని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు అందరూ కలిసికట్టుగా ఎల్ నినో ముప్పును ఎదుర్కోవాలని చెప్పారు. జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ వివిజి రామ్ జీ పథకం కింద పని పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. విద్యుత్ వినియోగం కూడా గత ఏడాదితో పోలిస్తే పెద్ద ఎత్తున పెరిగిందన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని అన్నారు. తదనుగుణంగా రైతులు, అధికారుల సూచనల మేరకు తమ పంట సాగు ప్రణాళికలు చేసుకోవాలన్నారు. అధికారులంతా రైతులను కలుస్తూ వాతావరణ పరిస్థితులు, పంట సాగు వివరాలు వెల్లడించి, ఆరుతడి పంటల సాగువైపు వారిని ప్రోత్సహించాలన్నారు. వాస్తవ పరిస్థితులని వారికి వివరించాలని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ రైతు వేదిక నుంచి ఈ రైతునేస్తం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వల్ప కాలంలో, తక్కువ తడులతో పండే పంటలు పండించేందుకు ముందుకు రావాలన్నారు. పప్పు దినుసులు, నూనె గింజల పంటలు పండించడం వల్ల రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోకుండా ఉంటారని పేర్కొన్నారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ వివిజి రామ్ జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు అధికారుల సేవలు వినియోగించుకోవాలని వివరించారు. ఎక్కువ నీరు అవసరమయ్యే వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు పండించాలని తెలిపారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో రైతులు అధికారుల సూచనలు పాటిస్తే మేలు కలుగుతుందని వివరించారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో ఉద్యానవన పంటల అధికారి రమణ, డిఆర్డిఓ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపిడిఓ సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు భీమ్ రెడ్డి, షిండే ఆనంద్ రావు పటేల్, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ సివిల్ విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన

కోదాడ, అక్టోబర్ 12 (మీడియా టుడే)–:



కోదాడ మండలం గుడిబండ గ్రామం లో 1976 లో సీత రామాంజనేయ స్వామి దేవాలయం నిర్మించారు. దేవాలయ పునాది కన్నా రహదారి ఎత్తు అధికంగా ఉండటంతో 60 జాకీలసహాయం తో ఏకంగా ఐదు అడుగుల ఎత్తు పెంచే నైపుణ్యాన్ని ఒక్క అడుగు పైకి ఎత్తి దాని కింద కాంక్రీట్ పరిచే విధానాన్ని విద్యార్థినులు ప్రత్యక్షంగా పరిశీలించారు సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి లక్ష్మణ్, సైదిరెడ్డి, జ్యోతి, నాగలక్ష్మి సందర్శించారు.

చెరువులను వెంటనే శుభ్రం చేయాలి

డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నేతలు

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నాగారం
అక్టోబర్ 12




నాగారం డివిజన్ పరిధిలోని అన్నారాయణ చెరువు మరియు దాయరకుంట చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించి, చెరువులను శుభ్రం చేయాలని కోరుతూ ఘట్కేసర్ సర్కిల్ ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస రెడ్డి , మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట రెడ్డి వినతి పత్రం అందజేశారు.చెరువుల్లో గుర్రపుడెక్క తొలగించినప్పటికీ మళ్లీ విపరీతంగా పెరగడంతో దోమల బెడద పెరిగి, పరిసర కాలనీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. చెరువులను పూర్తిస్థాయిలో శుభ్రం చేసి, భవిష్యత్తులో గుర్రపుడెక్క మళ్లీ పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యపై డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించి, వెంటనే కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి రెండు రోజుల్లో అన్నారాయణ చెరువు, దాయరకుంట చెరువులను పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుమిత్ర సురేష్, మాజీ వార్డు మెంబర్ సత్యం సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, షేక్ గౌస్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదలను ప్రభుత్వం గుర్తించాలి

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని నిరుపేద కుటుంబం విజ్ఞప్తి

వారసత్వంగా వచ్చిన ఇల్లు కూలిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు.. ఇతరుల ఇంట్లో నివాసం

చిలుకూరు,అక్టోబర్12 మీడియా టుడే



మండలంలోని దూదియాతండా గ్రామానికి చెందిన బాణోతు శ్రీను తండ్రి లచ్చు అనే నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. తాను వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నానని, తనకు ఎలాంటి సొంత ఆస్తులు లేవని పేర్కొన్నారు. తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఇల్లు, స్థలం భారీ వర్షాల కారణంగా 2016లో దెబ్బతిన్నాయని తెలిపారు. అప్పటి నుంచి సొంతంగా ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేక ఇతరుల ఇంట్లో నివసిస్తున్నట్లు వివరించారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్నానని, తొలుత అధికారులు తన పేరును నమోదు చేసినప్పటికీ, అనంతరం జాబితా నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం లభించలేదని తెలిపారు.తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని,నివాస సమస్యను పరిగణనలోకి తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తన పేరును చేర్చి ఇల్లు మంజూరు చేయాలని మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో ధృవకుమార్,ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావును శ్రీను విజ్ఞప్తి చేశారు.

భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూ సమస్యపై బండి రమేష్ పరిశీలన

కూకట్ పల్లి, అక్టోబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి)




కూకట్ పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 1007లో ఉన్న భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూమికి సంబంధించిన సమస్యను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులతో మాట్లాడి భూ సమస్యకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. స్థానిక పరిస్థితులను సమీక్షించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి అవసరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని బండి రమేష్ తెలిపారు. స్థానికులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

సుమిత్ర నగర్ కనకదుర్గ ఆలయ నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక

అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నూతన కమిటీ ఏర్పాటు

ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలే ప్రధాన లక్ష్యం



కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రజాలక్ష్యం ప్రతినిధి):

కూకట్‌పల్లి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్‌లో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ, నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవ్ రెడ్డి, ఆలయ ఈఓ శ్రీనివాస్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నిక జరిగింది.నూతన ఉత్సవ కమిటీ సభ్యులుగా నాయినేని శ్రీలత చంద్రకాంత్ రావు, కాసర్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఆకుల రమాదేవి, జానకి, సాయి, మన్నె వేణు, సామ్రాజు, అనురాధలను నియమించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, అమ్మవారి పూజా కార్యక్రమాలు, పండుగలు, వార్షిక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడమే నూతన కమిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ఉత్సవ కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ఆలయంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని

జిల్లా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా భూపాలపల్లి అభివృద్ధిని

గుర్తుచేసుకుంటూ కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన గండ్ర

జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం"



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే అక్టోబర్ 12:

భూపాలపల్లి జిల్లా ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మూడవ రోజు జిల్లా కోర్టు నందు అడ్వకెట్స్ ను మరియు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) అదే విదంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులను, అనంతరం మెడికల్ కాలేజీ నందు మెడికల్ కాలేజీ స్టాఫ్ మరియు విద్యార్థులను మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.ఈ సందర్భంగా జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ తరుపున కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేసీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూజయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జిల్లా ఏర్పాటు చేసి, జిల్లా అభివృద్ధికి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ వారికీ కృతజ్ఞతలు తెలిపారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడటం ఈ ప్రాంత చరిత్రలో కీలక మైలురాయి అని పేర్కొన్నారు. ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉన్న భూపాలపల్లిని జిల్లా కేంద్రంగా మార్చడం ద్వారా పరిపాలనా సౌకర్యాలు ప్రజలకు చేరువయ్యాయని తెలిపారు.జిల్లా ఏర్పాటుతో ఒక్క కలెక్టర్,ఒక్క ఐపీఎస్, జిల్లా జడ్జి,అధికారులు స్థానికంగానే అందుబాటులో ఉండటంతో పాటు, సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం నిర్మాణం వల్ల వివిధ ప్రభుత్వ కార్యాలయాల సేవలు ఒకే ప్రాంగణంలోఅందుతున్నాయని వివరించారు. గతంలో ఇతర ప్రభుత్వ కార్యాలయాల కోసం సూదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుతున్నాయని పేర్కొన్నారు.భూపాలపల్లిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు, ఆసుపత్రి నిర్మాణం, విద్యా సదుపాయాల అభివృద్ధి ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో స్థానికంగా న్యాయవాదులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని, గతంలో కోర్టు పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు.భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి పునాది వేసిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా భూపాలపల్లి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా, ప్రస్తుత ప్రభుత్వం గత మూడేళ్లలో అభివృద్ధి విషయంలో ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని, ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వడం కంటే ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలనిజి సూచించారు. మిగిలిన కాలంలోనైనా భూపాలపల్లి జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగు పరచాలని కోరారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, భూపాలపల్లి జిల్లా మరింత ప్రగతి సాధించేలా పాలకులు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కోలూర్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- ఆటపాటలతో బతుకమ్మను సాగనంపిన ఆడపడుచులు

తానూరు, (న్యూస్ టుడే):

తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలు తానూరు మండలంలోని కోలూర్ గ్రామంలో అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగాయి. గ్రామంలోని మహిళలు, యువతులు, ఆడపడుచులు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.పూల శోభతో అలంకరణ:గ్రామంలోని ప్రతి ఇంటా మహిళలు తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రంగురంగుల ప్రకృతి సిద్ధమైన పూలను సేకరించి, బతుకమ్మలను ఎంతో అందంగా, కళాత్మకంగా తీర్చిదిద్దారు. సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబై గ్రామ వీధుల్లో బతుకమ్మలతో మహిళలు సందడి చేశారు.ఆటపాటలతో హోరెత్తిన గ్రామం:గ్రామ ప్రధాన వీధులు మరియు కూడళ్లలో బతుకమ్మల చుట్టూ చేరిన ఆడపడుచులు, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడారు. "ఉయ్యాలో.. బతుకమ్మ ఉయ్యాలో" అంటూ వారు పడిన జానపద పాటలతో కలూరు గ్రామం మార్మోగింది.ఘనంగా నిమజ్జనోత్సవం (సాగనంపు):తొమ్మిది రోజుల పాటు సాగిన పూల పండుగ వేడుకల ముగింపు సందర్భంగా, మహిళలందరూ కలిసి బతుకమ్మలను ఊరేగింపుగా సమీపంలోని జలవనరుల వద్దకు తీసుకెళ్లారు. గౌరమ్మను పూలతో పూజించి, మళ్లీ రావాలంటూ కన్నీటిపర్యంతమవుతూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను నీటిలో



నిమజ్జనం చేసి సాగనంపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ప్రజావాణిలో ఎంపీడీవో శారదా దేవికి చిరు వ్యాపారులు వినతిపత్రం అందజేత

దశబ్ద కాలంగా రోడ్డు పక్కనే వ్యాపారంతో జీవనం -తగు వసతులు కల్పించి ఆదుకోవాలి



మీడియా టుడే ఎర్రుపాలెం:


ఎన్నో ఏళ్లగా చిరు వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నా తరుణంలో అర్ధాంతరంగా అక్కడి నుంచిఖాళీ చేయటంతో మా బతుకులు రోడ్లు పడ్డాయని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో వినతలతో కూడిన వినతి పత్రం సిపిఎం పార్టీ నాయకుల సమక్షంలో ఎంపీడీవో శారదా దేవికి అందజేశారు .సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఎర్రుపాలెం రింగ్ సెంటర్ రోడ్డు పక్కన పండ్లు, పూల కోట్లు,టీ కొట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కూరగాయలు,తోపుడు బండ్లపై పలు రకాల వ్యాపారాలు చేస్తూన్న కార్మికుల జీవనం చిన్నాభిన్నమవుతుందని వారికి తగు ఏర్పాట్లు చేసి ఆదుకోవాలని కోరారు, రోడ్లు పనులు విస్తరించటం ప్రజా రవాణా సౌకర్యాలు కల్పించడం దానికి మా పార్టీ వ్యతిరేకం కాదని అందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ పక్రియలోభాగంగా వారికి ప్రభుత్వం చట్ట ప్రకారంగా వ్యాపారస్తులను గుర్తించి, గుర్తింపు కార్డులు సర్టిఫికెట్స్ అందించాలని తగు స్థలం కేటాయించి షట్టర్లు తో కూడిన గదులునిర్మించి కార్మికుల జీవనభృతికి మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దూదిగం బసవయ్య, షేక్ నాగుల మీర,గామాస్ జోగయ్య, నాగులవంచ వెంకట రామయ్య, చిరు వ్యాపారస్తులు,వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు

మహేశ్వరం గ్రామ ముస్లిం కమిటీ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దు

తహసీల్దార్, మండల పంచాయతీ అధికారికి ముస్లిం కమిటీ వినతి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 12:

మహేశ్వరం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 336/1లో ముస్లిం కమిటీకి సంబంధించిన స్థలంలో ఇతరులు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మహేశ్వరం గ్రామ ముస్లిం కమిటీ సభ్యులు సోమవారం మండల తహసీల్దార్ చిన్న అప్పలనాయుడు, మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డికి దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా ముస్లిం కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. మహేశ్వరం గ్రామంలోని సర్వే నంబర్ 336/1లో 32 గుంటల భూమిని ముస్లిం కమిటీ కొనుగోలు చేసిందని తెలిపారు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్ నంబర్ 967/1987, తేదీ 28-04-1987న ఇబ్రహింపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయినట్లు పేర్కొన్నారు.గతంలో గ్రామ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఈ స్థలంలో మత పెద్దలు వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారని వివరించారు. అయితే, కమిటీ తరఫున ఎలాంటి రాతపూర్వక అనుమతి ఇవ్వలేదని, ఈ స్థలంపై కమిటీ హక్కులకు భంగం కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ముస్లిం కమిటీకి సంబంధించిన స్థలంలో గ్రామ పంచాయతీ లేదా ఇతర వ్యక్తులు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఆదిల్ అలీ, మాజీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్, ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జావిద్, షేక్ అస్లాం బావజీర్, కార్యదర్శులు మహమ్మద్ అబ్దుల్ ఖలీక్, మహమ్మద్ అస్గర్ పాషా, సహాయ కార్యదర్శులు మహమ్మద్ మోయిన్ ఖాన్, మహమ్మద్ ఇర్షాద్, మహేశ్వరం



ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మోసిన్ ఖాన్, గ్రామ పెద్దలు సయ్యద్ ఉస్మాన్ అలీ, మహమ్మద్ అబ్దుల్లా, యువకులు షేక్ అలీ, షేక్ కలీం, షేక్ నయుం, సయ్యద్ జావిద్ అలీ, మహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ అబ్దుల్ ముజస్సిర్, మహమ్మద్ అబ్దుల్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

జానకినగర్‌కు విద్యుత్ సరఫరా సమయం పెంచాలి

ఏడు గంటల కరెంటుతో సాగునీటికి ఇబ్బందులు.. మరో ఐదు గంటలు పెంచాలని రైతుల విజ్ఞప్తి

జనరేటర్‌తో పంటలకు నీరు పెడుతున్న కౌలు రైతు అల్లి విరబాబు

చిలుకూరు, అక్టోబర్ 12 మీడియా టుడే



చిలుకూరు మండలం కేంద్రంలో జానకినగర్ పీడర్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సరఫరా సమయాన్ని పెంచాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం రోజుకు కేవలం ఏడు గంటలపాటు మాత్రమే విద్యుత్ అందుతుండటంతో పంటలకు సకాలంలో నీరు అందించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు కనీసం 12 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.విద్యుత్ సరఫరా పరిమితంగా ఉండటంతో కొందరు రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోంది. చిలుకూరు గ్రామానికి చెందిన కౌలు రైతు అల్లి విరబాబు వ్యవసాయ భూమికి నీరు అందిం చేందుకు జనరేటర్‌ను వినియోగి స్తున్నారు. విద్యుత్ అందుబాటులో లేని సమయంలో జనరేటర్ సాయంతో మోటారును నడిపి పంటలకు సాగునీరు అందించాల్సి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు. దీంతో డీజిల్, జనరేటర్ అద్దె తదితర ఖర్చులు పెరిగి వ్యవసాయంపై అదనపు ఆర్థిక భారం పడుతోందని చెబుతున్నారు.సాగునీటికి అదనపు ఖర్చులు:వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా అందుబాటులో లేకపోవడంతో జనరేటర్లపై ఆధారపడాల్సి వస్తోందని రైతులు తెలిపారు. ఇప్పటికే సాగు ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు జనరేటర్ల వినియోగం మరింత భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా సమయం పెరిగితే జనరేటర్లపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని అభిప్రాయపడుతున్నారు.

ఏఈ స్పందించి చర్యలు తీసుకోవాలి

చిలుకూరు ప్రాంతంలోని వ్యవసాయ విద్యుత్ సరఫరా సమస్యను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం అందుతున్న ఏడు గంటల సరఫరాకు అదనంగా మరో ఐదు గంటలు పెంచి, రోజుకు కనీసం 12 గంటలపాటు విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈకి విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.


ప్రజావాణికి 138 దరఖాస్తులు

పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 12 :

ప్రజావాణి కార్యక్రమానికి 138 దరఖాస్తులు వచ్చాయి. పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శాఖల వారీగా సమీక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడిఓసి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తంగా 138 దరఖాస్తులు ప్రజల నుండి అందగా వాటి పరిష్కారానికి వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. కార్యక్రమానంతరం జిల్లా కలెక్టర్ వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సమీక్షించారు. ముఖ్యంగా పోలీస్, పంచాయతీ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్, ఎలక్ట్రిసిటీ, కార్పొరేషన్ శాఖల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు



వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ కార్యాలయాలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. పెండింగ్ దరఖా స్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్ఓ స్వామి, ఆర్డీవో షర్మిల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

- బాధితులకు సకాలంలో న్యాయం అందించాలి: ఎస్పీ జి. జానకి షర్మిల



నిర్మల్ అక్టోబర్ 12 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను క్షుణ్ణంగా విన్న ఎస్పీ, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకొని బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు శాఖ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పోలీసు సేవలు అందిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించడమే లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

పంచర్ షాప్ యూనియన్ నూతన అధ్యక్షులుగా షేక్ అక్బర్

మిర్యాలగూడ, అక్టోబర్ 12 (మీడియా టుడే):



మిర్యాలగూడ పట్టణ పంచర్ షాప్ యూనియన్ నూతన అధ్యక్షులుగా షేక్ అక్బర్, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ జహంగీర్ లు ఏకగ్రీవ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర పంచర్ షాప్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సాయినాథ్ ఫంక్షన్ హాల్‌లో పట్టణ యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పట్టణ అధ్యక్షులుగా షేక్ అక్బర్, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ జహంగీర్, ఉపాధ్యక్షులుగా అశోక్, అబ్దుల్ రజాక్, ప్రసాద్, అబ్దుల్ గఫార్, కె.శ్రీరాములు, చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పగండ్ల రామారావు, ఉపాధ్యక్షులు మొహమ్మద్ యాకుబ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మహబూబ్, జిల్లా కమిటీ సభ్యులు, మిర్యాలగూడ పట్టణానికి చెందిన టైర్ పంచర్ షాప్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి

- ప్రజావాణి అర్జీలపై తక్షణ చర్యలకు సబ్ కలెక్టర్ ఆదేశం

భద్రాచలం,అక్టోబర్ 12 (మీడియా టుడే):



ప్రజా వాణిలో అందిన అర్జీలను పరిశీలించి, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వృద్ధులు సహా పలువురు నుంచి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ, భూ సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు, నిరుద్యోగుల సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించారు. ప్రతి ఫిర్యాదుపై అధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలపై ప్రజావాణిలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హతను బట్టి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఇది అవకాశం కల్పిస్తుందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం భద్రాచలం గ్రామంలో కొనసాగుతున్న ఎంజాయ్‌మెంట్ సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. భూ రికార్డుల్లో కచ్చితత్వం ఉండేలా సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సర్వేయర్ గౌతమి, ఆమె బృందాన్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ సుధీర్, డీఏఓ భగవాన్ రెడ్డి, భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాసరలో గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు చేయండి

- రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వినతి




బాసర అక్టోబర్ 12 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా బాసర రైల్వే స్టేషన్‌లో గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. ఈ మేరకు సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.బాసర రైల్వే స్టేషన్‌లో గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు చేస్తే రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు సరుకు రవాణాలో ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఇప్పటికే స్టేషన్‌లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ, అవసరమైన గూడ్స్ సైడింగ్‌తో పాటు సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ సదుపాయాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే వినతిపై జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనపై సంబంధిత అధికారుల నుంచి నివేదిక తెప్పించి, సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాసరలో గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో సరుకు రవాణా సులభతరమై, రైతులు, వ్యాపారులకు ఆర్థికంగా మేలు చేకూరే అవకాశం ఉంది.

శిల్పారామం లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 12:



శిల్పారామం మాదాపూర్ లో బతుకమ్మ పండుగ మూడవ రోజు పురస్కరించుకొని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటను సందర్శకులతోటి ఆడుకున్నారు. యంపీ థియేటర్ లో తాల్ తరంగ్ వారి కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. ఎన్ఎస్ఎల్ ప్రవీణ శిష్య బృందం “ఆద్య నవరూపిణి” కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అమ్మవారి నవరూపాలను వర్ణిస్తూ నృత్య రూపక ప్రదర్శనలో కళాకారులూ అమృత, సంజన, శాన్వి, శ్రేష్ఠ, సుష్మ, కళ్యాణి, చక్రికా, తన్విక, సౌమ్య, గ్రీష్మ, మానస మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రభుత్వంపై అసంతృప్తి వెళ్లగక్కి నిరసన తెలిపే ఏకైక ఆయుధం ఓటుహక్కు

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలు మూడేళ్ల కాంగ్రెస్ విధ్వంసకర పాలనకు చెంపపెట్టు సమాధానం కావాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలక ప్రక్రియ ఓటర్ నమోదు ప్రక్రియ-అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, అక్టోబర్ 12 (మీడియా టుడే)-:

వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రాధాన్యతను వివరించేందుకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో అనంతగిరి మండల నాయకులతో కలిసి ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుని గుర్తించి ఓటరు నమోదు చేయించే బాధ్యతను నాయకులు అందరూ సమన్వయంతో చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హత కలిగిన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని నాయకులకు సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించే విధంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి పట్టభద్రులకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. పార్టీ నాయకులు సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని, ప్రతి అర్హుడిని ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పట్టభద్రుల సమస్యలు, వారి హక్కులు, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి భాగస్వామ్యం వంటి అంశాలపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు.

ఆర్టీఐ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ములుగు జిల్లా బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్

జేడీ మల్లంపల్లి సమాచార హక్కు చట్టం-



అక్టోబర్ 12 (మీడియా టుడే)

2005పై ప్రజలకు అవగాహన కల్పించి,ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢ తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ కోరారు.ఈ మేరకు సోమవారం మల్లంపల్లి మండల ప్రజావాణి స్వీకరణ అధికారికి వినతిపత్రం అందజేశారు. మండల ంలోని గ్రామపం చాయతీలు ,ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని ఆయన కోరారు. ప్రజా సమాచార అధికారుల వివరాలు ,దరఖాస్తు చేసే విధానాన్ని కార్యాలయాల్లో అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, గ్రామపంచాయతీ నిధులు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు సులభంగా తెలుసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన సమాచారాన్ని వెల్లడించాలని, నిర్ణీత గడువులోగా దరఖాస్తులకు సమాధానాలు అందేలా పర్యవేక్షించాలని కోరారు.అలాగే సమాచారం అందని సందర్భాల్లో మొదటి అప్పీల్ చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని,ఈ అంశాలపై అధికారులు తీసుకున్న చర్యలను తెలియజేయాలని శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ పరామర్శ

చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 12

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,జెపిఆర్ ఫౌండేషన్ చైర్మన్,ప్రముఖ సామాజిక సేవకులు ముప్పిడి జయప్రకాష్ రెడ్డి తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఇంద్రారెడ్డి ఇటీవల మృతి చెందగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వారి కుమారులైన ముప్పిడి జయప్రకాష్ రెడ్డి,సత్యప్రకాష్ రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు.ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఇంద్రారెడ్డి మృతికి గల కారణాలను,కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రారెడ్డి ప్రధానోపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలిపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.గతంలో ముల్కనూర్ గ్రామాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న సమయంలో,గ్రామాభివృద్ధి కోసం ఇంద్రారెడ్డి అన్ని రకాలుగా ఎంతో సహకరించారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అలాంటి ఆదర్శవంతమైన మంచి మనిషి ఈరోజు మన మధ్య లేకపోవడం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ ముప్పిడి నరసింహారెడ్డి, నాయకులు పెసరి రాజేశం,భూస ఆయిలయ్య,ముప్పిడి రాజిరెడ్డి,నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పేద ఎస్సీ విద్యార్థుల కోసం మరో గురుకుల పాఠశాల ఏర్పాటు చేయండి



నిర్మల్ అక్టోబర్ 12 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

జిల్లాలోని పేద ఎస్సీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం మరో బాలుర గురుకుల పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 1992లో అప్పటి ముధోల్ నియోజకవర్గంలో నిర్మల్ జిల్లాకు సంబంధించి ఏకైక బాలుర గురుకుల పాఠశాలను ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయినప్పటికీ, సుమారు లక్షకు పైగా ఎస్సీ జనాభా కలిగిన నిర్మల్ జిల్లాలో మరో బాలుర గురుకుల పాఠశాల లేకపోవడం ఆందోళనకరమన్నారు.జిల్లాలో ఒకే బాలుర గురుకుల పాఠశాల ఉండటంతో టీజీ సెట్ ద్వారా ప్రవేశాలు పొందే ఎంతోమంది పేద ఎస్సీ విద్యార్థులకు సిర్పూర్, కాగజ్‌నగర్, మంచిర్యాల, బెల్లంపల్లి వంటి దూర ప్రాంతాల్లోని గురుకుల పాఠశాలల్లో సీట్లు లభిస్తున్నాయని తెలిపారు. దూరప్రాంతాల్లో చదువుకోవాల్సి రావడం, ప్రయాణం మరియు ఇతర ఇబ్బందుల కారణంగా పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల విద్యకు పంపేందుకు వెనుకడుగు వేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్మల్ జిల్లాకు మరో బాలుర గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని, తద్వారా పేద ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని బత్తుల రంజిత్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల రమేష్, జైల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

సబ్ కలెక్టర్ ఉమా హారతి పిలుపు

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచన



నారాయణఖేడ్, అక్టోబర్ 12:

రానున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల సమీపంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి సూచించారు. సోమవారం మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో జలసిరి పథకం కింద చేపడుతున్న పనులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యమివ్వాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీ-జీ రామ్ జీ పథకం ద్వారా రైతులకు, కూలీలకు ఉపయోగపడే పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన ఆమె, అర్హులైన కూలీలందరూ ఉపాధి పనులను వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామంలో కూలీలకు ప్రతిరోజూ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సహాయకులు శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిరసన.. పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 12:



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకమని, ఓటు హక్కు పవిత్రతను కాపాడటంతో పాటు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఎన్నికల సంఘంపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

నారాయణఖేడ్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

వలసలను నివారించి ఎన్నికల హామీలను అమలు చేయాలి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి



నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలు, తండాల్లో ప్రజలు ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి లభించకపోవడంతో కుటుంబాలను వదిలి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల అభివృద్ధిపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే యువతకు ఉద్యోగాలు లభించడంతో పాటు, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులకు కూడా ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పాలకులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలు, తండాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, ఉపాధి వంటి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే జీవనోపాధి పొందేలా ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, నియోజకవర్గ అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్ సోహెల్ రహీం తదితరులు పాల్గొన్నారు

రైతులకు కనీసం 20 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

బీజేవైఎం రాష్ట్ర నాయకులు అడ్వకేట్ చందులాల్ చౌహాన్ వినతి

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 12)



వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే పంట నష్టాలను ఎదుర్కొంటున్న రైతులకు వ్యవసాయ విద్యుత్ కోతలు మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొంటూ, రైతులకు రోజుకు కనీసం 20 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ సోమవారం అచ్చంపేట మండల ప్రజావాణిలో చందులాల్ చౌహాన్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు బోర్లు, వ్యవసాయ మోటార్లపై ఆధారపడి పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అయితే విద్యుత్ కోతల కారణంగా పత్తి, వేరుశనగ, వరి తదితర పంటలకు నీరు అందించలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులకు ఆరు గంటల కంటే తక్కువ సమయం మాత్రమే విద్యుత్ అందుతోందని పేర్కొన్నారు. అర్ధరాత్రి వేళల్లో పొలాలకు వెళ్లి పైపులు మార్చుకుంటూ పంటలకు నీరు అందించాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు.రైతుల కష్టాలను గుర్తించి వ్యవసాయానికి రోజుకు కనీసం 20 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతలను తగ్గించి పంటలను కాపాడేందుకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరారు.

కప్పల జయ సూర్య రిసెప్షన్‌కు
హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన నాయకులు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), అక్టోబర్ 12: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మంకల్ గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కప్పల జయ సూర్య, జోష్ణ వివాహ రిసెప్షన్ వేడుక సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంగారు గాల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ మహేశ్వరం మండల చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ మహేశ్వరం మండల చైర్మన్ కప్పల రాజు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి భవిష్యత్తు ఆనందమయంగా ఉండాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ను సన్మానించిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 12)



రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు. మిద్దెల జితేందర్ అచ్చంపేట ప్రాంతానికి సోమవారం విచ్చేసిన సందర్భంగా వారికి ఎన్ ఎస్ యు ఐ నాయకులు సేవాదళ్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో ఎన్ ఎస్ యు ఐ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, బీసీ సెల్ టౌన్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, సేవాదళ్ తాలూకా అధ్యక్షులు జగదీష్ ఐ ఎన్ టి యు సి టౌన్ అధ్యక్షులు సలేశ్వరం, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మౌలానా, మైలారం కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, బల్మూర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చందన్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజు, మల్లేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 12)



అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం నాగర్ కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ మహబూబ్ నగర వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని అచ్చంపేట డిప్యూటీ జిల్లా ఉపవాద్యాధికారి డాక్టర్.తారాసింగ్ ప్రారంభించారు. ఇట్టి శిబిరం లో 40 మంది కంటి రోగులను పరీక్షించి 25 మందిని కంటి శుక్లలను గుర్తించి ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి వారిని ప్రత్యేక అంబులెన్స్ లో కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి కంటి శుక్లముల ఆపరేషన్ నిమిత్తమై తరలించారు. ఈ శిబిరంలో అచ్చంపేట ఏరియా ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ ప్రదీప్ , ఆప్తాలమిక్ అధికారి సిహెచ్ గణేష్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రెండవ రోజు గాయత్రి దేవీ అవతారంలో అమ్మవారి దర్శనం

-పూజలో పాల్గొన్న వల్లకాటి నాగశేఖర్ రమ్య దంపతులు

మర్కుక్,అక్టోబర్ 12మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రెండవ రోజు వల్లకాటి నాగశేఖర్ రమ్య దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని పురోహితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ గాయత్రిదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారి టోకెన్ చీర 101రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని,అమ్మవారి కృపా కటక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవా సమితి తెలిపారు.ఈ కార్యక్రమంలో శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శివారు వెంకటాపూర్ ఫారెస్ట్‌లో కమ్యూనిటీ ఫామ్ పాండ్ పనులకు శ్రీకారం

మర్కుక్ అక్టోబర్ 12 మీడియా టుడే:



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కమ్యూనిటీ ఫామ్ పాండ్ గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ఆధ్వర్యంలో పనులకు సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామంలో భూగర్భ జలాలను పెంపొందించడం వర్షపు నీటిని ఒడిసిపట్టడం అడవిలోని మూగజీవాలకు తాగునీటి వసతి కల్పించడం అనే ఉద్దేశంతో ఈ ఫామ్ పాండ్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మానస ప్రకాష్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ వార్డు సభ్యులతో పనులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మానస ప్రకాష్ మాట్లాడుతూ రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఫామ్ పాండ్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఫారెస్ట్ లో వర్షపు నీరు వృధా కాకుండా ఈ కుంటల ద్వారా భూమిలోకి ఇంకేలా చేస్తే గ్రామంలో బోర్లు,బావుల్లో నీటి మట్టం పెరుగుతుందని అన్నారు.ఈ ఫామ్ పాండ్ పనులు త్వరలోనే పూర్తి చేసి రైతులకు, గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్య వార్డు సభ్యులు బచ్చల శ్రీనివాస్ నాయకులు రాజు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కనీసం 20 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

బీజేవైఎం రాష్ట్ర నాయకులు అడ్వకేట్ చందులాల్ చౌహాన్ వినతి

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 12)

వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే పంట నష్టాలను ఎదుర్కొంటున్న రైతులకు వ్యవసాయ విద్యుత్ కోతలు మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొంటూ, రైతులకు రోజుకు కనీసం 20 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ సోమవారం అచ్చంపేట మండల ప్రజావాణిలో చందులాల్ చౌహాన్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు బోర్లు, వ్యవసాయ మోటార్లపై ఆధారపడి పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అయితే విద్యుత్ కోతల కారణంగా పత్తి, వేరుశనగ, వరి తదితర పంటలకు నీరు అందించలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులకు ఆరు గంటల కంటే తక్కువ సమయం మాత్రమే విద్యుత్ అందుతోందని పేర్కొన్నారు. అర్ధరాత్రి వేళల్లో పొలాలకు వెళ్లి పైపులు మార్చుకుంటూ పంటలకు నీరు అందించాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు.రైతుల కష్టాలను గుర్తించి వ్యవసాయానికి రోజుకు కనీసం 20 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ కోతలను తగ్గించి పంటలను కాపాడేందుకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా కోరారు.

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 12):

నాగర్కర్నూల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి, ప్రత్యేక ప్యాకేజీ 100 కోట్ల కేటాయించాలని,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, వార్ల వెంకటయ్య కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఎలీనో ప్రభావం వలన వర్షాలు రాక రైతులకు కష్టాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, మన జిల్లాలో ఏదైనా ప్రభావం పూర్తిగా శాసిస్తున్నదని అన్నారు, 18 శాతం పంటల మేరకు సాగు చేశారు, ఆ పంటలో కూడా విద్యుత్తు సక్రమంగా అందించక కొద్దిపాటి పంటలు కూడా ఎండిపోయాయి, ఈ పరిస్థితుల్లో రైతుల జిల్లా వ్యాప్తంగా వేసిన పంటలు చేతికి రాక, పంటలకు కరువు సహాయక చర్యల్లో భాగంగా పంటల నష్టపరిహారం వారికి 30 ల రూపాయలు, మరియు పత్తి మిర్చి పంటకు, 50000 చొప్పున ఎకరాకు చెల్లించాలని డిమాండ్ చేశారు, కూరగాయలకు ఎకరానికి 20000 చొప్పున నష్టపరిహారం చెల్లించి, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం విజ్ఞప్తి చేశారు, 1,నాగర్కర్నూల్ జిల్లాను కర్నూలు జిల్లాగా తక్షణమే ప్రకటించాలని ,2 ఈ కరువు పరిస్థితులలో పశువులకు పశు గ్రాసం ఏర్పాటు చేయాలని ,3, ప్రజా పంపిణీ యువత ద్వారా 14 నిత్యవసర వస్తువులను సరిపడా చేయాలని , 5, రైతుల యొక్క పంటల రుణాలను తక్షణమే మాకు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యపాకల శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కే, శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి, సాయిల్ నాయుడు నాయకులు మారేడు శివశంకర్, ఏఐకేఎస్ జిల్లా నాయకులు గడ్డం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

- మణుగూరు ఏరియాలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ పర్యటన

- ఉత్పత్తి, నాణ్యత, రవాణాపై సమీక్ష

మణుగూరు,అక్టోబర్ 12 (మీడియా టుడే):

మణుగూరు ఏరియాలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ సూచించారు. సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించిన ఆయన, జీఎం దుర్గం రామచందర్‌తో కలిసి కేఎచ్‌సీహెచ్‌పీ, పీకేఓసీ-2 బొగ్గు బెంచ్, పీకేఓసీ-4 కంటిన్యూయస్ మైనర్ ప్రాంతాలను సందర్శించి ఉత్పత్తి, బొగ్గు నాణ్యత, యంత్రాల పనితీరును పరిశీలించారు.ఉత్పత్తి, నాణ్యతకు ప్రాధాన్యం...కెసిహెచ్పి లో క్రషర్ల పనితీరును పరిశీలించిన డైరెక్టర్, వాటి నిర్వహణ, మరమ్మతులను సకాలంలో చేపట్టి నిరంతరాయంగా పనిచేసేలా చూడాలని సూచించారు.బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా షెల్ పికింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని, నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.పీకేఓసీ-2లో రోజువారీ, నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన షావెల్స్‌ను ఏర్పాటు చేసి భారీ యంత్రాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. బాటమ్ బెంచ్‌ల వద్ద నిల్వ ఉన్న నీటిని త్వరగా తొలగించి బొగ్గు వెలికితీతకు ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.గని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి..పీకేఓసీ-4లో కంటిన్యూయస్ మైనర్ ప్రాంతాన్ని సందర్శించి బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు పనుల పురోగతిని సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా పనులను వేగవంతం చేయాలని, భారీ యంత్రాల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచి, ఉత్పత్తి చేసిన బొగ్గును సకాలంలో రవాణా చేయాలని ఎల్.వి. సూర్యనారాయణ తెలిపారు. అందుబాటులో ఉన్న యంత్రాలు, మానవ వనరులు, పని గంటలను సమర్థంగా వినియోగించుకుంటూ భద్రతతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు.పర్యటన



సందర్భంగా జీఎం దుర్గం రామచందర్ తన ఛాంబర్‌లో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కార్యక్రమంలో పీకేఓసీ ప్రాజెక్టు అధికారి బి. శ్రీనివాస చారి, ఏజీఎంలు సి.హెచ్. రాంబాబు, ఎస్. రమేశ్, ఏరియా ఇంజినీర్ వి. మధన్ నాయక్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్,ఆప్,కాక్రోజ్‌లుదేశద్రోహులపార్టీలు

సర్.పైతప్పుడుఆరోపణలుమానుకోవాలి

భారతీయజనతాపార్టీఖమ్మంజిల్లాకార్యవర్గసభ్యుడు కోటి హనుమంతరావు

నేలకొండపల్లి అక్టోబర్ 12 మీడియా టుడే ప్రతినిధి

దేశ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్,ఆప్,కాక్రోజ్ పార్టీలు పనిచేస్తున్నాయని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు కోటి హనుమంతరావుఅన్నారు. సోమవారం నేలకొండపల్లిలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. నరేంద్ర మోదీకిప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక రాహుల్ గాంధీ ఓటు చోరీ అనే అబద్ధము అంశాన్ని తీసుకొచ్చారని ఆయన అన్నారు.దేశంలో 95 కోట్ల మంది ఓటర్లు ఉంటే ఇప్పటికే 82 కోట్ల మంది ఓటర్లుగా88 శాతం మంది నమోదు అయ్యారని అన్నారు.ఇంకా నమోదు చేసుకునే అవకాశం కూడాఉందని కోటితెలియజేశారు.ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో ఈ దేశంలో 8 సార్లు నిర్వహించారని అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే 07సార్లు ఎస్ఐఆర్ ప్రక్రియనిర్వహించారని ఆయన పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ ను ప్రతిపక్ష నాయకులు సచిన్ పైలెట్, శశితరుర్ వంటి నేతలు ఎస్ ఐ ఆర్ వల్లనే బోగస్ ఓట్లు తొలగిపోయాయని కొనియాడారని కోటిగుర్తు చేశారు.స్థానిక



కాంగ్రెస్ నేతలు ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగేటప్పుడు పోలింగ్ బూత్ లలో దరఖాస్తు ఫారం నింపుతూ ప్రతి వారంలో సమావేశానికి హాజరైనారని ఏ గ్రామంలో ఎన్ని ఓట్లు తీసివేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రను ప్రజలందరూ గమనిస్తున్నారని దేశంలో మరోసారి నరేంద్ర మోదీబిజెపి ప్రభుత్వమే వస్తుందని హనుమంతరావుదీమా వ్యక్తం చేశారు.

సుదర్శన్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

జగిత్యాల మీడియా టు-అక్టోబర్ 12



రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన జగిత్యాల జిల్లా హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు మానవతా దృక్పథంతో స్పందించారు. ఉపాధి కోసం నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన సుదర్శన్ గౌడ్ క్షిపణులు, డ్రోన్ దాడుల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల ముఖ్యమంత్రి గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం తెలిపారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సుదర్శన్ గౌడ్ భార్య విజ్ఞప్తి మేరకు ఈ ఘటనను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి గారు బాధిత కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ళీ) నుంచి ఈ ఆర్థిక సహాయం అందించేందుకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సుదర్శన్ గౌడ్ భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వల్లాపురం దూదేకుల సంఘం
అధ్యక్షుడిగా షేక్ సైదా హుస్సేన్ ఎన్నిక

నడిగూడెం, అక్టోబర్ 12. మీడియా టుడే:



నడిగూడెం, తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వల్లాపురం గ్రామ దూదేకుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వల్లాపురం గ్రామ దూదేకుల సంఘం అధ్యక్షులుగా షేక్ సైదా హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. దూదేకుల ముస్లిం మైనార్టీల సంక్షేమానికి హక్కుల సాధనకు నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు షేక్ సైదా హుస్సేన్ సంఘం నాయకులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల సంఘం బలోపేతానికి గ్రామంలోని ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి తమ వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఖాసిం, ఉపాధ్యక్షులు అదం షరీఫ్, మరియు షేక్ జాన్ పాషా, షేక్ జానీ, ప్రధాన కార్యదర్శి షేక్ సొందు పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు షేక్ రహీం, షేక్ సైదులు, షేక్ సయ్యద్ మీరా, కోశాధికారులు షేక్ గాలిబ్, సహాయ సహాయ కార్యదర్శులు షేక్ పాషా, షేక్ సయ్యద్ మీరా, షేక్ మదర్ సాహెబ్ మరియు నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంఘం మండల, గ్రామ ముఖ్య అధికారులు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

- అక్టోబర్ 13న లైన్ల మార్పిడి పనులు- పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత

మీడియా టుడే, చిల్కానగర్, అక్టోబర్ 12:

విద్యుత్ లైన్లను టవర్లపైకి మార్చే పనుల కారణంగా అక్టోబర్ 13వ తేదీ మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చిల్కానగర్ ఆపరేషన్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.విద్యుత్ నిలిపివేసే ప్రాంతాలు, సమయాలు:- సూర్య హిల్స్, నార్త్ బాలాజీ హిల్స్: ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు.- సాయి భవాని నగర్, గాయత్రి హిల్స్: ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు.విద్యుత్ అంతరాయం వల్ల వినియోగదారులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి కోరారు.

కాంగ్రెస్ ఎంపీనీ వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

కులకచర్లలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ధర్నా



కులకచర్ల, అక్టోబర్ 12 (మీడియా టుడే):

మహిళా విద్యార్థులపై శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడ్డారనే తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ అంగోమ్మా బిమోల్ అకోయిజాను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సౌమ్య రెడ్డి డిమాండ్ చేశారు.కులకచర్ల మండల కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనకు టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు గణపురం వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కేశవులు, హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ తదితరులు మాట్లాడారు... మహిళా హక్కుల గురించి నిత్యం మాట్లాడే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తమ పార్టీ ఎంపీపై వచ్చిన తీవ్రమైన వేధింపుల ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత ఎంపీ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.?మహిళా విద్యార్థుల గౌరవం, భద్రత వంటి అంశాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని, ఈ ఆరోపణలపై ఎటువంటి పక్షపాతం లేకుండా నిష్పక్షపాత విచారణ జరిపించాలని నేతలు స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు, వార్డు సభ్యురాలు ఉత్తర కుమారి, చాపలగూడెం సర్పంచ్ స్వప్న గోపాల్, మాజీ మండల అధ్యక్షులు జెమినీ సురేష్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, పెరమళ్ల వెంకట్, సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య, సుంకు మల్లేష్, రామస్వామి, సిహెచ్. వెంకట్రాములు, ఎన్నికల కో-కన్వీనర్ గాదె మల్లేష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు బెందూరి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కొండ అంజి, కృష్ణాచారి, రాములు, అంజి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భరత్‌నగర్‌లో ఘనంగా ఉర్సు షరీఫ్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 12:



ఉప్పల్ నియోజకవర్గంలోని భరత్‌నగర్‌లో హజ్రత్ పీర్ అబ్దుల్లా షా మిస్రీ షా ఖాద్రీ (రహ్మతుల్లాహి అలైహి) ఉర్సు షరీఫ్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజంలో శాంతి, మతసామరస్యం, సోదరభావం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సూఫీ మహనీయుల బోధనలు ప్రేమ, మానవత్వం, ఐక్యతకు ప్రతీకలని ఇర్షాద్ ఖాన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మతపెద్దలు, స్థానిక ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రజావాణి లో అధికారుల ఆలసత్వం



నడిగూడెం, అక్టోబర్ 12. మీడియా టుడే;
ప్రజలు తమ సమస్య లను ప్రభుత్వం, అధికారుల దృష్టి కి తీసుకొని పొవడానికి ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహిస్తున్న ప్రజావాణి కి సామాన్య ప్రజలు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ గుర్తించిన ప్రభుత్వం, అధికారులు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండటానికి మండల స్థాయి లో మండల పరిషత్ కార్యాలయం లోనే ప్రజలు సమస్య లు చెప్పుకోవడానికి సోమవారం ఏర్పాటు చేస్తున్న ప్రజావాణి కి నడిగూడెం మండలం లోని పలు శాఖల అధికారులు సమయ పాలన పాటించడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. 11:30 వరకు కూడా పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడం పై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజావాణి కి అధికారులు కాకుండా తూ...తూ మంత్రం గా సంబంధిత శాఖ లో ఎవరినో ఒకరని పంపించి ప్రజావాణి కార్యక్రమాన్ని పేడదోవ పట్టిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.జిల్లా అధికారులు స్పందించి సమయ పాలన పాటించని అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకొవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- భారత్--వెస్టిండీస్ టీ20 మ్యాచ్‌కు 2,200 మంది పోలీసులతో బందోబస్తు

- 40 వేల మంది ప్రేక్షకులు వస్తారని అంచనా.. 408 సీసీ కెమెరాలు, రెండు డ్రోన్లతో నిఘా



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 12:
హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 14న రాత్రి 7 గంటలకు భారత్--వెస్టిండీస్ మధ్య జరగనున్న నాలుగో అంతర్జాతీయ టీ20 క్రికెట్ మ్యాచ్ సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మ్యాచ్‌కు సుమారు 40 వేల మంది ప్రేక్షకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.
మ్యాచ్ బందోబస్తు కోసం సుమారు 2,200 మంది పోలీసు సిబ్బంది, భద్రతా సిబ్బందిని నియమిస్తున్నారు. స్టేడియం పరిసరాలు, ప్రవేశ ద్వారాలు, ఆటగాళ్ల ప్రాంతాలు, ఇతర కీలక ప్రదేశాల్లో నిఘా ఏర్పాటు చేశారు. స్టేడియంలో 408 సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేపట్టడంతో పాటు రెండు డ్రోన్ల ద్వారా నిఘా ఉంచనున్నారు. మహిళల భద్రత కోసం ఐదు షీ టీమ్‌లను ప్రత్యేక ప్రాంతాల్లో మోహరిస్తున్నారు.

8 వేల వాహనాలకు పార్కింగ్ సదుపాయం
మొత్తం సుమారు 8 వేల వాహనాలకు పార్కింగ్ సదుపాయాలను గుర్తించారు. ఇందులో 4,600 కార్లు, 3,400 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ప్రేక్షకులు ట్రాఫిక్ పోలీసుల సూచనల మేరకు నిర్దేశిత మార్గాల్లో ప్రయాణించి, అనుమతించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. నాగోల్, హబ్సిగూడ, మెహఫిల్ జంక్షన్, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వాహనాలకు దారి మళ్లింపులు ఉంటాయి.ప్రేక్షకులు వీలైనంత వరకు మెట్రో రైలు, ప్రజా రవాణా సదుపాయాలను వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. మ్యాచ్ టికెట్లను అధికారిక మార్గాల్లోనే కొనుగోలు చేయాలని, నకిలీ టికెట్ లింకులు, మోసపూరిత వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నిషేధిత వస్తువులను స్టేడియంలోకి తీసుకురావద్దని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి


ఆర్డిఓ రమణారెడ్డి



మిర్యాలగూడ, అక్టోబర్ 12 (మీడియా టుడే):
మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 19 మంది ఫిర్యాదు చేసినట్లు ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి 3, నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు 1, మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి 10, దామరచర్ల తహసీల్దార్ కార్యాలయానికి 3, నిడమనూరు తహసీల్దార్ కు 1, పెద్దవూర తహసిల్దార్ కు 1, దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డిఓ రమణారెడ్డి తెలిపారు. ప్రజావాణిలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రమేష్ గౌడ్ కి ఘనంగా ఆత్మీయ సన్మానం

తొర్రూర్,అక్టోబర్ 12(మీడియా టుడే)
ఇటీవల మహబూబాబాద్ జిల్లా గోపా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వికాస్ స్కూల్ కరస్పాండెంట్ తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ ని స్థానిక గౌడ సహకార పరపతి సంఘం, కౌండిన్య సహకార పరపతి సంఘం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ మరియు కంఠమహేశ్వర పరపతి సంఘాలు కలిసి సంయుక్తంగా ఘనంగా ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించాయి. జి.ఎస్.పి.ఎస్ సంఘ అధ్యక్షులు దేశ గాని కుమార్ గౌడ్ అధ్యక్షతన మండల గోపా అధ్యక్షులు రాయపల్లి యాకయ్య గౌడ్ సమన్వయంతో స్థానిక వికాస్ స్కూల్లో నిర్వహించిన ఈ సమావేశంలో కౌండిన్య సహకార పరపతి సంఘం అధ్యక్షులు గడిల మహేందర్ గౌడ్,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్,కంఠమహేశ్వర వరపథింక్ సంఘ అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్ ఆయా సంఘాల గౌరవాధ్యక్షులు మోడెం వెంకన్నగౌడ్,సామకూరి ఐలయ్య గౌడ్,టి రమేష్ గౌడ్ మరియు మాజీ జిల్లా గోపాధ్యాయులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ పాల్గొని రమేష్ గౌడ్ ని పూలమాలతో, శాలువాతో మెమెంటో తో ఘనంగా సత్కరించాయి.ఈ సందర్భంగా గోపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న అన్ని గౌడ సంఘాలు సంయుక్తంగా సన్మానించడం చాలా సంతోషకరమని ,ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని అందరి సహకారం తీసుకొని రాబోయే కాలంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థుల ప్రోత్సహించడానికి ప్రతిభా పురస్కారాలు అయితే నేమి, అదే విధంగా వచ్చే నెల నవంబర్ లో గౌడ కుటుంబాలకు గుర్తుండే విధంగా కార్తీక వనభోజనాలు నిర్వహిస్తామని అదేవిధంగా త్వరలో ఈ ప్రాంతంలో ఐక్యాంప్ నిర్వహిస్తామని వివిధ సందర్భాలలో కష్టాలలో ఉన్నటువంటి గౌడ కుటుంబాలకు అందరి సహకారంతో అండదండగా ఉంటామని,అదేవిధంగా కల్లు గీత కార్మికులకు జరిగే ఇబ్బందులను పరిష్కరించడం కోసం ప్రభుత్వంపై కూడా ఒత్తిడి చేస్తామని అన్నివేలలా అందరికీ అందుబాటులో ఉంటూ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుండి జిల్లా గోప ఆదర్శంగా ఉండడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. అదేవిధంగా ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ ని కూడా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జి ఎస్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం గౌడ్ కోశాధికారి బాల గారి నర్సయ్య గౌడ్,కే ఎస్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ గౌడ్ కోశాధికారి పరిదుల వెంకటేశ్వర్లు గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ నుండి ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న గౌడ్ కోశాధికారి రావుల శోభన్ బాబు గౌడ్,కంఠమహేశ్వర సంఘం నుంచి ప్రధాన కార్యదర్శి జలగం రామ్మూర్తి గౌడ్ కోశాధికారి ఓం ప్రకాష్ గౌడ్ వివిధ సంఘాల నాయకులు కొండం వసుందర్ గౌడ్, జనార్ధన్ గౌడ్, తండ ప్రభాకర్ గౌడ్, చిరగానీ రమేష్ గౌడ్ పెరుమాళ్ళ రమేష్ గౌడ్ కోటగిరి కుమార్ గౌడ్ బాబా రాము గౌడ్ నగేష్ గౌడ్ చీకటి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



" కోస్గి మున్సిపాలిటీలో కాంప్లెక్స్ కూల్చివేత తీవ్ర చర్చనీయాంశం

దానం చేసిన 4 ఎకరాల భూమిపై విచారణకు బీఆర్ఎస్ డిమాండ్ "

వ్యక్తిగత విమర్శలు పక్కన పెట్టి.. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పండి



సర్వే నంబర్ 1658 లోని 'నాలుగు ఎకరాల' దానం చేసిన భూమిపై సమగ్ర విచారణ జరపాలి పాత ఎడ్ల బజారు భూమి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉంది? ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే వెంటనే స్వాధీనం చేసుకోవాలి: బీఆర్ఎస్ డిమాండ్కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజకీయంగా కీలక ప్రాంతంగా భావించే కోస్గి మున్సిపాలిటీలో ప్రధాన చౌరస్తాలోని కాంప్లెక్స్ కూల్చివేత వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని, దీ=నా పార్టీ కోస్గి ఇంచార్జ్ వెంకట్ నర్సింలు మాట్లాడుతూ కూల్చివేతకు ముందు బాధితులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, నష్టపరిహారం చెల్లించకుండా దుకాణాలు, ఇళ్లను తొలగించడం సమంజసం కాదని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పాల్సిన అధికార పార్టీ నాయకులు అసలు అంశాన్ని పక్కదారి పట్టిస్తూ వ్యక్తిగత విమర్శలకు దిగడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.కోస్గి పరిధిలోని సర్వే నంబర్ 1658లో గతంలో మొలిగే భద్రప్ప అనే వ్యక్తి గ్రామపంచాయతీకి నాలుగు ఎకరాల భూమిని దానం చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆ భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించారనే ఆరోపణలపై కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాత ఎడ్ల బజారుకు సంబంధించిన ఈ భూమి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉంది? దానం చేసిన భూమిని ఏ ప్రాతిపదికన ప్లాట్లుగా మార్చారు? వాటి విక్రయాలకు అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.ప్రభుత్వానికి లేదా స్థానిక సంస్థకు చెందాల్సిన భూమి అన్యాక్రాంతమై ఉంటే, దానిని వెంటనే గుర్తించి చట్టప్రకారం స్వాధీనం చేసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికార పార్టీ నాయకులు చిత్తశుద్ధి చూపాలని పేర్కొంది. . ఈ కార్యక్రమంలో కోనేరు సాయప్ప, శివకుమార్, శ్రీశైలం వీణఇమ్రాన్, బెజ్జు నర్సింలు తదితరులు పాల్గొన్నారు

పుష్కరాల పనులు వేగవంతంగా చేపట్టాలి

రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



నిర్మల్ జిల్లా: (మీడియా టుడే) అక్టోబర్ 12, 2026
సోమవారం సాయంత్రం గోదావరి పుష్కరాల పనుల నిర్వహణపై రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుష్కరాల నిర్మాణ పనులన్నీ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులు చేపట్టేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాల వారిగా చేపట్టిన పనుల వివరాలు సమీక్షించారు. దేవాదాయ, నీటిపారుదల, ఆర్ అండ్ బి, పర్యాటక, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టవలసిన పనులపై కీలక సూచనలు చేశారు. పనులు ప్రారంభించేందుకు ఏవైనా అనుమతులు పొందాల్సివుంటే వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, ఘాట్ల మరమ్మతులు, రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, తదితర నిర్మాణాల పనులు గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. బాసర తో పాటు జిల్లాలో పుష్కరాలు నిర్వహించే అన్ని ప్రాంతాల్లో పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రతి వారం బాసరలో గోదావరి పుష్కరాల పనులు స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. భక్తుల తాకిడి దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ వీసీలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, నీటిపారుదల, ఆర్ అండ్ బి శాఖల ఈఈ లు అనిల్, సుభాష్, ఉద్యానవన పంటల అధికారి రమణ, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన ఎల్ నీనో ప్రభావాన్ని అధిగమించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నీటి సంరక్షణ

బాధ్యతలు ప్రతి ఒక్కరు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా మీడియా టుడే
ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 12

పసిఫిక్ మహాసముద్రం పై ఆవరించిన వేడి గాలుల వల్ల సూపర్ ఎల్ నీనో గా ఏర్పడి ఒక్క భారత దేశంలోనే కాకుండా ప్రపంచం వ్యాప్తంగా తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయని దీనిని అధిగమించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి సూచించారు.తెలంగాణాలో ఎల్ నీనో ప్రభావం, అధికారులు, రైతుల అప్రమత్తత పై సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఏర్పాటుచేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని రైతువేదికల ద్వారా రైతులు, అధికారులకు అవగాహన కల్పించారు వనపర్తి మండలం అంకుర్ గ్రామ రైతు వేదికలో రైతులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదు అయిందని అదేవిధంగా రిజర్వాయర్లలో సైతం తక్కువ నీటి లభ్యత కారణంగా ఇప్పటికే రైతులకు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రాబోయే రబి సీజన్ లో రైతులు ఎవరు వరి పంట సాగు చేయవద్దని దానికి బదులుగా తక్కువ నీటితో పండే చిరుధాన్యాలు, నూనె గింజలు సాగు చేసుకోవాలని సూచించారు. స్ప్రింక్లర్లు, డ్రిప్ ద్వారా మాత్రమే పంటలు సాగు చేసుకునే విధంగా చూడాలని ఇందుకు వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. భూగర్భ జలాలు నిరంతరంగా అడుగంటిపోతున్నాయని అందువల్ల ప్రజలు నీటి వాడకాన్ని చాలా జాగ్రత్తగా ఉపయోగించాలని సూచించారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే ప్రమాదం ఉందని, అందువల్ల వృద్ధులు, బయట పనిచేసే కార్మికులు చాలా జాగ్రత్తగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. అంతకు ముందు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ నుండి రైతులకు పలు సూచనలు చేశారు.తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు వంటి అత్యయిక పరిస్థితిలను పకడబందీగా అధికమించేందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులు పకడబందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్ నీనో వల్ల వస్తున్న ప్రపంచ విపత్తు, అధిక ఉష్ణోగ్రతలు అత్యల్ప వర్షపాతం పై రైతులకు వాస్తవాలు తెలియజేయాలని



అధికారులను ఆదేశించారు. రైతులు తక్కువ నీటితో సాగు అయ్యే పంటలు మాత్రమే వేసుకోవాలని లేదంటే వేసుకోకున్న పర్వాలేదు కానీ పంటలు వేసి రైతులు నష్టపోవద్దని తెలియజేశారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగం గరిష్ట స్థాయికి చేరుకుందని, కానీ ప్రభుత్వం విద్యుత్ కొనాలనుకున్న దొరికే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో జల విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయిందని సరైన బొగ్గు నిలువలు లేక థర్మల్ విద్యుత్ సైతం ఆశించిన స్థాయిలో ఉత్పత్తి కావడం లేదన్నారు.ందుకే ప్రజలు, నీటి వాడకం, విద్యుత్ వాడకం పొదుపుగా చేసుకోవాలని సూచించారు. పరిస్థితులను అధిగమించేందుకు రాష్ట్రప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి విజయ్ భాస్కర్, రైతు నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎండిన పంటలు.. అన్నదాతలు ఆగ్రహం

24 గంటల విద్యుత్ కోసం ధర్నా - ఎకరాకు రూ.30 వేల పరిహారం డిమాండ్

సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆందోళన ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం



కొడిపల్లి, అక్టోబర్ 12: మీడియా టుడే
కళ్లముందే వరి పొలాలు ఎండిపోతున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై అన్నదాతల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, కరెంటు కోతలతో ఎండిపోయిన వరి పొలాలకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా కొడిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు భారీ ధర్నా చేపట్టారు. నర్సాపూర్, మెదక్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి తమ ఆగ్రహాన్ని వినిపించారు. రహదారిపై నినాదాలతో హోరెత్తించారు..

హామీలు అమలు చేయాల్సిందే..
ధర్నాను ఉద్దేశించి మాట్లాడిన సునీత లక్ష్మారెడ్డి, రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ ఇవ్వాల్సిందేనన్నారు. సరఫరాలో అంత రాయాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి, అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ పాపం ప్రభుత్వానిదే అని ఆమె ధ్వజమెత్తారు..

ఎకరాకు రూ.30 వేలు చెల్లించాలి..
విద్యుత్ సమస్యలతో ఎండిపోయిన వరి పొలాలను అధికారులు తక్షణమే పరిశీలించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. పెట్టుబడుల కోసం అప్పులు చేసిన రైతులు పంటలు దెబ్బతినడంతో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని ఆదుకోవాలని కోరారు..



రైతు సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమమే..
వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సార రామా గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, బీసీ పురుషోత్తం, వార్డు సభ్యులు రాజీవ్ రెడ్డి, సందీప్, యువ నాయకులు పోల నవీన్, సంగప్ప, సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొడిపల్లి గోపాల్, రమేష్ నాయక్, నీరుడి కుమార్, దుర్గమ్మ సత్తయ్య, నాయికోటి శ్యామ్ సుందర్ రావు, కాంతారావు, ప్రవీణ్, నాయికోటి లింగం తదితరులు పాల్గొన్నారు..

అక్రిడిటేషన్ కార్డులు రెన్యూవల్ కావడం లేదు

అయోమయంలో జర్నలిస్ట్ లు - కొత్తవి ఇవ్వరు.. పాతవి రెన్యూవల్ చేయరు.

-అప్లికేషన్ చేసుకున్న ప్రతీ జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

మహబూబ్ నగర్. అక్టోబర్ 12(మీడియా టుడే ప్రతినిధి):-
నేటి వరకు కూడా అక్రిడిటేషన్ కార్డులు రెన్యూవల్ కాకపోవడం జర్నలిస్ట్ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు నెల గడిచిన రెన్యూవల్ ఆర్టీసీ చేయడం లేదు. ఈ అంశం పై టిడబ్ల్యూజేఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ప్రభుత్వం నిర్లక్ష్యం పై అసహనం వ్యక్తం చేసింది.జర్నలిస్ట్ లకు అండగా ఉండాల్సింది పోయి ఉన్న అక్రిడి టేషన్ లను రెన్యూవల్ చేయకపోగా ఇటు కొత్తవి ఇవ్వకుండా దారుణంగా అవమానానికి గురి చేస్తుంది. రెన్యూవల్ కాకపోవడం వల్ల ఎంతోమంది జర్నలిస్ట్ లు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం జర్నలిస్ట్ లకు శాపంగా మారింది. తక్షణ మే కొత్త అక్రిడి టేషన్ కార్డులు ఇచ్చే వరకు పాత బస్ పాసులను రెన్యూవల్ చేయాలి.అప్లై చేసుకుకున్న ప్రతీ జర్నలిస్ట్ కు వెంటనే కార్డులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఇప్పటికే అనేక మందికి ఆలస్యం, నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఇంకా అలాంటివి మళ్ళీ మళ్ళీ జరగకుండా వెంటనే అక్రి డిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేసింది.

మీడియా టుడే

మంగళవారం, అక్టోబర్ 13, 2026

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

2లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగులను నిట్టనిలువునా ముంచిన కాంగ్రెస్ పాలన

కాంగ్రెస్ పాలనకు పట్టభద్రులే బుద్ధి చెప్పాలి -పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం, అక్టోబర్ 12 మీడియా టుడే: రాబోయే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించేందుకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో నడిగూడెం మండల నాయకులతో కలిసి ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మండల నాయకులకు దిశానిర్దేశం చేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను నాయకులందరూ సమన్వయంతో చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టభద్రుల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఓటర్ల నమోదు, పర్యవేక్షణ కోసం ప్రతి గ్రామంలో సమన్వయకర్తలను నియమించినట్లు తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, న్యాయవాదులు, బ్యాంకు ఉద్యోగులతో పాటు డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు నిండిన అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. గతంలో ఓటు నమోదు చేసుకున్నవారు సైతం తాజా ఓటరు జాబితా కోసం నిబంధనల ప్రకారం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని వారికి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగుల సమస్యలపై ప్రజల్లో చర్చ జరగాలని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ఎండగట్టాలని పార్టీ నాయకులకు



దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించే విజయం రాబోయే సాధారణ ఎన్నికలకు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు బాధ్యత గా సమష్టిగా పనిచేస్తే బీఆర్ఎస్ విజయానికి బలమైన పునాది వేయవచ్చని అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న మహేష్

మీడియా టుడే ఎర్రుపాలెం:



ప్రేమ వివాహం విఫలం అవ్వడంతో మనస్థాపం చెంది రైలు కిందపడి సగ్గుర్తి మహేష్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎర్రుపాలెం రైల్వేటేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఖమ్మం జి ఆర్ పి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రుపాలెం మండల కేంద్రంలో నీ ఎస్సీ కాలనీకి చెందిన సగ్గుర్తి నాగేశ్వరావు కుమారుడు సగ్గుర్తి మహేష్ (25) ఎర్రుపాలెం గంగినేని రైల్వే స్టేషన్ మధ్య కిలోమీటర్ నంబరు 545/ 11 వద్ద గుర్తుతెలియని ఎగువ లైన్ వెళ్లే రైలు కింద పడి ఆత్మ చేర్చుకున్నట్లు ప్రాథమిక విచారణలో రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు విజయవాడలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తూ నందిగామ మండలానికి చెందిన జెర్రిపోతుల వెంకటరమణ తో ఐదు సంవత్సరాలుగా ప్రేమలో కొనసాగారు. నెల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్లు వారు తెలిపారు .అనంతరం వారి మధ్య మనస్పర్ధలు ఏర్పడటంతో కుటుంబ పెద్దలు రాజీ ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 11న వెంకటరమణ ఆత్మహత్య చేసుకొని మరణించగా ఆమె మరణంతో మనోవేదనకు గురైన మహేష్ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు.సమాచారం అందుకున్న జి ఆర్ పి ఏఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఆర్ఓపి మధిర ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఆర్కే ఫౌండేషన్ సహకారంతో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు

ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా బీజ్జాల అనిల్ కుమార్

తొర్రూరు,అక్టోబర్ 12 (మీడియా టుడే)



తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన బీజ్జలా అనిల్ కుమార్ ను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర పొలిటికల్ కార్యదర్శిగా నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ నియామక పత్రం అందించారు. ఆదివారం రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్ సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. రెండేళ్ల క్రితం వరకు అనిల్ కుమార్ మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులుగా,సుదీర్ఘకాలం తొర్రూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. గత 30 సంవత్సరాలుగా రాజకీయ చరిత్ర గలిగిన అనిల్ కుమార్ కు రాష్ట్ర పదవి రావడంతో ఈ ప్రాంత ఆర్యవైశ్యులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.అనిల్ కుమార్ వార్డు సభ్యులుగా, మున్సిపల్ కౌన్సిలర్ గా, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా పనిచేసి ఎన్నో సేవలందించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతల అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణకు, ఉపాధ్యక్షులు గౌరీ శంకర్ తోపాటు జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ రంగంలో ఆర్యవైశ్యులు ముందుండాలనే ఆలోచనతో తనను నియమించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ఎదిగేందుకు తాను శాసకుల కృషి చేస్తానని అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, కోశాధికారి సామ రామూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరు అధ్యక్షులు మచ్చ సురేష్, కోశాధికారి చిదిరాల శ్రీనివాస్, తాటికొండ సతీష్ పాల్గొన్నారు.

ఛాంపియన్‌షిప్ కప్-2026 దసరా పండగను పురస్కరించుకొని

జిల్లాలో తొలిసారిగా అక్టోబర్ 16, 17 తేదీల్లో జిల్లా స్థాయి క్రీడా సంబరాలు

కలెక్టర్ ఆదర్శ్ సురభి.- ప్రతి మండలం నుంచి అత్యుత్తమ క్రీడాకారులకు సువర్ణ అవకాశం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి అక్టోబర్ 12



వనపర్తి పట్టణంలోని క్రీడా ప్రాంగణాలకు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ మండల క్రీడాకారులను ప్రోత్సహించాలి దసరా పండగను పురస్కరించుకొని జిల్లాలో తొలిసారిగా అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న వనపర్తి ఛాంపియన్షిప్ కప్ 2026 జిల్లా స్థాయి క్రీడా సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. వనపర్తి ఛాంపియన్షిప్ కప్ నిర్వహణపై సోమవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కీమ్యా నాయక్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. క్రీడల నిర్వహణకు నిర్దేశించిన మైదానాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్రీడల్లో పాల్గొనే యువతకు భోజన వసతి, టాయిలెట్లు ఇతర సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు క్రీడలకు సంబంధించిన వివరాలను తెలియపరిచేందుకు మైక్ సెట్ లు స్పీకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రజలను క్రీడల్లో క్రీడాకారులను ఉత్సాహపరిచే విధంగా భాగస్వామ్యం కావాలని కోరుతూ ఉద్దేశించి సందేశాన్ని తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి ప్రజలందరికీ ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. దసరా పండుగ సెలవులను మరింత ఆనందభరితంగా జరుపుకునేలా అక్టోబర్ 16, 17 తేదీల్లో వనపర్తి జిల్లాలో తొలిసారిగా లి'వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026'లి నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ప్రతి మండలం నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని, ఏడు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి ఉత్తమ జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తామని పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని క్రీడా ప్రాంగణాలకు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ మండల క్రీడాకారులను ప్రోత్సహించాలని, ఈ క్రీడా పోటీలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దసరా పండుగను పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడానికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలానికి చెందిన ఉత్తమ క్రీడాకారులు జిల్లా కేంద్రంలో ఒకచోట చేరి తమ ప్రతిభను ప్రదర్శించేలా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.అక్టోబర్ 16న ప్రారంభ వేడుక వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026 పోటీలు అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహించనున్నారు. అక్టోబర్ 16న ఉదయం వనపర్తిలోని ప్రభుత్వ కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ప్రారంభ వేడుక ఘనంగా జరగనుంది. రెండు రోజుల పాటు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేయనున్నారు.ఏడు క్రీడాంశాల్లో పోటీలుఈ టోర్నమెంట్‌లో క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్ (తాడులాగుడు) క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి మండలం నుంచి ఎంపికైన అత్యుత్తమ క్రీడాకారులు, జట్లు తమ ప్రతిభను చాటుకునే అవకాశం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.విజేతలకు నగదు బహుమతులుపోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.లిజట్టు క్రీడల్లో బహుమతులు:లి- మొదటి బహుమతి: రూ.20,000- రెండో బహుమతి: రూ.10,000- మూడో బహుమతి: రూ.5,000- నాలుగో బహుమతి: రూ.5,000లివ్యక్తిగత క్రీడా విభాగాల్లో బహుమతులు:- మొదటి బహుమతి: రూ.5,000- రెండో బహుమతి: రూ.3,000- మూడో బహుమతి: రూ.1,500- నాలుగో బహుమతి: రూ.1,500మండల స్థాయి ఎంపికల కోసం అధికారులను సంప్రదించాలిఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ మండల స్థాయి ఎంపికల కోసం సంబంధిత మండల సెలక్షన్ కమిటీ సభ్యులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కమిటీలో పీడీ, పీఈటీ, తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. మండలాల నుంచి అత్యుత్తమ క్రీడాకారులు, జట్లను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలందరూ పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించాలివనపర్తి పట్టణ ప్రజలు, క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానం, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం సహా పోటీలు జరిగే వేదికలకు విచ్చేసి తమ తమ మండలాల క్రీడాకారులను ఉత్సాహపరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. దసరా పండుగ సెలవులను క్రీడా సంబరాలతో ఆనందంగా గడుపుతూ, క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, జట్టుగా ఆడే స్ఫూర్తి పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాల పనులు వేగవంతంగా చేపట్టాలి

రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

నిజామాబాదు అక్టోబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):



గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ సూచించారు. సోమవారం సాయంత్రం గోదావరి పుష్కరాల పనుల నిర్వహణపై దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ఆమె సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుష్కరాల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులు చేపట్టేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాల వారిగా చేపట్టిన పనుల వివరాలు సమీక్షించారు. దేవాదాయ, నీటిపారుదల, ఆర్ అండ్ బి, పర్యాటక, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టవలసిన పనులపై కీలక సూచనలు చేశారు. పనులు ప్రారంభించేందుకు ఏవైనా అనుమతులు పొందాల్సివుంటే వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, ఘాట్ల మరమ్మతులు, రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, తదితర నిర్మాణాల పనులు గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు.

కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలోని కందకుర్తి, యంచ తదితర గోదావరి పరీవాహక పుణ్యక్షేత్రాల వద్ద పుష్కరాలు నిర్వహించే అన్ని ప్రాంతాల్లో పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. ప్రముఖులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న కందకుర్తి పుణ్యక్షేత్రం వద్ద పుష్కరాల పనులను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ భుజంగరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌పై రాజకీయ రగడ

కేంద్రం ప్రతిపాదించిన మార్గాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ యత్నమంటూ

సంకినేని వరుణ్ ధ్వజం -బుల్లెట్ ట్రైన్ కోసం రాజకీయాలకతీతంగా ఉద్యమించాలని పిలుపు...!

కోదాడ అక్టోబర్ 12 (మీడియా టుడే)-: తెలంగాణలో బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోందని ప్రజా ప్రయోజనాలే పరమావధిగా ఉండాల్సిన అభివృద్ధి ప్రాజెక్టులో వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాలకు చోటు కల్పిస్తున్నారని భారతీయ యువ మోర్చా రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని మార్చేందుకు క్యాబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు.సోమవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో ఉన్న బీజేపీ కంటెస్టెంట్ అభ్యర్థి వేలంగి రాజు అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంకినేని వరుణ్, హైదరాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా కోదాడ, నందిగామ, విజయవాడ వైపు 369వ జాతీయ రహదారి వెంబడి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించాల్సిన ప్రాజెక్టును మార్గమార్పుల రాజకీయాలకు వేదికగా మార్చడం తగదని విమర్శించారు. ప్రజల బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు వల్ల ఏ ప్రాంతానికి ఎంత ప్రయోజనం కలుగుతుంది. మొదట ప్రతిపాదించిన మార్గాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటి? కొత్త మార్గం వల్ల లాభపడే ప్రాంతాల ఎంపికకు ప్రాతిపదిక ఏమిటి ఈ ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానాలు చెప్పకుండా క్యాబినెట్ తీర్మానాలతో ప్రజల్లో అనుమానాలు పెంచడం సరికాదన్నారు.అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కేంద్రం మొదట ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సూర్యాపేట జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి లకు జిల్లా అభివృద్ధిపై నిబద్ధత ఉంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకువచ్చి ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పించాలని సవాల్ విసిరారు. నకిరేకల్, సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా బుల్లెట్ ట్రైన్ సాధన కోసం ఒక్కతాటిపైకి రావాలని సంకినేని వరుణ్ పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టు కేవలం రైల్వే మార్గం అంశం మాత్రమే కాదని, ప్రాంతీయ అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ రవాణా సౌకర్యాలతో ముడిపడిన కీలక అంశమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి బీజేపీ కట్టుబడి ఉంటుందని ప్రకటించిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వాన్ని



ప్రశ్నించేందుకున్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కార్మిక-కర్షక సంఘాలన్నీ కలిసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడాలని కోరారు. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌పై ప్రభుత్వం పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని, మార్గమార్పునకు గల కారణాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.బిజెపి నాయకులు వేలంగి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతో జరుగుతున్న అభివృద్ధిని తమ ప్రభుత్వ అభివృద్ధిగా చూపించుకునే ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందని, నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలండి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి కిట్టు, వంగాల పిచ్చయ్య, శివ, నరేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ బిల్లా యాదగిరి

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలి

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వేలేరు,అక్టోబర్ 12



మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీనివాస్,సురేష్, శ్రీనివాస్,భరత్, కిరణ్,మహేష్,వేద పండితులు,అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


కార్యకర్తలతో మమేకమైన హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా కొడకండ్లమీడియాటుడే అక్టోబర్ 12:



కొడకండ్ల మండల పరిధి లోని గిర్ని తండా చౌరస్తా వద్ద సోమవారం రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తన కుమారుడు రాజా రామ్మోహన్ రెడ్డి, మనవరాలు మాన్వీ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఝాన్సమ్మ కార్యకర్తలతో కలిసి టీ తాగుతూ సరదాగా ముచ్చటించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి కార్యకర్తల తో గడిపిన ఝాన్సీ రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.తమ నాయకురాలు ఆప్యాయంగా పలకరిస్తూ తమతో కలిసి సమయం గడపడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. నాయకురాలికి, కార్యకర్తలకు మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఝాన్సీ రెడ్డి చాటుకుంది.కార్యకర్తలే పార్టీకి బలం.. వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం నాయకుని లక్షణం అన్న నానుడిని ఝాన్సీ రెడ్డి నిరూపించింది.

రైతు నేస్తం రైతులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 12:రామన్నపేట,ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి ఆదేశాల మేరకు నేడు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్నినో ప్రభావం వల్ల వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు,రబీ సీజన్‌పై వాటి ప్రభావం,ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అనుసరించాల్సిన పంటల సాగు విధానం,పంటల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తగిన పంటలను ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ సాగు ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు.అలాగే సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పథకాలు,సూచనలు అమలవుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.రబీ సీజన్లో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టి,రైతులు నష్టాలను తగ్గించుకునేలా అవసరమైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ రాఘవ రెడ్డి,మండల తహసీల్దార్ లాల్ బహదూర్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు, ఎంపీవో రఫీ,ఇరిగేషన్ ఏ ఇ లు రాజేశ్వరి,సుచరిత, ఏపీవో వెంకన్న , ఏపీఎం జానీ,వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు)ఎం.శ్రీనివాస్,పి.శ్రీనివాస్,కీర్తన, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం

ములుగులో విద్యుత్ లైన్ల మార్పు, విస్తరణకు రూ.3 కోట్లు మంజూరు

సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ములుగు జిల్లా అక్టోబర్12(మీడియా టుడే)



ములుగు నియోజకవర్గంలో ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ లైన్ల మార్పు, విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క విజ్ఞప్తి మేరకు ఇంధన శాఖ ఈ నెల 8న ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 32 జారీ చేసింది.నివాస గృహాల మీదుగా విద్యుత్ లైన్లు వెళ్లడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భద్రతాపరమైన సమస్యలను మంత్రి సీతక్క ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రమాదాల ముప్పును తగ్గించేందుకు విద్యుత్ లైన్లను మార్చాలని, ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.మంత్రి సీతక్క విజ్ఞప్తికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం రూ.3 కోట్ల అంచనా వ్యయంతో విద్యుత్ లైన్ల మార్పు, విస్తరణ పనులకు ఆమోదం తెలిపింది.ఆర్థిక శాఖ సమ్మతితో జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం పనుల అమలుకు అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.మంత్రి సీతక్క చొరవతో మంజూరైన ఈ నిధులతో విద్యుత్ లైన్ల మార్పు పనులు చేపట్టనున్నారు. పనులు పూర్తయితే ఇళ్ల మీదుగా వెళ్తున్న విద్యుత్ లైన్లతో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గి, ప్రజలకు భద్రత పెరగనుంది.దీర్ఘకాలంగా ఉన్న సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి సీతక్కకు ములుగు నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ దోనగుట్ట సంతోష లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు, హోమం, కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి కొండా సురేఖ

మీడియా టుడే న్యూస్ సైదాపూం
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 12



వరంగల్‌లోని న్యూ శాయంపేట ప్రాంతంలో ఉన్న శ్రీ దోనగుట్ట సంతోష లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలోనిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమం, స్వామివారి కల్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిఆశీస్సులుపొందారు.ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామివారికి విశేష పూజలు,హోమకార్యక్రమాలునిర్వహించారు.అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు.ఈ పవిత్ర వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలుచేశారు.ఈ సందర్భంగా కొండా సురేఖ ప్రజలందరూసుఖసంతోషల తో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ప్రతికుటుంబంలో శాంతి,సౌభాగ్యాలు వెల్లివిరియాలనిస్వామివారిని ప్రార్థించారు.శ్రీ సంతోష లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్యకృపాకటాక్షాలుప్రజలందరిపైఎల్లప్పుడూఉండాలనిఆకాంక్షించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటిదైవికవేడుకలు ప్రజల్లోభక్తిభావాన్ని,ఆధ్యాత్మికచైతన్యాన్నిపెంపొందిస్తాయనిపేర్కొన్నారు.

ప్రతిభ కనబర్చిన సాయి శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులు

జగిత్యాల-మీడియా టుడే-అక్టోబర్ 12:



జగిత్యాల పట్టణంలోని సాయి శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులు 70వ జిల్లాస్థాయి ఎస్జిఎఫ్ టైక్వాండో పోటీలలో ప్రతిభ కనబర్చారు. 14 సంవత్సరాల విభాగంలో బొల్లె రోషన్ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా కాదార్ల నిషిత్ రజిత పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ సింగం సుమిత రాణి తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ చక్రధర్ రావు జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ గాదే సంతోష్, ప్రెసిడెంట్ గంగారావు, కోచ్ దావనపల్లి రాహుల్ కుమార్ లు విద్యార్థులను అభినందించారు.

నరసింహ స్వామి గిరి ప్రదక్షణ కార్యక్రమం




రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 12:

రాయికల్ మండలం భూపతిపూర్ నక్కల గుట్ట నరసింహ స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం సోమవారం గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు, అర్చకులు కాకుస్తం వెంకట రమణ, వెంకట కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సర్వసంకల్పాలు నెరవేరుతాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, క్యాతం రాజారెడ్డి, గంగారెడ్డి, మహేష్, శేఖర్, నారాయణ, మల్లయ్య, నర్సారెడ్డి, శ్రీనివాస్, వెంకటాద్రి, అశోక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు మూడోసారి మహా పాదయాత్ర


రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 12:



రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ సోమవారం రాయికల్ నుంచి శబరిమలకు మహా పాదయాత్రగా బయలుదేరారు. లక్ష్మణ్ అయ్యప్ప స్వామి దర్శనం కోసం కాలినడకన వెళ్ళడం ఇది మూడవ సారి. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. గతంలో రెండుసార్లు అయోధ్యకు కరసేవకుడిగా వెళ్లిన లక్ష్మణ్... ప్రతి మనిషికి ఆధ్యాత్మికతతో పాటు దేశభక్తి కూడా అవసరమని అన్నారు.

పాలారం గ్రామంలో నూతన వీధి దీపాల ఏర్పాటు

అనంతగిరి, అక్టోబర్ 12 (మీడియా టుడే)-:



గ్రామంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా పాలారం గ్రామంలో పాడైపోయిన వీధి దీపాల స్థానంలో నూతన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలోని వీధుల్లో రాత్రివేళ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, మెరుగైన వెలుతురు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్ గౌడ్ గ్రామ కార్యదర్శి పాల్గొని వీధి దీపాల ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వ్యవసాయ శాఖ - హుస్నాబాద్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ఈరోజు హుస్నాబాద్ రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం మరియు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి, రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు వరి సాగు తగ్గించి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపలని రైతులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి స్వరూప రాణి జిల్లా ఉద్యాన అధికారి శ్రీమతి సువర్ణ ఇతర శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కఠిన సేవా పథకం అందుకున్న సీఐకు అభినందనలు

-పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



పినపాక అక్టోంబర్ 12(మీడియా టుడే): పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వెంకటేశ్వరరావు కఠిన సేవా పథకం అందుకున్న సందర్భంగా పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు సీఐ వెంకటేశ్వరరావుకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందిస్తూ కఠిన సేవా పథకాన్ని అందుకున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, గౌరవ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోడిశాల యోగి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నిమ్మ లింగారెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు, గుమాస్ వెంకటేశ్వర్లు, గాడుదుల దిలీప్ కుమార్ , రియాజ్ పాల్గొని సీఐ వెంకటేశ్వరరావును అభినందించారు.

బాల త్రిపుర సుందరి... గాయత్రి దేవి అవతారంలో....







రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 12:

రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణంలోని శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో, శ్రీ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో, రామాజీపేట శ్రీ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారు "బాల త్రిపుర సుందరి దేవి" అవతారంలో..... పట్టణంలోని విశ్వపాలిని సేవా సమితి ఆధ్వర్యంలో, మైతాపూర్ కనకదుర్గ దేవి, రామాజీపేట శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారు "గాయత్రి దేవి" అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండపాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నిర్వహకులు, దీక్ష పరులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి.

అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.

ములుగు జిల్లా అక్టోబర్12(మీడియా టుడే)

ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కానందున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.తెలిపారు.సాగునీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంచుకొని, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని తెలిపారు.సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి పలువురు ఉన్నతాధికారులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల్లోని రైతు వేదికల్లో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు, రైతులకువీడియో కాన్ఫరెన్స్ ద్వారాఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, సాగునీటి లభ్యత, ఆరుతడి పంటల సాగుపై దిశానిర్దేశం చేశారు. సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రబీ సీజన్లో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయవద్దన్నారు. బిందు సేద్యంతో పామ్ తోటలు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయవచ్చన్నారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్వెల్స్ రీఛార్జ్, తదితర పనులను చేపట్టి జలవనరులను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో అధిక మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని, ప్రభుత్వం త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తుందన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను అందజేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని 22 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా పలు శాఖల అధికారులు, గ్రామస్తులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను తిలకించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరయ్యారు.వీసి అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. ఎల్ నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు



చేయడం జరుగుతుందన్నారు. ఆరుతడి పంటల సాగుపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేందుకు విస్తృతంగా అన్ని మాధ్యమాల ద్వారా, కళాజాత బృందాలతో ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. రైతులు నష్ట పోకుండా ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వర్షాభావ పరిస్థితులు, నీటి వినియోగం, ఆరుతడి పంటల సాగుపై క్షేత్రస్థాయిలో రైతులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డి ఆర్ డి ఓ రవీందర్, డి సి ఎస్ ఓ ఫైజల్ హుస్సేన్, డి ఎం డి సి ఎస్ ఓ క్రిష్ణ వేణి, డి ఎంహెచ్ ఓ గోపాలరావు, సి పి ఓ జవహర్, డిపి ఆర్ ఓ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీ ప్రజాస్వామ్యంపై దాడి

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్



కూకట్ పల్లి, అక్టోబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర పార్టీ నాయకులు న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల హక్కుల పరిరక్షణ అంశాలపై తమ నిరసనను వ్యక్తం చేస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని, కోట్లాది మంది పౌరుల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలు ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరుస్తాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని, ఓట్ల తొలగింపు, ఓటర్ల హక్కులకు విఘాతం కలిగిందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రభావంలో ఎన్నికల సంఘం పనిచేస్తోందనే అనుమానాలకు తావులేకుండా తన స్వతంత్రతను, నిష్పక్షపాత వైఖరిని ఎన్నికల సంఘం నిరూపించుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లడం దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు. ప్రజల తీర్పును దొంగిలించడమే ఓటు చోరీ అని, పౌరుల ఓటు హక్కును హరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కోట్లాది మంది ఓటర్ల హక్కులపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం మౌనంగా ఉండకూడదని అన్నారు. జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని, ఆయన హయాంలో తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలపై సమగ్ర, నిష్పక్షపాత పునఃసమీక్ష చేపట్టాలని కోరారు. చట్టవిరుద్ధ చర్యలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఓటుతో ఏర్పడే ప్రభుత్వాల విషయంలో పారదర్శకత, ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాత వైఖరి అత్యంత కీలకమని తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి ఓటు విలువను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని డా. సత్యం శ్రీరంగం వెల్లడించారు.

చిలుకూరులో 'రైతు నేస్తం' ప్రత్యక్ష ప్రసారం

చిలుకూరు, బేతవోలు, నారాయణపురం రైతు వేదికల్లో కార్యక్రమం వీక్షణ

రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించిన అధికారులు

చిలుకూరు అక్టోబర్ 12 మీడియా టుడే

రైతులకు వ్యవసాయ సంబంధిత సమాచారం అందించడంతో పాటు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన 'రైతు నేస్తం' ప్రత్యక్ష ప్రసారాన్ని చిలుకూరు మండల కేంద్రంతో పాటు బేతవోలు, నారాయణపురం గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులు, అధికారులు వీక్షించారు.చిలుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీధర్, తహసీల్దార్ దృవకుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, ఆర్ఐ సీతయ్య, పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, వ్యవసాయ అధికారి వసీమా, సల్మా తదితరులు పాల్గొన్నారు. రైతులతో కలిసి అధికారులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. బేతవోలు, నారాయణపురం రైతు వేదికల్లోనూ స్థానిక రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రత్యక్ష ప్రసారంలో ప్రభుత్వం వెల్లడించిన వ్యవసాయ సంబంధిత అంశాలు, రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలు, అమలు చేస్తున్న పథకాల వివరాలను రైతులు తెలుసుకునే అవకాశం కల్పించారు. వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయం, సాగుకు సంబంధించిన సూచనలు రైతులకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఉపయో



గపడతాయని అధికారులు పేర్కొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల రైతులు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో నూతన దుకాణాలు, సిబ్బంది వసతి గృహం ప్రారంభం

అభివృద్ధి పనులతో కాలనీవాసులకు మెరుగైన సౌకర్యాలు: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి, అక్టోబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):

శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దుకాణాలు, సిబ్బంది వసతి గృహాన్ని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. శంషిగూడ, హైదర్‌నగర్ డివిజన్ల పరిధిలో చేపట్టిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నూతన దుకాణాలు, సిబ్బంది వసతి గృహం ప్రారంభించడం సంతోషకరమన్నారు. సిబ్బందికి అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన దుకాణాలు, వసతి గృహం అందుబాటులోకి రావడంతో సంబంధిత వర్గాలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎంటీ శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. రత్న ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎం. బాబు రావు, ప్రధాన కార్యదర్శి ఎం. యాది రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు వి. వెంకట రావు, ఎస్. రామనాధం, హెచ్ఎంటీ శాతవాహన నగర్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, శ్రీ ఉమా మహేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్న వలిగొండ ఎస్సై : ఏ. శ్రీకాంత్ రెడ్డి



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 12 యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాల యంలో సోమవారం నేరాల నియంత్రణకు విశేష కృషి చేసిన వలిగొండ ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డికి జిల్లా ఎస్పీ అక్షాన్స్ యాదవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచి, నేరాల నియం(తణకు, కేసుల సత్వర దర్యాప్తుకుఅదేవిధంగా న్యాయస్థానాలలో నేరస్తులకు శిక్షపడేలా కృషి చేయడంతో పాటు శాంతిభద్రతల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా విశేష కృషి చేసిన 120 మంది పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, సైబర్ నేరాలను ఛేదించడంలో చురుకైన పాత్ర పోషించాలని, బాధితులకు న్యాయం అందేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. పోలీస్ శాఖలోని ప్రతి అధికారి నిబద్ధతతో ప్రజలకు రక్షణ కల్పించి శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రజలల్లో గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.

శ్రీ దోనగుట్ట సంతోష లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో వైభవంగా ప్రత్యేక పూజలు, హోమం, కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి కొండా సురేఖ

మీడియా టుడే న్యూస్ సైదాపూం
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 12



వరంగల్‌లోని న్యూ శాయంపేట ప్రాంతంలో ఉన్న శ్రీ దోనగుట్ట సంతోష లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలోనిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమం, స్వామివారి కల్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిఆశీస్సులుపొందారు.ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామివారికి విశేష పూజలు,హోమకార్యక్రమాలునిర్వహించారు.అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు.ఈ పవిత్ర వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలుచేశారు.ఈ సందర్భంగా కొండా సురేఖ ప్రజలందరూసుఖసంతోషల తో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ప్రతికుటుంబంలో శాంతి,సౌభాగ్యాలు వెల్లివిరియాలనిస్వామివారిని ప్రార్థించారు.శ్రీ సంతోష లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్యకృపాకటాక్షాలుప్రజలందరిపైఎల్లప్పుడూఉండాలనిఆకాంక్షించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటిదైవికవేడుకలు ప్రజల్లోభక్తిభావాన్ని,ఆధ్యాత్మికచైతన్యాన్నిపెంపొందిస్తాయనిపేర్కొన్నారు.

ప్రతిభ కనబర్చిన సాయి శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులు

జగిత్యాల-మీడియా టుడే-అక్టోబర్ 12:



జగిత్యాల పట్టణంలోని సాయి శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులు 70వ జిల్లాస్థాయి ఎస్జిఎఫ్ టైక్వాండో పోటీలలో ప్రతిభ కనబర్చారు. 14 సంవత్సరాల విభాగంలో బొల్లె రోషన్ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా కాదార్ల నిషిత్ రజిత పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ సింగం సుమిత రాణి తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ చక్రధర్ రావు జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ గాదే సంతోష్, ప్రెసిడెంట్ గంగారావు, కోచ్ దావనపల్లి రాహుల్ కుమార్ లు విద్యార్థులను అభినందించారు.

నరసింహ స్వామి గిరి ప్రదక్షణ కార్యక్రమం




రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 12:

రాయికల్ మండలం భూపతిపూర్ నక్కల గుట్ట నరసింహ స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమం సోమవారం గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు, అర్చకులు కాకుస్తం వెంకట రమణ, వెంకట కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సర్వసంకల్పాలు నెరవేరుతాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, క్యాతం రాజారెడ్డి, గంగారెడ్డి, మహేష్, శేఖర్, నారాయణ, మల్లయ్య, నర్సారెడ్డి, శ్రీనివాస్, వెంకటాద్రి, అశోక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు మూడోసారి మహా పాదయాత్ర


రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 12:



రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ సోమవారం రాయికల్ నుంచి శబరిమలకు మహా పాదయాత్రగా బయలుదేరారు. లక్ష్మణ్ అయ్యప్ప స్వామి దర్శనం కోసం కాలినడకన వెళ్ళడం ఇది మూడవ సారి. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. గతంలో రెండుసార్లు అయోధ్యకు కరసేవకుడిగా వెళ్లిన లక్ష్మణ్... ప్రతి మనిషికి ఆధ్యాత్మికతతో పాటు దేశభక్తి కూడా అవసరమని అన్నారు.

పాలారం గ్రామంలో నూతన వీధి దీపాల ఏర్పాటు

అనంతగిరి, అక్టోబర్ 12 (మీడియా టుడే)-:



గ్రామంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా పాలారం గ్రామంలో పాడైపోయిన వీధి దీపాల స్థానంలో నూతన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలోని వీధుల్లో రాత్రివేళ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, మెరుగైన వెలుతురు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్ గౌడ్ గ్రామ కార్యదర్శి పాల్గొని వీధి దీపాల ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వ్యవసాయ శాఖ - హుస్నాబాద్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ఈరోజు హుస్నాబాద్ రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం మరియు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి, రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు వరి సాగు తగ్గించి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపలని రైతులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి స్వరూప రాణి జిల్లా ఉద్యాన అధికారి శ్రీమతి సువర్ణ ఇతర శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కఠిన సేవా పథకం అందుకున్న సీఐకు అభినందనలు

-పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



పినపాక అక్టోంబర్ 12(మీడియా టుడే): పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) వెంకటేశ్వరరావు కఠిన సేవా పథకం అందుకున్న సందర్భంగా పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు సీఐ వెంకటేశ్వరరావుకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో సేవలందిస్తూ కఠిన సేవా పథకాన్ని అందుకున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, గౌరవ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గోడిశాల యోగి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నిమ్మ లింగారెడ్డి, దొడ్డ శ్రీనివాసరావు, గుమాస్ వెంకటేశ్వర్లు, గాడుదుల దిలీప్ కుమార్ , రియాజ్ పాల్గొని సీఐ వెంకటేశ్వరరావును అభినందించారు.

బాల త్రిపుర సుందరి... గాయత్రి దేవి అవతారంలో....







రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 12:

రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణంలోని శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో, శ్రీ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో, రామాజీపేట శ్రీ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారు "బాల త్రిపుర సుందరి దేవి" అవతారంలో..... పట్టణంలోని విశ్వపాలిని సేవా సమితి ఆధ్వర్యంలో, మైతాపూర్ కనకదుర్గ దేవి, రామాజీపేట శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారు "గాయత్రి దేవి" అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండపాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నిర్వహకులు, దీక్ష పరులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి.

అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.

ములుగు జిల్లా అక్టోబర్12(మీడియా టుడే)

ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కానందున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.తెలిపారు.సాగునీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంచుకొని, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని తెలిపారు.సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి పలువురు ఉన్నతాధికారులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల్లోని రైతు వేదికల్లో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు, రైతులకువీడియో కాన్ఫరెన్స్ ద్వారాఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, సాగునీటి లభ్యత, ఆరుతడి పంటల సాగుపై దిశానిర్దేశం చేశారు. సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రబీ సీజన్లో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయవద్దన్నారు. బిందు సేద్యంతో పామ్ తోటలు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయవచ్చన్నారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్వెల్స్ రీఛార్జ్, తదితర పనులను చేపట్టి జలవనరులను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో అధిక మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని, ప్రభుత్వం త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తుందన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను అందజేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని 22 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా పలు శాఖల అధికారులు, గ్రామస్తులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను తిలకించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరయ్యారు.వీసి అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. ఎల్ నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు



చేయడం జరుగుతుందన్నారు. ఆరుతడి పంటల సాగుపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేందుకు విస్తృతంగా అన్ని మాధ్యమాల ద్వారా, కళాజాత బృందాలతో ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. రైతులు నష్ట పోకుండా ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వర్షాభావ పరిస్థితులు, నీటి వినియోగం, ఆరుతడి పంటల సాగుపై క్షేత్రస్థాయిలో రైతులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డి ఆర్ డి ఓ రవీందర్, డి సి ఎస్ ఓ ఫైజల్ హుస్సేన్, డి ఎం డి సి ఎస్ ఓ క్రిష్ణ వేణి, డి ఎంహెచ్ ఓ గోపాలరావు, సి పి ఓ జవహర్, డిపి ఆర్ ఓ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీ ప్రజాస్వామ్యంపై దాడి

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్



కూకట్ పల్లి, అక్టోబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర పార్టీ నాయకులు న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల హక్కుల పరిరక్షణ అంశాలపై తమ నిరసనను వ్యక్తం చేస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని, కోట్లాది మంది పౌరుల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలు ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరుస్తాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని, ఓట్ల తొలగింపు, ఓటర్ల హక్కులకు విఘాతం కలిగిందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రభావంలో ఎన్నికల సంఘం పనిచేస్తోందనే అనుమానాలకు తావులేకుండా తన స్వతంత్రతను, నిష్పక్షపాత వైఖరిని ఎన్నికల సంఘం నిరూపించుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లడం దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు. ప్రజల తీర్పును దొంగిలించడమే ఓటు చోరీ అని, పౌరుల ఓటు హక్కును హరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కోట్లాది మంది ఓటర్ల హక్కులపై ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం మౌనంగా ఉండకూడదని అన్నారు. జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని, ఆయన హయాంలో తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలపై సమగ్ర, నిష్పక్షపాత పునఃసమీక్ష చేపట్టాలని కోరారు. చట్టవిరుద్ధ చర్యలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఓటుతో ఏర్పడే ప్రభుత్వాల విషయంలో పారదర్శకత, ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాత వైఖరి అత్యంత కీలకమని తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఇండియా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి ఓటు విలువను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని డా. సత్యం శ్రీరంగం వెల్లడించారు.

చిలుకూరులో 'రైతు నేస్తం' ప్రత్యక్ష ప్రసారం

చిలుకూరు, బేతవోలు, నారాయణపురం రైతు వేదికల్లో కార్యక్రమం వీక్షణ

రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించిన అధికారులు

చిలుకూరు అక్టోబర్ 12 మీడియా టుడే

రైతులకు వ్యవసాయ సంబంధిత సమాచారం అందించడంతో పాటు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన 'రైతు నేస్తం' ప్రత్యక్ష ప్రసారాన్ని చిలుకూరు మండల కేంద్రంతో పాటు బేతవోలు, నారాయణపురం గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులు, అధికారులు వీక్షించారు.చిలుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీధర్, తహసీల్దార్ దృవకుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, ఆర్ఐ సీతయ్య, పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, వ్యవసాయ అధికారి వసీమా, సల్మా తదితరులు పాల్గొన్నారు. రైతులతో కలిసి అధికారులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. బేతవోలు, నారాయణపురం రైతు వేదికల్లోనూ స్థానిక రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రత్యక్ష ప్రసారంలో ప్రభుత్వం వెల్లడించిన వ్యవసాయ సంబంధిత అంశాలు, రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలు, అమలు చేస్తున్న పథకాల వివరాలను రైతులు తెలుసుకునే అవకాశం కల్పించారు. వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయం, సాగుకు సంబంధించిన సూచనలు రైతులకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఉపయో



గపడతాయని అధికారులు పేర్కొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల రైతులు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో నూతన దుకాణాలు, సిబ్బంది వసతి గృహం ప్రారంభం

అభివృద్ధి పనులతో కాలనీవాసులకు మెరుగైన సౌకర్యాలు: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి, అక్టోబర్ 12 (మీడియా టుడే ప్రతినిధి):

శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దుకాణాలు, సిబ్బంది వసతి గృహాన్ని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. శంషిగూడ, హైదర్‌నగర్ డివిజన్ల పరిధిలో చేపట్టిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నూతన దుకాణాలు, సిబ్బంది వసతి గృహం ప్రారంభించడం సంతోషకరమన్నారు. సిబ్బందికి అవసరమైన వసతి సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన దుకాణాలు, వసతి గృహం అందుబాటులోకి రావడంతో సంబంధిత వర్గాలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎంటీ శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. రత్న ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎం. బాబు రావు, ప్రధాన కార్యదర్శి ఎం. యాది రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు వి. వెంకట రావు, ఎస్. రామనాధం, హెచ్ఎంటీ శాతవాహన నగర్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, శ్రీ ఉమా మహేశ్వర ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్న వలిగొండ ఎస్సై : ఏ. శ్రీకాంత్ రెడ్డి



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 12 యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాల యంలో సోమవారం నేరాల నియంత్రణకు విశేష కృషి చేసిన వలిగొండ ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డికి జిల్లా ఎస్పీ అక్షాన్స్ యాదవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచి, నేరాల నియం(తణకు, కేసుల సత్వర దర్యాప్తుకుఅదేవిధంగా న్యాయస్థానాలలో నేరస్తులకు శిక్షపడేలా కృషి చేయడంతో పాటు శాంతిభద్రతల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా విశేష కృషి చేసిన 120 మంది పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, సైబర్ నేరాలను ఛేదించడంలో చురుకైన పాత్ర పోషించాలని, బాధితులకు న్యాయం అందేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. పోలీస్ శాఖలోని ప్రతి అధికారి నిబద్ధతతో ప్రజలకు రక్షణ కల్పించి శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రజలల్లో గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.